
కీర్తనలు

# రామ నామామృతం



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

**http://www.new.dli.ernet.in**



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.




రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# శ్రీరామ నామామృతము



రచయిత్రి :

చలువాది సరోజిని రత్నం

# నా ఆశయము

శ్రీ రామ నామామృతము కృపతో నాకు లభింప చేశారు. శ్రీ రాములవారు ఆ రుచి వర్ణించుట నాకు శక్యము కాదు. రామదాసుగారు చెప్పినట్లు రుచి చూచిన వారికే ఆ అనుభవము. ఈ అమృతాన్ని అందరికి పంచి ఇచ్చి శ్రీ రాములవారి కృప అందరూ పొందగలరని శ్రీ రాముల వారి ఆజ్ఞతో ఈ భజన లహరిని మీ ముందుంచ పూనుకున్నాను. ఇది ఐదవ పుస్తకము ఇంకా మూడు పుస్తకములు మీ ముందుకు రాగలవని నా నమ్మకము. శ్రీ H.K. నారాయణగారు పాడిన 2 కాసెట్లు, నరసింహ నాయర్ బృందమువారు పాడిన ఒక కాసెట్టు విడుదల అయినవి. మొదటి పుస్తకము శ్రీ విట్టారి శ్రీనివాస్, ఛీఫ్ జస్టీస్‌గారి చేతను, రెండవది కర్ణాటక రాష్ట్ర మాజీ గవర్నర్‌గారైన కీర్తిశేషులు శ్రీ పెండేకంటి వెంకట సుబ్బయ్య గారి చేతను, మూడవది శ్రీ డా॥ సి. వి. సుబ్బయ్యగారు శతావధాని, జూనియర్ కాలేజి, ప్రొద్దుటూరు, కడప జిల్లా వారి చేతను, నాల్గవది శ్రీ మతినాయని కృష్ణ కుమారి, వైస్ ఛాన్సలర్ (తెలుగు) శ్రీ పొట్టి శ్రీ రాములు యూనివర్సిటీ, గారి చేతను ఆవిష్కరణలు జరిగినవి.

ఈ భజనామృతము అందరికి లభించుటకు తోడ్పడి నన్ను ప్రోత్సహించి ఆశీర్వదించు వారు నా భర్తగారైన కీర్తిశేషులు శ్రీ చలువాది వేంకట సుబ్బరత్నం గారు. నా కుమార్తె శ్రీమతి పసుమర్తి శోభారాణి బొమ్మలలో అలంకరించారు. నా మనుమడు చి॥ పసుమర్తి బాలాజీ వారి సతీమణి శ్రీమతి ఆరతి, వారు యిద్దరూ ఈ కృతికి రూపులు దిద్ది మీ ముందు ఉంచారు. శ్రీయుతులు వెంకట రమణప్పగారు, వనజ, శ్రీనివాస్, అరుణ, శ్రీయుతులు శర్మగారు, నా స్నేహితురాలు విమల గోవర్ధన్‌గారు, చాలా సహాయము చేశారు. వారందరకి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు. అందరిని శ్రీ సీతారాములు అభయ హస్తులై ఆశీర్వదించ ప్రార్థిస్తున్నాను.

—చలువాది సరోజిని రత్నం

# అభిప్రాయం

సర్వపురుషార్థాలు జ్ఞానంచేత సిద్ధిస్తాయి. 'భక్త్యైవ తుష్టి మాప్నోతి విష్ణుర్నాన్యేన కేనచిత్' అన్నారు పెద్దలు. మహాత్మ్య జ్ఞానపూర్వక సుదృఢ స్నేహ భక్తే పరమాత్ముని అనుగ్రహానికి కారణం అవుతుంది. పరమాత్మునిలో ఇలాంటి అవిచ్ఛిన్నమైన భక్తి మనకు లభించాలన్నా, పరమాత్ముని దర్శనం సిద్ధించాలన్నా, అతని రూప మహిమ, గుణాతిశయాల నిరంతర ధ్యానం అత్యావశ్యకం.

భగవంతుణ్ణి ప్రేమతో సాక్షాత్కరించు కోవచ్చుననడమే భక్తి యోగం. అన్ని యోగాలకంటే ఇది సులభమైంది, అందుబాటులో ఉన్నది. ఈ యోగానికి దేహం, మనస్సుల వ్యాయామం అనవసరం. స్వభావానికి విరుద్ధమైన ఎలాంటి కార్యాన్నీ ఇది విధింపదు, భగవంతుని మీద నిష్కళంకమైన ప్రేమ ఉంటే చాలు. మాయాతీతుడైన పరమేశ్వరుని మాయాంతర్గతుడైన జీవుడు ఆశ్రయించవలసి ఉన్నాడు. తరించడానికి మరో మార్గంలేదు. అలా ఆశ్రయించడాన్నే 'భక్తి' అంటారని 'గీతామకరందం' ఉటంకించింది.

ప్రేమ- భక్తి అవినాభవ సంబంధం ఉన్నవి. ముక్తికి సాధనం భక్తి. భక్తికి ఆకారం ప్రేమ. మనం ఎలా ఇతర వస్తువుల్ని ప్రేమిస్తామో అలాగే భగవంతుణ్ణి కూడ ప్రేమించాలి. నవ విధాలయిన భక్తి మార్గాలున్నాయి. అవి

'శ్రవణం కీర్తనం విష్ణోః స్మరణం పాదసేవనమ్
అర్చనం వందనం దాస్యం సఖ్యమాత్మ నివేదనమ్' -

ఇలాంటి నవ విధ భక్తిమార్గాలలో భగవంతుణ్ణి ఆరాధించేవారికి కృపా సముద్రుడైన స్వామి తానుగా సర్వసుఖాల నిచ్చి అనుగ్రహిస్తాడు.

భక్తి సౌధానికి నామస్మరణమే ప్రథమ సోపానం.'నామ స్మరణాధన్యోపాయం నహి పశ్యామో భవతరణే' అని పెద్దలు వచించారు. అందువల్లే పురుషులు తన్నామ స్మరణాన్ని మంత్రాల ద్వారా ఉచ్చరిస్తుంటే స్త్రీలు 'పూజపాట' ల్లో సంతరించుకొన్నారు.

వేదమే వాల్మీకి నోట రామాయణంగా వెలువడిందనీ, వేద వేద్యుడైన ఆ పరాత్పరుడే దశరథాత్మజుడుగా అవతరించాడనీ మన విశ్వాసం. వాల్మీకి చిత్రించిన రామకథ ప్రపంచ వాఙ్మయంలో అనర్ఘరత్నం. ఆంధ్రులకు రామాయణం ఆరాధ్యం; శ్రీ రాముడు కన్నతండ్రి; సీతమ్మ కన్నతల్లి. ఆంధ్రులు- ప్రత్యేకంగా స్త్రీలు సీతారాములతో తాదాత్మ్యాన్ని పొందిన తీరు విశిష్టమైంది.

శిష్టకవులు రచించిన రామాయణాల లాగానే తెలుగులో జానపదుల రామాయణాలు అనేకం. సంపూర్ణ రామాయణాన్ని వర్ణించే పాటలు అధికంగా ఉన్నాయి. అలాంటి వాటిలో ఆధ్యాత్మ రామాయణం, గోవింద నామాల రామాయణం, చిట్టి రామాయణం, చిరుతల రామాయణం, మోక్షగుండ రామాయణం, రామ కథా సుధార్ణవము, శారద రామాయణం, సంక్షేప రామాయణం, సూక్ష్మ రామాయణం మొదలయినవి చెప్పదగ్గవి.

రామాయణంలోని ఏదేని ఒక ఘట్టాన్ని తీసుకొని వర్ణించే పాటలు కూడ అనేకం మనకు దర్శనమిస్తాయి. ఉదాహరణానికి ఊర్మిళాదేవి నిద్ర, లక్ష్మణ దేవరనవ్వు, లక్ష్మణ మూర్ఛ, కాశీయాత్ర పాట, అంగద రామాయణం, శ్రీ రామ జననం, శ్రీ రాములవారి ఉగ్గుపాట, రాములవారి అలక, రాములవారి తొట్టి, శ్రీరామ పట్టాభిషేకము, సీతా పహరణం, సుందరకాండ పదం, సుగ్రీవ విజయం, సేతుమహాత్మ్యము ఇత్యాది ఎన్నదగ్గవి.

ఒక్క సీతాదేవినే ఆలంబనంగా తీసుకొని పాడబడ్డ పాటలు లెక్కకు మిక్కుటంగా ఉన్నాయి. అలాంటి వాటిలో సీత పుట్టుక, సీత సమర్త, సీత పెండ్లి, సీతనత్తవారింటికి పంపే పాట, సీత అప్పగింతలు, సీత సీమంతం, సీత మేలుకొలుపులు, సీతాదేవి అగ్నిప్రవేశం, సీత వేవిళ్ళు ఇత్యాది ప్రధానమైనవి.

ఈ పాటలన్నీ ఒక ఎత్తవుతే గృహజీవితంలో భిన్న సందర్భాల్లో సీతారాముల పరంగా పాడుకొనే పాటలు లెక్కలేనన్ని ఉన్నాయి. వీటిలో లాలి పాటలు, జోల పాటలు, పెండ్లి పేరంటాల్లో పాడే నలుగు పాటలు, చెండాట పాటలు, గంధం పూసే పాటలు, తలంటు పాటలు, ఒడిబియ్యం పాటలు, తలుపుదగ్గరి పాటలు, మేలుకొలుపులు, పవళింపు పాటలు, మంగళ హారతులు, కీర్తనలు, తత్త్వాలు కోకొల్లలు.

'శ్రీ రామ నామామృతం' అన్న పేరుతో శ్రీమతి చలువాది సరోజినీ రత్నం గారు అందిస్తున్న ఈ గ్రంథంలో గృహ జీవితంలో భిన్న సందర్భాల్లో సీతారాములపరంగా పాడుకొనే పాటలే అధికం. ఈ గ్రంథం రామ భక్తికి ప్రతీక. రాముడిని మించిన దైవం లేదన్న సత్యం ఇందులోని ప్రత్యక్షరంలోనూ సాక్షాత్కరిస్తుంది. భక్తి అనేది ఒక అమృత స్రవంతి లాంటిది. అందువల్లే కవయిత్రి ఈ గ్రంథానికి 'శ్రీ రామనామామృతం' అన్న పేరును సార్థకం చేశారు.

'మేలుకో శ్రీరామ మేలుకోవయ్యా - మమ్మ మన్నించి పాలించ మేలుకోవయ్యా' - అంటూ మేలుకొలుపుల్నీ -

'లాలి ఊచరే లాలి ఊచరే - బంగారు తొట్టిలో శ్రీ రామచంద్రుడు పరుండినాడు' - అంటూ లాలి పాటల్నీ -

'గంధము పూయరే - కౌసల్య తనయునకు మంచి గంధము పూయరే' అంటూ గంధం పాటల్నీ -

'మంగళం కోసలేంద్రాయ - కౌసల్య తనయ కోటిపూల పూజిత మంగళం శతకోటి మంగళం' - అంటూ మంగళ హారతుల్నీ రచించారు. ఇవి కేవలం మచ్చుతునకలు మాత్రమే. ఇలా శ్రీమతి సరోజినీ రత్నంగారు ఈ గ్రంథంలో 1000 పాటల్ని కూర్చారు. ఇందులో ఏ పాటా శిష్టకవుల రచనలకు కానీ, జానపద రచయితల గేయాలకు కానీ ఏ మాత్రం తీసిపోవు.

ఈ పాటల్లో ఛందస్సును వెదకాల్సిన అవసరంలేదు. శ్రీ శ్రీ చెప్పినట్టుగా వ్యాకరణం, ఛందస్సుల సంకెళ్ళను విడగొట్టితేనే కవిత్వంలో ఉన్న సొగసు వెల్లడౌతుంది. భక్త్యావేశానికి ఇవన్నీ అడ్డంకులే. అందువల్లే శ్రీమతి సరోజినీ రత్నంగారి ఈ పాటల్లో ఇవేవీ మనకు అడ్డురావు. కాకపోతే కొన్ని కీర్తనలు గణాలతో నడుస్తాయి. శ్రీ రామ భక్తులకు వీరి రచనలు అమృత గుళికలు.

'Poetry is the Spoortaneous overflow of powerful feelings' అన్న వర్డ్స్వర్త్ మాటలు శ్రీమతి సరోజినీరత్నంగారి రచనల్లో స్పష్టమవుతుంది. వీరికే తెలియని ఏదో ఒక అద్భుత శక్తి వీరితో ఈ రచనల్ని చేయిస్తోంది. నిద్రలో ఆమెలో కలిగే చెప్పరాని భక్త్యావేశం ఈ కీర్తనల్ని చెప్పిస్తోంది.

'ఇప్పటికే శ్రీమతి సరోజినీ రత్నం గారు 'శ్రీరామానంద మోక్ష మార్గం','శ్రీరామ భజనామృతం' (1,2 భాగాలు), 'రామభక్తి సామ్రాజ్యం' అన్న నాలుగు గ్రంధాలను అందించారు. 'శ్రీరామ నామామృతం' వీరి ఐదో రచన.

స్త్రీల రామాయణపు పాటలు, రామదాసు కీర్తనలు లాగానే ఇందులోని కీర్తనలు కూడ తెలుగువాళ్ళ నాలుకల మీద నర్తనంచేసే కాలం వస్తుందని నావిశ్వాసం. ఇది కేవలం అతిశయోక్తితో చెప్తున్న మాటలు కావు. తప్పక ఈ గ్రంథం భక్తుల పాలిటి పెన్నిధి అవుతుందని ఆశిస్తూ, వీరికి, వీరి కుటుంబానికీ ఆ శ్రీరామ చంద్రుడు ఆయురారోగ్యైశ్వర్యాలని అందిస్తాడని నమ్ముతూ.....

బెంగుళూరు

—డా॥ జి. ఎస్. మోహన్

# ప్రమోదము

శ్రీరామ చంద్రుని దివ్య చరితను ఎందరో ఎన్నో విధాలుగా రచించారు. రామ చంద్రుని రమ్య గాధ భక్తుల పాలిట కొంగుబంగారము. సాధకులకు ముక్తి సాధనము, చింతనాపరులకు చింతామణి, కీర్తనా కారులకు సంకీర్తనారత్నము, అందుకే రామ కథ ఎల్లరకు పరమ ప్రాణము. రామ కథ, రాముని చరిత రామ నామము ఎంతో పవిత్రములైనవి. ఎంతో మధురమైనవి. రామ నామస్మరణ ఏవిధమున చేసినను భక్తి, ముక్తి దాయకము. శ్రీరామ కథ నిత్యపారాయణ పాత్రము శ్రీరామ చరిత ఎల్లరకు ఆదర్శము. రామాయణ రచనము ప్రవచనము, శ్రవణము, స్మరణము, సంకీర్తనము పాపహరము ఏకైక మక్షరంప్రోక్తం మహాపాతకనాశనం - అని ఫలశృతి. పాఠ్యంగేయం చ మధురం అన్నట్టు రామనామము ఎంతో మధురమైనది. రామభక్తి సామ్రాజ్యము మధురాతి మధురమైనది ఎల్లరకు భాగ్యోపేతమైనది.

రామభక్తిని సంకీర్తనా స్వరూపంలో అందించుచున్న శ్రీమతి చలువాది సరోజిని రత్నంగారి రామ భక్తి అనన్యమైనది. రామ భక్తి తల్లీనతలో వెలువడిన సంకీర్తనాకృతులే ఈ కవితా స్వరూపాలు త్యాగరాజనుతుడైన శ్రీరామునివలె సరోజ పుష్పమాలికలచే నలంకృతుడై సరోజదళనేత్రుడైన రాముడు ఈ సంకీర్తనలలో విరాజిల్లాడు. ఈ సంకీర్తనలు చదివి నా యీ ప్రమోదాన్ని వ్యక్తపరచే భాగ్యం కల్గినందులకు ధన్యుడను.

రామ భక్తి సామ్రాజ్యాన్నేలిన మకుటంలేని మహారాజులైన పోతరాజు, గోపరాజు, త్యాగరాజులు, అన్నమాచార్యుల ప్రభావం వీరి మీద గాఢంగా పడింది. వీరి ఎన్నో సంకీర్తనలలో ఆ భావాలు ప్రతిబింబిస్తాయి.

ఈ సంకీర్తనా సరోవరంలో 153 సరోజాలు పుట్టి వికసించాయి. ఈ కీర్తనలన్నియు సురభిళములు. భక్తి మధురస భరితములు. శ్రీరామ చంద్ర చరణాంకితములు. ఈ సరోజాలు మేలు కొలుపులు, స్వాగతములు, వర్ణనలు ఆవేదన నివేదన అనుభూతులు సేవ స్తుతి ప్రార్థనలు, లీల, శరణాగతి లాలి మంగళారతులు నామ, పాద మహిమలు, సుందరకాండసారము రామాయణ కథావివరణలు మున్నగు పరిమళాలు వెదజల్లు చున్నవి.

103వ కీర్తన గంధము పూయరే, 105వ ఏమి భాగ్యము చేసెనో కౌసల్య, 112వ భజింపవె మనసా, 134లోన రామ భక్తిని కొనిన దొరకునా, 135వ నేరములెంచకు

శ్రీరామ, 221వ రారా మాయింటిదాక అనేది సంకీర్తనలలో త్యాగయ్య గారు ప్రతి బింబిస్తారు. శ్రీరామ పాదమహిమను చాటు 102వ కీర్తనలో అన్నమాచార్యులు స్ఫురిస్తారు. 113వ రాముని వారము మేము, 196వ ఓయమ్మా సీతమ్మా శ్రీరాముడు నన్ను మరచాడమ్మా మున్నగు కీర్తనలలో రామదాసు అగుపిస్తారు.

రామ మంత్ర మహిమను గూర్చి ప్రణవ నిలయమంత్రం ప్రాణ నిర్యాణ మంత్రం ప్రకృతి పురుష మంత్రం రఘుపతి నిజ మంత్రం రామ రామేతి మంత్రం విబుధ వినుత మంత్రం విశ్వవిఖ్యాత మంత్రం అనే శ్రీరామ కర్ణామృతంలోని రామనామ మంత్ర స్వరూపాన్ని 197వ కీర్తనలో చక్కగా విశదపరచారు 128వ సంకీర్తనలో సుందరకాండను 186వ కీర్తనలో శ్రీరామ చరితను చక్కగా తెలియజేశారు. ఇలా పరిశీలిస్తూ పోతే ప్రతి కీర్తన ప్రభావితం చేస్తుంది.

శ్రీమతి సరోజిని రత్నం గారి కీర్తనలు శ్రీరామ భక్తి సామ్రాజ్యపు సరోవరంలో జన్మించిన సరోజములు. ఈ సరోజాలు రామ భక్తిని రామ నామ మహిమను మనకు అందజేసి తరింప చేస్తున్నాయి. నూరు రేకులు విప్పి వికసించిన ఈ పద్మాలు పరమాత్మని కెంతో ప్రియమైె సౌరభాలను వెదజల్లుతున్నాయి. సరోజిని రత్నం గారి హృదయంలో నెల కొన్న భక్తివలెనే కీర్తనలు నిర్మలములై రసభావ సంపూర్ణములై యింపునింపుచున్నవి. వీరి భాష మృదు మధురము. భావములు హృదయంగమములు. పదములు సులలితములు. కవిత ద్రాక్షాపాకము.

కావున ఈ భక్తిరస భరిత సరోజ పరిమళాలను ఆస్వాదిస్తూ కృతార్థుల మగుదుముగావుత. శ్రీ సీతారాముల చరణారవిందములు రచయిత్రికి, వారి పరివారమునకు, పాఠక లోకానికి సకల సన్మంగళాలను సమకూర్చుగాక.

సర్వేజనాః సుఖినోభవంతుః - సమస్త లోకాః సన్మంగళాని భవంతుః

బెంగుళూరు.

**విద్వాన్. నిడుమామిడి శ్రీకంఠ రావు,**
M.A., D.Litt.,
ఆంధ్ర సారస్వత విజ్ఞాన సంఘాధ్యక్షులు
మరియు
కర్ణాటక తెలుగు ఉపాధ్యాయ సంఘాధ్యక్షులు.

1. దిగజారు తున్నదే నామది నిన్ను కానక
శ్రీరామ ఏమి చేతు నేనేమి చేతు ఏమిచేతు ||ది||
వెదికి వెదకి వేసారుతున్న నిన్ను కానక
శ్రీరామ ఏమి చేతు నేనేమి చేతు ఏమిచేతు ||వె||
కాచి కాచి కన్నులు కాయలు కాయుచున్నవే.
శ్రీరామ ఏమిచేతు నేనేమిచేతు ఏమిచేతు ||కా||
తలచి తలచి తల తిరుగుచున్నదే
శ్రీరామ ఏమిచేతు నేనేమిచేతు ఏమిచేతు
సరోజపుష్పాలు వాడుచున్నవే శ్రీరామా
దయామయా దీనరక్షకా నేనేమిచేతు ఏమిచేతు ||సా||


2. రామ రామ శ్రీరామ జయ జయ రామ జానకిరామ ||రా||
మా సేవలనందుకో శ్రీరామ మా పూజల నందుకో శ్రీరామ
మా ప్రార్థనలందుకో శ్రీరామ ||రా|
నీకు గుడులు కట్టి నిన్నలంకరించి సేవలు చేసేము ||మా||రా||
నీకు పూజలు చేసి నైవేద్యమిచ్చి హారతి పట్టి పూజించేము ||మా||రా||
నీ గుణములుపాడి భజనలు చేసి నిన్ను ప్రార్థించేము ||మా||రా||
నీకు సరోజమాల సమర్పించి నీ శరణు మేము కోరేము ||మా||రా||

3. సీతమ్మను కుంకుమతో పూజించ –
శోభితురాలుగా కళకళలాడేను ||సీ||
సీతమ్మను పసుపుతో పూజించ –
పుత్తడి బొమ్మగా ధగధగ లాడేను ||సీ||
సీతమ్మను గంధముతో పూజించ –
ఘుమ ఘుమ లాడుచు తేజరిల్లేను ||సీ||
సీతమ్మను సరోజాల అలంకరించ –
మాకు సౌభ్యాగమొసగి కరుణించేను ||సీ||
అమ్మ అమ్మ సీతమ్మ మా భాగ్యదేవత సీతమ్మ ||అ||

4. ధమధమ ధమధమ ధమరులు వాయించి కొమ్ములు ఊరి
మెరవణి చేయుదమా –సీతారాములకు ఉత్సవము జరుపుదమా ॥ధ॥
గలగల గజ్జల గంతులు వేసి చప్పట్లు కొట్టి నర్తన కీర్తనలు చేసి
మెరవణి చేయుదమా – సీతారాములకు ఉత్సవము జరుపుదమా ॥గ॥
కోలాట మాడుతు సీతారాముల కీర్తనలు పాడి గొబ్బికట్టి
మెరవణి చేయుదమా – సీతారాము ఉత్సవము జరుపుదమా ॥కో॥
సరోజపుష్పాల పందిరివేసి – బంగరు పీఠముపై
సీతారాముల కూర్చుండబెట్టి
మంగళహారతి పట్టి పరమ పదము కోరుదమా ॥స॥

5. తెలుసా అమ్మలారా మన పురాణపురుషుడు ఎవరో తెలుసా ॥తె॥
నవనవలాడుతు నవమినాడు జన్మించిన దెవరో తెలుసా అమ్మలారా
శ్రీరామ చంద్రుడోయమ్మలారా ॥న॥
పునర్వసు నక్షత్రాన పుడమి నుద్ధరించ జన్మించిన దెవరో తెలుసా
అమ్మలారా – శ్రీరామచంద్రుడోయమ్మ ॥పు॥
రఘువంశమున రణధీరుడుగా జన్మించిన దెవరో తెలుసా
అమ్మలారా శ్రీరామచంద్రుడోయమ్మ ॥ర॥
సూర్యవంశమున వేయిసూర్యుల తేజస్సుతో జన్మించిన దెవరో
తెలుసా అమ్మలారా! శ్రీరామచంద్రుడోయమ్మ ॥సూ॥
మనసరోజపుష్పాల పూజలందుకొన జన్మించిన దెవరో
తెలుసా అమ్మలారా! శ్రీరామచంద్రుడోయమ్మ ॥మన॥

6. మునులందరూ ప్రార్థించి పలికిరి! రామ రామ
శ్రీరామ మము కావుమా సీతారామా
పంచవటిలో పక్షులు పలికెను ॥రామ రామ॥
కారడవుల కోకిలలు పాడేను ॥రామ రామ॥
ఋష్యమూకమున వానరులు పలకిరి ॥రామ రామ॥



అందరిని ఆదరించిన ఆదిపురుషా మము
కావుమా సరోజ పుష్పాల పూజచేతుము ॥రామ నామ॥

7. నీవు పలికిన ముత్యాలు రాలునా శ్రీరామచంద్ర
ముత్యాలు రాలునా మాతో ॥నీ॥
కరుణా కరుడవుకదా కరుణచూపి
కాచేవంట ఒక్కపలుకు పలికి - కరుణతోడ కానరాదా ॥నీ॥
మాతోపలికేవు పలికేవని కలవరించి పోతున్నాము
దయచూపి ఒక్కపలుకు పలుక రాదా దయానిధీ ॥నా॥
సదా సదా నిన్నేతలచి సరోజాల పూజించేము
ఒక్క పలుకు పలికి మాసాష్టాంగాలు చేకోస్వామి ॥నీ॥

8. ఎటుపోతివి శ్రీరామా నీవెటు పోతివి ॥ఎ॥
కౌసల్య తల్లిపెట్టే గోరుముద్దలు తినుచుంటివా
లేక తల్లిజోల పాట వింటూ దొంగనిద్రపోతుంటివా ॥ఎ॥
తాటకిని చంపి విశ్వామిత్రుని తో పోతివా
లేక అహల్య శాపము బాపవెళ్ళితివా ॥ఎ॥
నందనవనమున సీతమ్మను చూచుతు ఉన్నావా
లేక పరశురాముని గర్వమణుచు చుంటివా ॥ఎ॥
అరణ్యమున ఋషులకాపాడు చుంటివా
లేక లక్ష్మణుని తోకూడి శూర్పణఖ గర్వమణచు చుంటివా ॥ఎ॥
వాయునందనునికి సీతమ్మణి చూడామణిని ఇచ్చుచుంటివా
లేక సముద్రముపై వారధి కట్టించు చుంటివా ॥ఎ॥
రావణుని చంపి విభీషణునికి పట్టము కట్టించు
చుంటివా లేక సీతమ్మను చేకొని అయోధ్యవెళ్లుచుంటివా ॥ఎ॥
నీకు ఎన్ని పనులు సరోజాక్షా నామొర వినుటకు
నీకు సమయము లేదా దయామయా శ్రీరామచంద్రా ॥ఎ॥

9. అప్పుడు ఇప్పుడు ఎప్పుడు నారాముడు నాలో నిలువవలె
నీభజనలు చేసి కీర్తనలు పాడి తన్మయ మొందవలె ॥అ॥
భజనలలోనే భక్తి ఉన్నది కీర్తనలలోనే శాంతి ఉన్నది.
నిన్ను నేను భజించి భజించి ముక్తిపొందవలె ॥అ॥
నీపాదాలు నన్ను విడువక నాలో నిలువవలె
నేనెప్పుడు నీ పాదాల విడువక సరోజాల పూజించవలె ॥అ॥
పూజలోనే నీవు నాలో నిలువవలె నే తన్మయ
మొంద నన్ను నీలో చేర్చుకోవలె ॥అ॥

10. శ్రీరాముని భజనలో అమృతమున్నది
తెలుసుకోనరే జనులారా - అనుభవించరే జనులారా ॥శ్రీ॥
భజించి భజించి తన్మయ మొందరే జనులారా-
అనుభవించరే జనులారా ॥శ్రీ॥
శ్రీరామ రామ రామయన అమృతరుచి
తెలియను జనులారా - అనుభవించరే జనులారా ॥శ్రీ॥
శ్రీరాముని భజనలోని అమృతమును మించిన అమృతము లేదని
తెలియరే జనులారా! సరోజాక్షుని కానరే జనులారా ॥శ్రీ॥

11. అలంకరించరే సీతాదేవిని శ్రీరాముడు మెచ్చగ అలంకరించరే ॥అ॥
శివవిల్లు విరచి ॥శ్రీరాముడు॥
జాజి మల్లెల పందిరి వేసి సీతాదేవమ్మను
కూర్చుండ బెట్టి నలుగుపెట్టరే ॥శ్రీ॥అ॥
సరిగంచు చీరె చక్కగ కట్టి సీతాదేవమ్మను
ఆభరణాల అలంకరించరే ॥శ్రీ॥అ॥
శ్రీరాముడు మెచ్చి సరోజపూమాల
సీతాదేవమ్మకు వేయ లోకకల్యాణమగును ॥శ్రీ॥అ॥



12. భద్రాద్రి కొండమీద దాగావు ఎందుకు
శ్రీరామా మారామ ఓరామ ॥భ॥
భక్తులు నిన్ను విడుతురా నీవు ఎక్కడ దాగినా
నీకై ఎగబాకుదురు రామ ॥భ॥
రామ రామ శ్రీరామ అంటూమెట్లు ఎక్కితే
నీవు మాదగ్గరకు రావా శ్రీరామ ॥భ॥
నిన్ను మాలోనిలుపు కొనుటే నాధ్యేయము -
నిన్ను విడుతురా సరోజాక్షా ॥భ॥

13. మేలుకో స్వామి మైథిలినాధా - విన్నపాలు విన్నవించ
భక్తులు వేచియున్నారు కదయ్యా ॥మే॥
భక్తులంతా నీకై పూల దండలు తెచ్చారు
పూలదండలు వేసి నీపాదాలు పట్టేరు ॥మే॥
భక్తపాలనే నీలక్ష్యము కదయ్యా మేలుకొని
మమ్మేలుకో స్వామి ॥మే॥
సరోజాక్షా నీకు స్వాగతము పాడేరు - సర్వమర్పించి
నీకు సాష్టాంగాలు చేసేరు ॥మే॥

14. శబరమ్మ చూసె రామలక్ష్మణుల బహుదూరమున ॥శ॥
చెంగును దోపి చెంబునిండా నీరుతెచ్చె -
పాదాలు కడుగ పరుగు పరుగున వెడలె
పూలను తెచ్చె పాదాల పూజించి తరించ
గంతులు వేస్తూ పండ్లన్ని కోసె! రుచి చూచి రామునికి తినపించ ॥శ॥
భక్తురాలి తపన చూచి ఆనందపడి -
సరోజాక్షుడు దీవించె అమ్మను ॥శ॥

15. పంచవన్నెల పక్షీ శ్రీరామునితో నీవు పలికినావా
పంచవటిలో వెదకి వెదకి నే వేసారుతున్నా నీవైన చెప్పవే ॥పం॥

కుహూ కుహూ కోకిలా సీతమ్మతో నీవు పాడినావా
పంచవటిలో వెదకి వెదకి వేసారుతున్నా నీవైన చెప్పవే ॥కు॥
నాట్యమాడే నెమలి సీతమ్మతో నీవు ఆడినావా ఆట
పంచవటిలో వెదకి వెదకి వేసారుతున్నా నీవైన చెప్పవే ॥నా॥
భక్తులారా మీరు సీతారాముల సరోజపుష్పాల
పూజించితిరిగా పంచవటిలో వెదకి వెదకి
వేసారుతున్నా మీరైనా చెప్పరా ॥భ॥

16. సమానమెవరు శ్రీరామా - నీసమానమెవరు రఘురామా ॥స॥
రఘువంశోద్ధారా రాజీవలోచన రఘునాథా శ్రీరామ ॥స॥
దశరధనందన దాశరధీ దయామయా శ్రీరామ ॥స॥
కౌసల్య తనయ కారుణ్యాల కైవల్యమొసగే శ్రీరామ ॥స॥
జానకి వల్లభ జగదోద్ధారా జగన్నాధా శ్రీరామా ॥స॥
రావణ సంహార రణధీర రక్షించు మమ్ము శ్రీరామ
సర్వేశ్వరా సరోజాక్షా సర్వపాలక శ్రీరామా ॥స।

17. తలవంచి నమస్కారము చేసేను నాతలపై
అభయహస్తము ఉంచవా శ్రీరామ ॥త॥
నీపాదాలు కడిగి కళ్ళకద్దేను నాకళ్ళకు కనుపించవా శ్రీరామ ॥నీ॥
నీపాటలే పాడి పొంగి పొరలేను స్వామి -
నీవునాతో పలుకవా రామా ॥నీ॥
నీస్మరణలే స్మరించి తన్మయ మొందేను -
నామనస్సు స్థిరముగా నిలువ నారామా ॥నీ॥
నీకునేను సర్వమర్పించేను జగదోద్ధారా -
సరోజపుష్పము నాకివ్వవా రామా ॥నీ॥

18. రఘునందనుని చూడరే చెలులారా – చూడరే ||ర||
నందనవనమున సీతమ్మను చూచి నిద్రాహారము మాని శ్రీ ||ర||
విశ్వామిత్రుని ఆజ్ఞపై ఆశతో ఎదురుచూచుచున్న శ్రీ ||ర||
లక్ష్మణుడు వెక్కిరించునోఅని సిగ్గుపడుతున్న శ్రీ ||ర||
సరోజమాల కట్టుతూ సీతమ్మ వయ్యారి నడకను తలచుచున్న శ్రీ ||ర||

19. పవనకుమారుడు శ్రీరామచంద్రుని పదముల పట్టెను
తనమనమున నిలుపుకొనె ||ప||
అహల్యకు శ్రీరామచంద్రుని పదములు సోకగా
తనమనమున నిలుపుకొనె ||అ||
గుహరాజు శ్రీరామచంద్రుని పదముల కడిగి కళ్ళద్ది
భరతుడు శ్రీరామచంద్రుని పాదుకల శిరమునదాల్చి
తనమనమున నిలుపుకొనె ||భ||
సీతమ్మతల్లి శ్రీరామ చంద్రుని పదముల వ్రాలి
సరోజాక్షుని హృదయమున దాగె ||సీ||

20. కరముల జోడించి కమలదళాక్షుని
కాపాడ వేడవే మనసా – కరుణించు కదా మనసా ||క||
పదముల పట్టి పద్మదళాక్షుని ప్రార్థన చేయవే
మనసా మనల పాలించు కదా మనసా ||ప||
జపతపముల చేసి జలజాక్షుని విడువక
కొలవవే మనసా జన్మ తరించునే మనసా ||జ||
సర్వమర్పించి సరోజాక్షునికి సాష్టాంగము
చేయవే మనసా అది స్వర్గానందమే కదామనసా ||స||

21. దండాలు పెడితే దయచూపుతాడు –
దశరథ తనయుడు మాపై ||దం||

నమస్కారము చేస్తే నేనున్నానంటాడు నీరజాక్షుడు మాతో ॥న॥
కరములు జోడిస్తే కనికరము చూపేను కరుణామయుడు మాపై ॥క॥
పదములు పట్టితే ఎప్పుడు పలుకును పద్మదళాక్షుడు మాతో ॥ప॥
సర్వమర్పిస్తే సంరక్షించును సరోజాక్షుడు మమ్మెప్పుడు ॥స॥

22. పట్టాభిరామునికి పాలాభిషేకము చేయరే
మా రామచంద్రుడు కళకళలాడునుగా ॥ప॥
కమలదళాక్షునికి గంగాభిషేకము చేయరే
మారామ చంద్రుడు కళకళలాడునుగా ॥క॥
కల్యాణ రామునకు గంధము పూయరే
మా రామచంద్రుడు ఘుమ ఘుమ లాడునుగా ॥క॥
విశ్వపాలునకు వింజామరలు వీచరే
మా రామచంద్రుడు విశ్వరూపుడుగా ॥వి॥
సర్వపాలునకు సరోజాలర్పించరే
మా రామచంద్రుడు సదా మనల రక్షించుగా ॥స॥

23. రాముని పాదములే నాపాపహరణమునే కోరుపెన్నిధి ॥రా॥
శ్రీరాముని చరణములే నామనమున నిలుచునది నేకోరుపెన్నిధి ॥శ్రీ॥
మా రాముని స్మరణలే నాశాంతి మార్గము నే కోరు పెన్నిధి ॥రా॥
నా రాముని నమ్ముతే నా ధ్యేయమునే కోరుపెన్నిధి ॥నా॥
సరోజాక్షుని స్మరణలే నా సర్వస్వము నేకోరుపెన్నిధి ॥స॥

24. గజ్జ కట్టి నాట్య మాడేవు ఏమి ఆడేవరు మనసా
శ్రీరాముని తలచి ఆడేవా భక్తి కుదురు కదా మనసా ॥గ॥
గొంతెత్తి పాటపాడవే ఏమిపాడేవు మనసా
శ్రీరాముని కీర్తన పాడే నా భక్తికుదురు కదా మనసా ॥గొం॥
చిటికలు వేసి భజనలు చేసేవే ఎందుకు చేసేవు మనసా

తాండవ మాడభక్తి కుదురును కదానమసా ॥చి॥
సరోజాక్షుని చూడ అంత ఆశపడేనే మనసా
భక్తితో పూజించ మనవాడేను మనసా ॥స॥

25. సూర్యవంశంజనకు సుప్రభాతముపాడి
గంగాజలముతో అభ్యంగనము చేయించి
సువర్ణ ఆభరణా అలంకరించి పట్టు పీతాంబరము
చక్కగా కట్టి వైజయంతి మాలమెడలో వేసి
స్వర్ణ పీఠముపై కూర్చుండబెట్టి శృంగారించి
సీతమ్మను ప్రక్కన కూర్చుండబెట్టి సరోజపుష్పాల
పూజలు చేసి వనితలందరూ మంగళహారతి పాడ
స్వర్గానందనమే కదా లోకకల్యాణమే కదా ॥సూ॥
ఏమి అనందం సీతారాముల పూజలు చేయను ఎంత ఆనందం ॥ఏ॥

26. నిన్నేనే తలచేను నిన్నే నేపూజింతు
నన్ను విడిచి పోకయ్యా శ్రీరామ - ఓరామ ॥నిన్నే॥
నీవే నాపెన్నిధి నీవే నాసర్వస్వము ॥ని॥
ధర్మాతుడవు దయామయుడవు కరుణచూపి కావుమయ్యా ॥న॥ని॥
నీవు పలుకకున్న నేను తాళలేను ॥న॥ని॥
పద్మదళాక్షా పద్మనాభా పర్వపాలక సరోజాక్షా ॥న॥

27. అందడా అందడా నాఅందాల రాముడు
నేవిడుతునా భక్తుల పాలించు పరమ పురుషుని ॥అం॥
నేవీడను నను విడువడు నేపాదాల
గట్టిగా పట్టిన నాకు అందడా ॥అం॥
భక్తులందరూ పార్థించి గట్టిగ పట్టిరి
నేపట్టిన పట్టు విడువకున్నా అందడా ॥అం॥

నాలో నిలిచిన సరోజాక్షుడు నన్ను విడువడు
నేసాష్టాంగముచేయ సాక్షాత్కరించు ॥అం॥స॥

28. నవవధూవరులు సీతారాములకు నవరాగమాలికగా పాటలు పాడరే ॥న॥
కల్యాణ రామునకు కల్యాణి రాగమున -
సీతాకల్యాణ వైభోగమే అని పాడరే ॥న॥
తలంబ్రాలు చల్లుకొని తళతళలాడేరు -
తోడిరాగాన రామాకల్యాణ వైభోగమే అని పాడరే ॥న॥
మధుపర్కముల తోటి మెరసిపోతున్నారు -
మలయమారుతి రాగాన
కల్యాణ వైభోగమే అని పాడరే ॥న॥
పూలమాలలు తోడి పకపక నవ్వుతున్నారు.
పూర్వి కల్యాణి రాగాన సీతాకల్యాణ వైభోగమే అని పాడరే ॥న॥
పసుపు పారాణితోటి పులకరించుతూ ఉన్నారు
బిళహరి రాగాన రామ కల్యాణ వైభోగమే అని పాడేరు ॥న॥

29. చెండులాడుతూ చక్కగా నున్నారు – చక్రవాక రాగాన
కల్యాణ వైభోగమే అని పాడరే ॥న॥
వసంతాలాడి ఒకరి నొకరు వెదుకుతున్నారు
వసంత రాగాన సీతా కల్యాణ వైభోగమే అని పాడరే ॥న॥
సీతాదేవమ్మ శ్రీరాముని చేరి ఉప్పొంగి పోతున్నది
శ్రీరాగమున సీతారామ కల్యాణ వైభోగమే అనిపాడరే ॥న॥
సరోజాక్షు లిద్దరూ దంపతులై లోక కల్యాణము కానున్నది.
సావేరి రాగాన సీతా కల్యాణ వైభోగమే -
రామకల్యాణ వైభోగమే అని పాడరే ॥న॥

30. సుగంధ పుష్పాల పల్లకి కట్టి ముత్యాల సరములు
కనకాంబరాల మాలలతో అలంకరించి పల్లకి మోయుదమా
పరమ పదము కోరుదమా - సీతారాముల పల్లకి మోయుదమా ॥సు॥
లక్ష్మణస్వామి ఛత్రము పట్టగ భరతశత్రుఘ్నులు వింజామరలువీయగ
అంజని సుతుడు పాదాలు ఒత్తగ పల్లకి మోయుదమా
పరమ పదము కోరుదమా సీతారాముల పల్లకి మోయుదమా ॥ల॥
సరోజపుష్పాల మాలలు కట్టి సీతారాముల కర్పణచేసి
మేళతాళముల మెరవణి తోట సాగుదమా పరమపదము
కోరుదమా సీతారాముల పల్లకి మోయుదమా ॥స॥

31. ఏమయ్య రామయ్య ఎందు దాగావు
ఎంత వెదకినా నాకు కనపడవే స్వామి ॥ఏ॥
గుహరాజు నడిగితే ఇప్పుడే కదా పాదాలు
కడిగి కాళ్ళద్దానంటాడు ॥ఏ॥
శబరమ్మ నడిగితే ఇప్పుడే ఎంగిలిపండ్లు
తిని నాకభయమిచ్చా డంటుంది ॥ఏ॥
ఉడుతను అడిగితే ఇప్పుడే కదా నావీపు
మీద నిమిరి కైవల్య మిచ్చాడంటుంది ॥ఏ॥
ఆంజనేయు నడిగితే ఇప్పుడే నాహృదయములో
దాగి నాఆశ తీర్చాడంటాడు ॥ఏ॥
నా సరోజ పుష్పాలు చేకొని నాకెప్పుడు
అభయమిచ్చేవు నారామచంద్రా నాసీతాపతి ॥ఏ॥

32. కనికరము చూపించు కారుణ్యరామ -
కైవల్య మొసగుము కోసలాధీశా ॥క॥
దయచూపించుమా దశరథతనయ -
దండించకు మమ్ము దయామయా ॥ద॥

సంతోషపెట్టుమా సరోజాక్షా -
శపించకు మమ్ము ఓశాంతమూర్తి ॥సం॥
నిన్నే నమ్మి ఉన్నాము నీరజాక్షా -
పాలించుమయ్యా మమ్మెపుడు నీలవదనా ॥ని॥

33. నేను భక్తితో పూజించేను -
నారాముని నన్ను ప్రేమతో పాలించు నారాముడు ॥నే॥
నేను భక్తితోకొలిచేను నా రాముని -
నన్ను కరుణతో కాచేను నారాముడు ॥నే॥
నేను భక్తితో పాడేను నారాముని -
నన్ను ముదముతో మన్నించు నారాముడు ॥నే॥
నేను సదాసదా స్మరింతు నారాముని -
నన్ను సర్వదా రక్షించు నారాముడు ॥నే॥
నేను సర్వమర్పించేను నాసరోజాక్షునికి -
నాకు స్వర్గానందమిచ్చేను -నారాముడు ॥నే॥

34. దీపము వెలిగించ నూనె వత్తి కావాలి
శ్రీరామ నిన్ను నామనసున నిల్ప భక్తిశ్రద్ధలు కావాలి
అవి నామనస్సున నిల్ప నీవే కావాలి ॥దీ॥
ఈతపనతీర నీవే కావాలి నీవే నామనస్సున నిలువాలి
నీవే నాకు కావాలి శ్రీరామ దయ చూపు నామీద ॥దీ॥
భక్తిశ్రద్ధలకు మూలము నీనామస్మరణ
నీనామస్మరణకు నీవేనాకు కావాలి శ్రీరామ
నామనస్సున నిలువవయ్యా సరోజాల పూజింతు ॥దీ॥

35. పట్టరే శ్రీరాముని పదముల పట్టరే ॥ప॥
పల్లకిలోని పట్టాభిరాముని పదములు

పట్టిన పాపాలు తొలుగును ॥ప॥

గుహరాజు పట్టిన కోదండరాముని పదములు

పట్టిన పాపాలు తొలగును ॥ప॥

విభీషణుడు శరణన్న భక్తపాలుని

పదములు పట్టిన పాపాలు తొలగును ॥ప॥

పవనకుమారుడు పూజించు పరమపావనుని

పదములు పట్టిన పాపాలు తొలగును ॥ప॥

సీతమ్మ ఒత్తి సేదతీర్చు జానకిరాముని

పదములు పట్టిన పాపాలు తొలగును ॥ప॥

సరోజపుష్పాల పూజలు చేసి సర్వమర్పించి

శ్రీరాముని పరమపదము కోరేను ॥ప॥

36. పందిరి వేయాలి శ్రీరామ చంద్రునికి -

పీఠమమర్చాలి మారామచంద్రుని ॥పం॥

కూర్చుండ పెట్టాలి శ్రీరామచంద్రునికి -

సీతమ్మ ప్రక్కనుండాలి మారామచంద్రుని ॥పం॥

ఛత్రము పట్టాలి శ్రీరామచంద్రునికి -

భరతుడే పట్టాలి మా రామచంద్రునికి ॥పం॥

వింజామరలు వీచాలి శ్రీరామచంద్రునికి -

లక్ష్మణశత్రుఘ్నులే వీచాలి మా శ్రీరామచంద్రునికి ॥పం॥

పదముల పట్టాలి శ్రీరామచందునికి -

అంజనీసుతుడే పట్టాలి మారామచంద్రునికి ॥పం॥

ఈశోభను చూడాలి మేమందరము సరోజాలర్పించి

సాష్టాంగాలు చేయాలి -సీతారాములకు ॥పం।

37. జోకొట్టి జోలపాడి లాలి ఊచరే

అయోధ్య రాముడు నిద్రకొచ్చాడు - నిద్రబుచ్చరే ॥జో॥

నిద్రలో చిరునవ్వులు నవ్వేను - ఆ నవ్వులే మనకు అక్షతలౌను ॥అ॥

జోలపాట పాడ పాడ అయోధ్యరాముడు

ఆనంద పడేను - ఆఆనందమే మనకు అక్షతలౌను ॥అ॥జో॥

లాలి ఊచ ఊచ సరోజ పుష్పాల ఘుమ ఘుమలతో

నిద్రపోయేను - ఆసుఖనిద్రే మనకు అక్షతలౌను ॥అ॥జో॥

38. రామచంద్ర దయచూపవా నామీద - శ్రీ ॥రా॥

అడిగి అడిగి అలసి సొలసి పోతున్నాను - శ్రీ ॥రా॥

కోరికోరి తపించి తల్లడిల్లిపోతున్నాను - శ్రీ ॥రా॥

వెదకి వెదకి అందలేక కుప్పిగంతు లేస్తున్నాను - శ్రీ ॥రా॥

పిలిచి పిలిచి నీపిలుపు వినక - ఇంకా పిలుస్తున్నాను - శ్రీ ॥రా॥

ఏనాడు దయకల్గు రామా ఎంతని వేచేది రామా - శ్రీ ॥రా॥

సరోజపుష్పాల నినుపూజించ కాచున్నాను రామచంద్రా - శ్రీ ॥రా॥

39. మేలుకో శ్రీరామ మేలుకోవయ్యా -

మేలుకొని మంచిగా మమ్మేలు కోవయ్యా ॥మే॥

మల్లెపూలు తెచ్చి స్వాగతము పాడేను -

సరోజపుష్పాల నీపాదాలు పుజింతుము ॥మే॥

మంచిగంధము చల్లి హారతి పట్టేము

నీపాదాలు వీడక పరమ పదముకోరేము ॥మే॥

మైథిలి నాథుడా మహీపతి మారామచంద్రా

మాకోర్కె తీర్చి మమ్మేలుకో స్వామి ॥మే॥

40. ఎందరో నిన్నెన్నో విధాల పొందారు -

నాకాభాగ్యము ఎప్పుడు కల్గునో శ్రీరామా ॥ఎం॥

కొందరు నిన్ను కొలిచి కొనియాడారు -

మరి కొందరు పూజించి పునీతులైనారు

ఇంకొందరు నిన్ను భజించి భక్తులైనారు కదా ॥ఎం॥
కొందరు నీపాదాలు పట్టిపావనులైనారు –
మరి కొందరు శరణని నీకు శరణ్యులైనారు –
ఇంకా కొందరు ఫలముల నొసగి పుణ్యాత్ములైనారుకదా ॥ఎం॥
కొందరునిన్ను కీర్తించి కైవల్యము పొందారు –
మరికొందరునిన్ను హృదయములో దాచి
స్వర్గానందమొందారు శ్రీరామ నేను
సరోజాల నొసగెద నాకాభాగ్యమివ్వు దయామయ ॥ఎం॥

41. సత్య న్యాయ ధర్మపాల దశరథ తనయ నీఅడుగు జాడల
నేర్పవయ్యా రామచంద్రా – శ్రీరామచంద్రా ॥స॥
సత్యపాలనకై నీవు కారడవులకెళ్ళావు
అసత్యపాలన ఏమిటో మాకు నేర్పవయ్యా
రామచంద్రా – శ్రీరామచంద్రా ॥స॥
న్యాయయపాలనకై నీవు సీతమ్మ నడవి కంపావు
అన్యాయమేమిటో మాకు నేర్పవయ్యా రామచంద్రా –
శ్రీరామచంద్రా ॥స॥
ధర్మపాలనకై నీవు దశకంఠుని చంపావు – అధర్మపాలన
మేమిటో మాకు నేర్పవయ్యా రామచంద్రా శ్రీరామచంద్రా ॥స॥
సత్యన్యాయ ధర్మపాలక నిన్ను సరోజాల పూజింతుము
మాకు శాంతి మార్గమునే నేర్పవా రామచంద్రా – శ్రీరామచంద్ర ॥స॥

42. నారాముడు నాకండ్లకు కనపడడు నేపిలిచిన పలుకడు
నేపరుగిడ దొరకడు నామనమున నిలువడు ॥నా॥
నేనేమి చేతునే సీతమ్మ నీవైన చెప్పవా దారి
నీపాదాల పసుపు పూసి పూజలు చేతునమ్మా ॥నా॥
నేనేమి చేతునో పవనతనయా నీవైన చెప్పవా దారి

తమలపాకుల మాలవేసి నిన్ను వీడక పూజింతునయ్య ॥నా॥
శ్రీరాముని పూజించు భక్తులార మీరైన చెప్పరా దారి
మిమ్ము సరోజాల పూజించి సాష్టాంగము చేసేము ॥నా॥

43. రామ మంత్రము తారకమంత్రము శ్రీరాముని చేరు మంత్రము ॥రా॥
రామ రామ అన సొంపుగ నుండును వినగ వినగ ఇంపుగ నుండును
పలుక పలుక పొందుగ నుండును ॥రా॥
ఒక్కసారి అనిన ఇంకొకసారి అననౌను అనగ అనగ ఆనందమౌను
శ్రీరామునిచేర దగ్గరౌను ॥రా॥
భక్తులు ఎన్నిన రామమంత్రము వెలలేని మంత్రము
సదా స్మరించ చేతనే మంత్రము – సరోజాక్షుని మంత్రము ॥రా॥

44. తులసీ దళముల కోసేను దండిగమాలలు కట్టేను
భక్తితో తల్లి సీతమ్మకు నేవేసేను ॥తు॥
కనకాంబరాలెన్నో కోసేను చక్కగా మాలలు కట్టేను
కౌసల్య కోడలికి భక్తితో నేవేసేను ॥క॥
చామంతీ పూలను తెచ్చేను చకచక మాలలు కట్టేను
భక్తితో చంద్రవదనకు వేసేను ॥చా॥
బుట్టలో మల్లెలు తెచ్చేను బుజ్జి బుజ్జి మాలలు కట్టేను –
భక్తితో భూదేవి పుత్రికి నేవేసేను ॥బు॥
సుగంధ పూలెన్నో తెచ్చేను సుందరముగా మాలలు కట్టేను –
భక్తితో సరోజాక్షికి నేవేసేను ॥స॥

45. శ్రీమంగళం శ్రీరామ జయమంగళం జానకిరామ
శుభమంగళం సూర్యవంశజ నిత్యమంగళం నీకు నిత్యమంగళం ॥మం॥
జయమంగళం జగదోద్ధారా శుభమంగళం సత్య
పాల నిత్యమంగళం నీరజాక్షా శ్రీమంగళం నీకుశ్రీమంగళం ॥జ॥
శుభమంగళం శాంతమూర్తి నిత్యమంగళం

నిఖిలలో కేశా శ్రీమంగళం సీతాపతి జయమంగళం
నీకుజయమంగళం ॥శు॥
నిత్యమంగళం న్యాయమూర్తి శ్రీమంగళం
సత్యపాల జయమంగళం – జగదోద్ధారా
శుభమంగళం నీకు శుభమంగళం ॥ని॥
శ్రీమంగళం జయమంగళం శుభమంగళం
నిత్యమంగళం సరోజాక్షా నీకు సదామంగళం మంగళం మంగళం॥శ్రీ॥

46. పవళించ రారామ పట్టుపాన్పు పైన –
సీతమ్మ నీకొరకు కాచియున్నది ॥ప॥
హంసతూలికా తల్పముపైన పన్నీరు చల్లినది –
కాచికొనియున్నది తల్లి నీకొరకు ॥హం॥
తలనిండా మల్లెపూలు ముడుచుకొని
శృంగారముగా కాచియున్నది తల్లినీకొరకు ॥త॥
సరోజాల చెండు చేత ఉంచుకున్నది –
ఆటలాడి నిన్ను ఆనందపరచేను ॥స॥
నీపాదాలు ఒత్తేను నీకు సేదతీర్చేను –
జోలపాడి నిన్ను నిద్రబుచ్చేను స్వామి ॥నీ॥

47. నా రాముడు వచ్చేను నన్ను పాలింప సీతమ్మతోకూడి ॥నా॥
ఇల్లంతా చిమ్మాలి మురిపెముతో ముగ్గులు వేయాలి
చక్కని పీఠమమర్చి కాచుకొని వుండాలి ॥నా॥
పరుగు పరగున పోవాలి పూలన్ని తేవాలి – తీయని
రుచిగల పండ్లు తృప్తిగా తినిపించాలి – ॥దా॥
ధూపదీపముల అలంకరించి భజనలు చేస్తూ కీర్తనలు
పాడి ఆశతో రాకకై కాచుకొని వుండాలి ॥నా॥
సరజపుష్పాల మాలలు కట్టి ఎప్పుడు వత్తురో
ఎట్లు వత్తురో అని వేయి కండ్ల చూస్తూ కాచుకొని వుండాలి ॥నా॥

48. నిన్ను వెదక నాకు శక్తి చాలకున్నది
నామొర వినవా శ్రీరామ, ఓరామ, నారామ ॥ని॥
పిలిచిన పలికే దయామయా పలుమారు పిలువలేను
నామొరవినవా శ్రీరామ, ఓరామ, నారామ ॥ని॥
కనికరించు కరుణాపయోనిధీ నీపిలుపుకై కాచుకొని వున్నాను
నామొరవినవా, శ్రీరామ, ఓరామ నారామ ॥ని॥
సరోజపుష్పాలు ఎన్నో ఉంచాను నీపాదలు పూజించి కళ్లద్ద
నామొరవినవా, శ్రీరామ, ఓరామ, నారామ ॥ని॥

49. ఏమిఘనుడవు శ్రీరామ నీవెంత ఘనుడవు ॥ఏ॥
కోదండము పట్టి కారడవులకు వెళ్ళావు కరుణించి
ఋషుల కాపాడినావు ॥ఏ॥
కోదండము పట్టి పంచవటి కెళ్ళావు -
అక్కడ ప్రకృతిని రక్షించినావు ॥ఏ॥
కోదండము పట్టి దండకారణ్యము కెళ్ళావు -
దుష్టుల శిక్షించి ధర్మపాలన చేశావు ॥ఏ॥
కోదండము పట్టి కిష్కింధ కెళ్ళావు వాలిని చంపావు
సత్సంగము నేర్పావు ॥ఏ॥
సత్యన్యాయ ధర్మపాలక సరోజ పుష్పాల పూజించి
మది నిన్ను స్మరించేము ॥ఏ॥

50. రఘువంశరాజు రణధీరుడు లోక సంరక్షకుడు మారామచంద్రుడు॥ర॥
సూర్యవంశరాజు శూరుడు శాంతమూర్తి మా రామచంద్రుడు ॥సూ॥
దశరథ తనయుడు ధర్మప్రభువు దయామయుడు
మా రామచంద్రుడు ॥ద॥
కౌసల్య తనయుడు కోసలాధిపతి కరుణా కటాక్షుడు
మా రామచంద్రుడు ॥కౌ॥

అయోధ్యరాముడు ఆరాధ్యదైవము
ఆనందప్రదాయకుడు - మారామచంద్రుడు ॥అ॥
సీతామనోహరుడు-సత్యపాలుడు-సరోజాక్షుడు-
మారామచంద్రుడు ॥సీ॥

51. గొబ్బి తట్టేను శ్రీరాముని కీర్తించి -
భక్తితో పాటలు పాడి మారాముని చేరను ॥గొ॥
భజనలు చేసేను శ్రీరామ రామ జయరామ అని
భక్తితో భజనలు చేసి మారాముని చేరను ॥భ॥
నర్తన చేసేను శ్రీరామ భక్తితో సరోజాల పూజింతునని
నర్తన చేసి మారాముని చేరను ॥న॥
రామరామ శ్రీరామ రామ రామ సీతారామ ॥రా॥

52. నిద్రపో నాతండ్రి నిద్ర పోవయ్యా - తల్లి కౌసల్య
నిను లాలి ఊచేను - లాలి లాలి ॥ని॥
సూర్యవంశపు సుకుమార రఘువంశపురాజ వెలలేని నీకీర్తి
వర్థిల్ల వలెను - లాలి లాలి ॥ని॥
నాదీవెనలె నీకు దివ్య తేజముకాగా
సుఖముగ నిద్రపో దశరథ తనయా లాలి లాలి ॥ని॥
సరోజపుష్పాల తొట్టిలలో ఊగి సుఖముగా నిద్రించి
భక్తుల దీవించు లాలి - లాలి ॥ని॥

53. ఏతావున ఉన్నావురా శ్రీరామ నే వెదికిన దొరకవే శ్రీరామ ॥ఏ॥
నిన్నే నేనమ్మాను శ్రీరామ నావేదన తీర్చు శ్రీరామ ॥ఏ॥
సీతమ్మను అడిగాను శ్రీరామ చెప్పదాయెనే శ్రీరామ ॥॥
నేను తాళలేకున్నాను శ్రీరామ -
నా తప్పులు క్షమియించు శ్రీరామ ॥ఏ॥
సరోజపుష్పాలు తెచ్చాను శ్రీరామ -

నాతప్పులు క్షమియించు శ్రీరామ ॥ఏ॥

54 నాకల నిజమా ఇది నిజమౌనా ॥నా॥
పట్టాభి రాముని పాదములు ఆంజనేయుని మాదిరి
విడువక పట్టినట్లు కలగంటి ॥నా॥
దివ్యతేజుని పదముల గుహరాజు మాదిరి
కడిగి కళ్లద్దినట్లు కలగంటి ॥నా॥
కోదండ రాముని పదముల విభీషణుని మాదిరి
పాదాలపై వ్రాలినట్లు కలగంటి ॥నా॥
నాకల నిజమై నారాముని పాదాలు
సరజపుష్పాలతో ఎప్పుడు పూజింతునోకదా ॥నా॥

55. అపరాధా లెంచేవా, ఆపద్బాంధవా భక్తుల పాలించు భక్తాగ్రేసరా ॥అ॥
అపరాధాలు చేసే అల్పులము మమ్ము మన్నించు వాడవు నీవేకదా ॥అ॥
ధర్మాత్మా ధర్మప్రభూ దాశరధీ దయామయా - దీనదయాళూ ॥అ॥
సరోజాలు తెచ్చేము సర్వము నీకర్పించేము
మమ్ము పాలించు మాపుణ్యమూర్తి ॥అ।

56. రాముని భజించరే సీతారాముల భజించరే ॥రా॥
రామరామ శ్రీరామ అహల్య పూజిత శ్రీరామ ॥రా॥
రామ రామ శ్రీరామ జానకి రామ జగదభిరామా ॥రా॥
రామ రామ శ్రీరామ తాటకి మర్దన శ్రీరామ ॥రా॥
రామ రామ శ్రీరామ వైదేహి ప్రియా కోదండరామ ॥రా॥
రామ రామ శ్రీరామ సరోజ పూజిత శ్రీరామ ॥రా॥

57. ఏమయ్య రామచంద్ర నేనేమి చేతు నీకు నాపై దయరాదా స్వామి ॥ఏ॥
కావుమయ్య నారామచంద్రా అని వేనోళ్లనే నిన్ను వేడేను కదా స్వామి॥ఏ॥
పట్టాభిరామ పరమపురుష నీపాదాలు పట్టి పూజింతునే స్వామి ॥ఏ॥

నామొరాలించి నన్ను మన్నించి నాపై దయచూపు సరోజాక్షా ॥ఏ॥

58. చెప్పయ్యా రామ చెప్పు నీవేచెప్పు స్వామి నీభక్తులెవరో
నిన్ను పూజించువారా కొలుచువారా సేవించువారా
భక్తితో నిన్ను మనమున నిల్పుకొనువారా ॥చె॥
ఏమి తెలియకున్నదే రామా, ఏమి తోచకున్నదే రామా
దరి చూపవా దయామయా ॥చె॥
సర్వము తెలిసిన సరోజాక్షా నామనవి విని నాతపన తీర్చు స్వామి ॥చె॥

59. కల్యాణ రాముని పొగడ కోటి పలుకులు కావలెనా -
రామరామ అనచాలదా ॥క॥
భక్తితో శబరి పండ్లు తినిపంచ శ్రీరామచంద్రుడు ఉప్పొంగలేదా ॥క॥
శ్రీరామ కోదండ రామ దశరథరామ భక్తపాల
నిన్ను పొగడలేను స్వామి ॥క॥
భక్తితో నీకు ఒక్క సరోజపుష్పము ఇచ్చేను
స్వీకరించి సదా దీవించు రామ ॥క॥

60. తలముచేయకు రామ నే తాళలేను - నన్ను కాపాడ నీవు ॥త॥
నిన్ను నేనేమి అడుగ నిన్ననే విడువక పట్టెద -
నన్ను కాపాడు నీవు ॥త॥
నిన్ననే పూజింతు నిన్ననే సేవింతు నన్ను కాపాడ నీవు ॥త॥
నిన్ననే పొగిడేను - నిన్ననే భజించేను నన్నుకాపాడ నీవు ॥త॥
నిన్ననే కొలిచేను -
సరోజపుష్పాలతో ఎప్పుడు నన్ను కాపాడు నీవు ॥త॥

61. సీతమ్మ మాయమ్మ మము దీవించు మాతల్లి ॥సీ॥
చిలుకలన్నీ నీకు రుచి చూచి నీచేపండ్లన్నీ తినిపించి
నీదీవెనలు పొందెగదా తల్లీ ॥సీ॥
నెమళులన్నీ నాట్యమాడి నిన్నానందపరచి -

నీదీవెనలు పొందెగదా తల్లీ ||సీ||
కోకిలలు - జోలపాటలు పాడి నిన్నానందపరచి -
నీదీవెనలు పొందెగదా తల్లీ ||సీ||
నేసరోజాలు తెచ్చి నీపాదాలు పూజించెద
సౌభాగ్యముగా దీవించుతల్లీ ||సీ||

62. ఘల్లు ఘల్లు మనుచు రారా కౌసల్య తనయా
నీకు గోరుముద్దలు తినిపించ ఆశాయె కదా ||ఘ||
మొలనూలు గజ్జలు గల గల మనుచు రారా దశరథ నందన
నీకు శిగముడిచి పూలు పెట్ట ఆశాయె కదా ||మొ||
బొజ్జ అల్లల్లాడుచు చిన్నారి రామరారా
నీకు పట్టు చొక్కాలు తొడిగి ముద్దు పెట్ట ఆశాయెకదా ||బొ||
సరోజాక్ష రారా సుందరాంగ రారా సూర్యవంశ రాజ రారా
నీకు అలంకరించి ఆనందించ ఆశాయె కదా ||స||

63. సీతమ్మ మాయమ్మ మమ్మేల రావమ్మ -
నిన్నెన్నో పుష్పాల భక్తితో పూజలు చేతు నాతల్లీ ||సీ||
సీతమ్మ మాయమ్మ నీకాలు మాగడపపై పెట్టమ్మ
నీకై గడపను పసుపు కుంకుమతో అలంకరించాను ||సీ||
సీతమ్మ మాయమ్మ నీకై సరోజపుష్పాల పీఠమమర్చాను
పీఠముపై కూర్చోతల్లీ నే సాష్టాంగము చేసి సౌభాగ్యము కోరేను ||సీ||

64. తలవరే రేయి పగలు శ్రీరామ నీవే మాకని తలవరే ||త||
రాముని కొలచి సీతారాముని కొలచి
పట్టాభి రాముని పదములు పట్టి ||త||
నిన్ను నమ్మిన మాకు కొరతే లేదు కావరావయ్యా -
కరుణాపయోనిధీ అని ||త||
పూజించేము సరోజకుసుమాల

సాష్టాంగము చేసేము సర్వమర్పించి ॥త॥

65\. శ్రీరామ రామ రామయని అనరాదా -
స్మరణలోనే సంతోషము పొందరాదా ॥శ్రీ॥
భక్తితోటి భజనలు చేయరాదా భజనలోనే రాముని చూడరాదా ॥శ్రీ॥
శ్రీరామ నామ సంకీర్తనలు పాడరాదా పరవశమున
శ్రీరాముని తలవరాదా ॥శ్రీ॥
తలవ తలవ శ్రీరాముని చేరువ అవుదువువని తెలియరాదా
విడువక రాముని భజింపరాదా ॥శ్రీ॥
రామచరణములే మనస్సున నిలుపరాదా -
సరోజపుష్పాల పూజింపరాదా ॥శ్రీ॥

66\. కమల దళాక్షా నాకనులలో నిలచి
నీరూపముతో కనపడవా నేవేడుకుంట ॥క॥
చంద్రవదనా శబ్దమంతా నీనామమై
నాచెవుల వినిపించవా నేవేడుతుంట ॥చం॥
సరోజదళాక్షా నీనామస్మరణే నాపెన్నిధిగా
నామనమున నిలువవా నేవేడుతుంట ॥స॥

67\. శ్రీరామ నీపాదాలు పూజించ ఏమి ఆనందము
నిన్ను కొలవను ఎంత తృప్తిరామ ॥శ్రీ॥
శ్రీరామ సీతమ్మను శృంగారించ ఏమి ఆనందము
అమ్మ సిగలో పూలు ముడువ ఎంతతృప్తిరామా ॥శ్రీ॥
శ్రీరామా ఇంతకన్నా ఆనందము వేరే కలదా
సీతారాముల పూజించు తృప్తి ఎంత శోభరామా ॥శ్రీ॥

68\. శ్రీరామ నాసరోజపుష్పాలు స్వీకరించి నన్ను
ఆనందపరచ నిన్ను ప్రార్థించేను రామ ॥శ్రీ॥
వస్తాడు వస్తాడు నారాముడు నన్ను ఏమార్చడు

నాకోరిక దీర్చిదరి చేర్చుకుంటాడు ॥వ॥
నాభజనలు వింటాడు నాకీర్తనలు
వింటాడు నాకోర్కె దీర్చి దరిచేర్చు కుంటాడు ॥వ॥
నేనొసగు నైవేద్య మందుకుటాడు – నా
కోర్కె దీర్చి నన్ను దరి చేర్చు కుంటాడు – ॥వ॥

69. కావుమయ్య – కావుమయ్యా – కౌసల్యతనయ
కొండంత పీఠముపై ఉన్న నిన్ను కోటి మంచి
పూలతో కోరిక తీర నేను పూజ చేతురామా ॥కా॥
వేడేను వేడేను విజయ రాఘవ విశ్వపాల
నీపాదాల చక్కని సరోజాపుష్పాలతో
నావాడుక తీర పూజ చేయరామ ॥కా॥
దీవించయ్యా దీవించయ్యా దశరథ సుత
సీతమ్మను ప్రక్కన కూర్చుండ బెట్ట నాఆశ తీర
నిన్ను పూజించ దీవించయ్య శ్రీరామా ॥కా॥

70. ఎవరురా నిన్నుమించిన వారెవరురా –
దాశరథీ కరుణాపయోనిధీ ॥ఎ॥
ఎంచి ఎంచి ఎంత ఎంచినా దొరకరురా సత్యపాలకా నాభక్తాగ్రేసరా ॥ఎ॥
ధర్మప్రభూ సత్యన్యాయాలనిధీ – కౌసల్య తనయా సీతాపతీ ॥ఎ॥
సర్వమర్పించి సాష్టాంగాలు చేసి
సరోజ పుష్పాల పూజించ శ్రీరామ ॥ఎ॥

ఏమమ్మా సీతమ్మా ఏమమ్మా సీతమ్మా
శ్రీరాముడు మెచ్చిన బంగారు బొమ్మ ॥ఏ॥
సన్నని నడుముగల చక్కని బొమ్మా
శ్రీరాముడు మెచ్చిన బంగారు బొమ్మ ॥ఏ॥
నీ కులుకలన్నీ దాచి ఉంచుకో తల్లీ
శ్రీరాముడు వచ్చి సరోజమాల వేయునోయమ్మా ॥ఏ॥

71. శిరస్సుపైన వజ్రకిరీటము, ఉఱముపై
వైడూర్యమాల ప్రక్కన వైదేహితో
కళకళలాడు శ్రీరామా నీకు సాష్టాంగ నమస్కారము ॥శి॥
శిగముడివేసి వల్కలు ధరించి లక్ష్మణ సీతమ్మలతో
కళకళలాడు కోదండ రామా నీకు సాష్టాంగ నమస్కారము ॥శి॥
గుహరాజు నీ పాదాలు కడుగ. ఆంజనేయుడు నీ పాదాలు పట్టి
అభయ హస్తుడై కళకళలాడు భక్త పరిపాలనీకు
సాష్టాంగ నమస్కారము ॥స॥
సత్యన్యాయ ధర్మమే నీ రూపముగా కళకళలాడు
సరోజాక్షా నీకు సాష్టాంగాలు స్వామి సాష్టాంగాలు ॥స॥

72. నన్ను పాలించి నడచి వచ్చేవా పరుగున
వచ్చేవా భక్తా గ్రేసరా – నా భాగ్యరాశి ॥న॥
నాపై ఎంతో ప్రేమని నమ్మినాను –
నాపై కరుణచూపు – కమల దళాక్షా – న॥
దశరథసుత కౌసల్యతనయ సీతాపతి
రాజీవలోచనా రక్షమాం – రక్షమాం ॥న॥
నా నమ్మకము దీర్చినన్ను దరిచేర్చు దయామయా సరోజాక్షా ॥న॥

73. ఆశల పెంచు నిధుల కొరకే మనసా –
శాంతి నొసగు శ్రీరాముని సన్నిధి కోరవేమనసా ॥ఆ॥
అది కావాలి ఇది కావాలని ఆశలు పెంచకేమనసా ॥అ॥
శ్రీరామ సీతారామా అని శాంతి పొందవే మనసా ॥అ॥
ఆశలకు అంతము లేదు తెలుసుకో మనసా
శ్రీరామ నామము వెలలేనిదని తెలుసుకోమనసా ॥అ॥
శాంతి కన్నా మించిన నిధిలేదు మనసా
సరోజాక్షుని సన్నిధికి మించిన ఆనందములేదు మనసా ॥శాం॥

74. గొబ్బియలో గొబ్బియలో -
గొబ్బి తట్టి పాడ రమ్మ గొబ్బియలో ॥గొ॥
పంచవర్ణ చిలుకలన్నీ - గొబ్బి తట్టి పాట పాడేను -
సీతమ్మ కూడ వారి చేరి గొబ్బి తట్టేను ॥గొ॥
కోకిలమ్మలన్ని చేరి - ఆలాపించెను.
సీతమ్మ కూడ వారి చేరి గొంతు కలిపెను ॥గొ॥
శ్రీరామ చంద్రుడు శోభను చూచి సంతసించెను
రాముడు సీతమ్మ మీద సరోజాలు చల్లగనే సిగ్గునొందెను ॥గొ॥

75. కుంకుమతో పూజింతు కౌసల్య కోడలా నిన్ను,
కైవల్యమిత్తువా కుంకుమ శోభితురాలా
పసుపుతో పూజింతు పట్టపురాణి - నిన్ను -
పరమపద మొసగెదవా నీకు భూపుత్రీ ॥ప॥
గంధముతో అలంకరింతు కవలలు తల్లీ నిన్ను -
గట్టెంకించేవా నన్ను - మమ్ము కన్నతల్లీ ॥గ॥
మంగళహారతి పట్టేను మైథిలీ దేవి నీకు మంచిగా
నన్ను నీలో చేర్చుకో మా మంగళమూర్తి ॥మం॥
సర్వమంగళ సరోజాక్షి నీకు సాష్టాంగాలు చేతు
నన్ను సౌభాగ్యముగా దీవించు సూర్యవంశపురాణి ॥ప॥

76. శ్రీరామ చంద్రా నీకు హారతి పట్టి మంగళం పాడేను
రామామంగళం పాడేను ॥శ్రీ॥
సరోజదళముల పీఠమమర్చి -
సరోజాక్షుని నీ చెంత కూర్చుండబెట్టి
సరోజ మిమ్మలకరించి - సరోజపుష్పాల పూజలుచేసి
సరోజాక్షా నీకు సాష్టాంగము చేసి - మంగళం పాడేను -
రామ మంగళం పాడేను ॥శ్రీ॥



77. లాలి ఊచేరు లలన లందరుచేరి -
లావణ్యరామునకు లాలి ఊచేరు ॥లా॥
జోల పాడేరు - జోలపాడేరు - జోకొట్టి జోకొట్టి - జోలపాడేరు ॥లా॥
జోజో మాతండ్రి జాగాయే నిద్రపోవాలి నీల మేఘశ్యామ ॥లా॥
లాలి పాడేరు సరోజపుష్పాల ఊయలలో
పరుండ బెట్టిలాలిపాడేరు ॥లా॥

78. రామ రామ శ్రీరామ - జయ జయ రామ జానకి రామ ॥రా॥
నేతల వంచ శ్రీరామ - నీ పాదాలే కనుపించాలి - నేతల ఎత్తగ
నీ తేజస్సు కనుపించాలి నే నెటు చూచినా నీవే
కనుపించాలి, కరుణాపయోనిధీ - దాశరధీ -
నేపూజించు పూలలో శ్రీరామనీవే కనపడాలి -
నేనిచ్చు నైవేద్యములో నీ రూపు కనుపించాలి
నేనిచ్చు హారతిలో నీ తేజస్సు కనపడాలి
నేనెటు చూచిన నీవే కనపడాలి కరుణాపయోనిధీ - దాశరధీ ॥రా॥
నీచెంత శ్రీరామ నాకు సరోజాక్షి కనపడాలి
నీ పాదాల చెంత ఆంజనేయుడు కనుపించాలి
నేను నీకు సాష్టాంగము చేయగ నీ అభయ హస్తమే
కనుపించాలి కరుణాపయోనిధీ - దాశరధీ

79. మేలుకో శ్రీరామ మేలుకోవయ్యా - మమ్ము మన్నించి
పాలించ మేలుకోవయ్యా - మమ్మేలుకోవయ్యా ॥మే॥
భక్తులంతా నీకు మంగళవాద్యాలతో-మేలుకొలుపు పాడేరు
మేలుకోవయ్యా - మమ్మేలుకోవయ్యా ॥మే॥
నిన్ను పూజించి దీవెన పొంద సరోజాలెన్నో తెచ్చారు-
దీవించి మమ్మేలు కోవయ్యా మమ్మేలుకోవయ్యా
శ్రీ రామ - మమ్మేలుకోవయ్యా ॥మే॥

80. కోసలేంద్రాయ మా శ్రీరామచంద్రా -
శుభమంగళం నీకు నిత్య మంగళం ||కో||
మిథిలాపుర పుత్రీ మా సీతమ్మ తల్లీ -
శుభమంగళం నీకు నిత్య శుభమంగళం ||కో||
కిష్కింధవాస మా ఆంజనేయ స్వామి -
శుభమంగళం నీకు నిత్య మంగళం॥
శ్రీరామచంద్రా సీతమ్మ తల్లీ - ఆంజనీసుత-
శుభమంగళం మీకు సరోజ మంగళం॥

81. పూలెన్నో కోశాను నా రాముని పూజింప -
ఒక మాటని బిరుదు పొందిన రామునికి
ఒక్క పూవు చాలదా - ఒక్క పూవు చాలదా ||పూ||
కీర్తనలెన్నో పాడాను - నా రాముని కీర్తించి -
ఒక్క బాణమన్న కీర్తి పొందిన.రామునికి
ఒక్క కీర్తన చాలదా - ఒక్క కీర్తన చాలదా॥
ఒక్క సరోజదళం తెచ్చాను -
నా రాముని పాదాలు పూజించ -
ఏకపత్నీవ్రతుడన్న రాముని పూజించ - రాముని పూజించ ||ఒ||

82. సీతాదేవమ్మ చిలకల కొలికమ్మ - చందనము పూసేను -
శ్రీరాముడు మెచ్చంగ ||సీ||
శ్రీరాముడు మెచ్చేను - నన్ను దీవించేను -
నే ఉప్పొంగిపోదు సంతోషముతో ||సీ||
శ్రీరాముల సేవలో - నా పెన్నిదొాను -
సరోజ పుష్పాలు తెచ్చి పాదాల పూజింతు ||సీ||

83. దీపము వెలిగించేను - దశరథ తనయుని -

దివ్యతేజుని – దీవెన పొందను ॥దీ॥

మల్లెల మాలలు కట్టేను – నీలమేఘుని –

నిత్యము పూజించి – దీవెన పొందను ॥దీ॥

అగరు వత్తులు వెలిగింతు – అయోధ్యరాముని –

ఆనందపరచి – దీవెన పొందను ॥దీ॥ ॥అ॥

నారికేళాలు ఆరగింపు చేతు –

నా రామచంద్రుని ఆరాధించి – దీవెన పొందను ॥నా॥

సర్వమర్పింతు – సంతోషముతో –

సరోజాక్షుని పాదాలు పట్టి దీవెన పొందను ॥స॥

84. లాలి ఊచరే లాలి ఊచరే –

బంగారు తొట్టిలో శ్రీరామచంద్రుడు పరుండినాడు ॥లా॥

భక్తుల తలచుచు నిద్రపోడాయె –

నిద్ర వచ్చినకాని – నిద్రపోడాయె ॥లా॥

నీలమేఘుడు – నిగనిగలాడుచు –

కిలకిలలాడుచు పరున్నాడు ॥లా॥

సరోజాక్షా – నిద్రపో స్వామి – శ్రీరామా –

నిద్రపోస్వామి లోకమంతా నీకు లాలిపాడేను ॥లా॥

85. నీపై భక్తి నాలో నిలుపవయ్యా – శ్రీరామచంద్రా ॥నీ॥

శ్రీరామ శ్రీరామ సీతారామ అన ఆశాయెనయ్యా ॥నీ॥

నా పలుకంతా నీ నామమే పలుకాలని – ఆశాయెనయ్యా ॥నీ॥

సర్వపాలక సరోజాక్షా –

నా పలుకే నీ నామముగా కరుణించు స్వామి ॥నీ॥

86. పంచభక్ష్యాలు నే తిన్న కడుపునొప్పి

నా రామునికే ప్రసాదించిన ప్రాప్తించు పుణ్యలోకము ॥పం॥

నరుని ప్రార్థించిన నా నాలుక మొద్దుబారు
నా రాముని ప్రార్థించిన ప్రాప్తించు పుణ్యలోకము ॥న॥
తళతళలు మిలమిలలు చూచిన కండ్లు నొప్పి కల్గు
సరోజాక్షుని దివ్యతేజము కాంచిన కల్గు కదా స్వర్గానందము ॥త॥

87. సువర్ణపీఠముపై సీతమ్మ కూర్చుని-
చెలికత్తెలతో దాయాలాడుచుండె ॥సు॥
శ్రీరాముడు చూచి సీతమ్మతో చేరె-
ఎవరిదో గెలుపు చూతమని ॥సు॥
సీతమ్మ గెలిచె వొంతసేపు -
చివరకు సీతమ్మను ఓడించె శ్రీరామచంద్రుడు ॥సు॥
కోపగించి మూతిముడిచి - తలవంచుకొనె కోమలాంగి ॥సు॥
సరోజపుష్పము తలలో ముడిచి -
ఆనందపరచె సీతమ్మను రామయ్య ॥సు॥

88. ఎగిరిపడితి నే త్రుళ్ళిపడితి -
శ్రీరామా నీవు వచ్చితివని తలచి తలచి ॥ఎ॥
రామ రామ అన హృదయమంతా -
త్రుళ్లిపడె రోమాలంతా ఎగిరిపడె ॥రా॥
సుందరాకారా నీలమేఘా -
కోదండపాణి ఆజానుబాహు దయానిధీ ॥ఎ॥
సదా సదా తలచి నిన్ను సరోజాలు చేర్చి -
ఉంచా నీవు వచ్చెదవని స్వామి ॥ఎ॥

89. నా రాముని నే తలవక మరి నేనెవరిని తలతు
మరి నేనెవరిని తలతు ॥నా॥
పరంధాముడు కరుణానిధి కమలదళాక్షుడు పుణ్యమూర్తి

నా రాముడు ॥నా॥

ఏరికోరి నేనెన్నుకొంటి - సీతారాముల నా మనమున నిలువమని ॥నా॥

సర్వపాలుడు [illegible]పాలుడు -

భక్తపాలుడు సరోజ పూజితుడు నా రాముడు ॥నా॥

90. శరణు శ్రీరామచంద్రా సీతాపతి శరణయ్యా శరణు ॥శ॥

నీవే మాకన్ని అని నమ్మినాము స్వామి రామా ॥శ॥

రామ శ్రీరామ నీ పాదాలు పట్టి విడువమయ్యా స్వామి ॥శ॥

నీ సేవలే మా పెన్నిధని నమ్మాము సరోజాక్షా శ్రీరామా ॥శ॥

91. పాదాల పావుకోళ్ళు తొడిగి - పట్టు వస్త్రాలు వదిలి

వల్వాలు ధరించి శిగముడివేసి

సీతాలక్ష్మణులు తోడురాగా కోదండము పట్టి

దుష్టుల శిక్షించి - శిష్టుల రక్షించ

అడవిపాలైనావు సత్యసంధా శ్రీరామా భక్తపాలా

భద్రాదీశ నన్ను సంరక్షించు సరోజాక్షా ॥పా॥

92. కనులార్పక చేచేను తేజోమయుని మందిరమున

నా మదిలో నిల్పుకొన ॥క॥

నిలవడాయె నా మదిలో - భక్తపాలుడు

ఎంతమందికి దర్శనమీయవలెనో ॥క॥

నే నమ్మిన నా రాముడు ఒకనాడు నాకు -

తప్పక దర్శనమిచ్చు నన్ను మరువడని ॥క॥

నా చేతిలోని సరోజాలు తప్పక స్వీకరించు

నన్ను కనికరించు నా మదిలో నిల్చి నా తప్పులు మన్నించు ॥క॥

93. పాదాలు పట్టేను - పావన రాముని

పుణ్యపాదలు పట్టేను ॥పా॥

గుహరాజు పూజించిన - విభీషణుడు విడువక పట్టిన
హనుమంతుడు మదిలో నిల్పిన పుణ్యపాదాలు పట్టేను ||పా||
విడువను నీ పాదాలు పూజింతు నీ పాదాలు
సరోజాలు అర్పించి కళ్ళద్దుకొనేను పుణ్యపాదాలు ||పా||

94. శ్రీరాముడు వచ్చెను నా కోర్కె తీర్చేను -
నే కరములు జోడించి - పదకమలముల వ్రాలేను ||శ్రీ||
కనకాంబరాలు చల్లేను దారిఅంతా రాముని పాదాలు -
కమలిపోకుండా - ఛత్రముపట్టెను - భక్తితో నా రాముడు -
ఎందుకు అలసిపోకుండా ||శ్రీ||
సరోజాలెన్నో తెచ్చేను - భక్తి అను దారముతో-
మాలగుచ్చి శ్రీరామునికి వేసేను ||శ్రీ||

95. వందనాలు శ్రీరామచంద్రునకు
నే చేయు వందనాలు - వేయి వందనాలు ||వం||
పట్టాభిరామునకు - పురాణ పురుషునకు -
సీతామనోహరునకు - శృంగారరామునకు నేచేయువందనాలు ||వం||
దశరథ తనయునకు - దయాసాగరునకు -
సరోజపూజితునకు - శ్రీరామచంద్రునకు
నే చేయు సాష్టాంగ వందనాలు - శతకోటి వందనాలు ||వం||

96 లేవయ్యా - లేచి రావేమయ్యా - నీ భక్తుని ఆదరించ ||లే||
తల్లడిల్లుచున్నాను తాళలేకున్నాను ||లే||
గుహుని మీదనేనా నీకు గురి - విభీషణుడు నిన్ను విడువగా
నాపై చిన్నచూపు చూడకు ||లే||
నీ పాదాలు కడగాలి - సరోజాలు చల్లాలి - ధన్యుడను కావాలి ||లే||

97. సీతమ్మ వచ్చునంట - మా ఇంటికి ఒక్కనాడు వచ్చునంట ||సీ||

వాకిలి అలకి ముగ్గులు వేసేను మామిడితోరణాలుకట్టి
స్వాగతమిచ్చేను ॥సీ॥
సీతమ్మ కాలిఅందెలు వినుదునంట -
ఒక్కనాడు పచ్చనిపాదాలపై వ్రాలుదునంట ॥సీ॥
స్వాగతము పాడేను - సంతోషముతో -
సౌభాగ్యము కోరేను - సరోజాక్షిని ॥సీ॥

98. రామరామ శ్రీరామ అని భజనలు చేయరే పాటలు పాడరే ॥రా॥
రామరామ సీతరామ అని కృపను కోరరే - కీర్తనలు పాడరే ॥రా॥
రామరామ హనుమంత -
రామ అని భక్తిని కోరరే స్మరణలు చేయరే ॥రా॥
రామరామ సరోజాక్షా - అని ముక్తిని కోరరే -
శుభమంగళం పాడరే ॥రా॥

99. ఎగిరి ఎగిరి నిన్నందుకోలేకున్నాను -
నీదరికి చేదుకోనన్ను శ్రీరామ ॥ఎ॥
నీపాదాలు భక్తితో పూజించాలి ॥నీ॥ఎ॥
నీపాదాలు కడిగి కళ్లద్ది పూజించాలి ॥నీ॥ఎ॥
సీతమ్మకు జడలల్లి పూలు ముడవాలి ॥నీ॥ఎ॥
తల్లిపాదాలు కడిగి కళ్లద్ది పూజించాలి ॥నీ॥ఎ॥
నాతపన తీర్చినీదరి చేర్చుకో - నాపాలిదైవమా ॥నీ॥ఎ॥

100. శ్రీరాముని చూచె సీతమ్మ -
వాయువేగమున పరుగెత్తె - తనమందిరమునకు ॥శ్రీ॥
కుంచెచేకొనె - మైథిలి - శృంగారరాముని బొమ్మగీచె
నీలమేఘునిగాదిద్దె కోదండపాణిగా రూపొందించె
వీరాధి వీరునిగా అలంకరించె - శాంతమూర్తిగా
భక్తపాలుగా ఇంకా ఎన్నో రూపాలుగా - తనమదిలో నిల్పెతల్లి ॥శ్రీ॥

చేతినిండా సరోజాలు చేకొని - పరుగుపరుగునపోయి
గౌరమ్మ పాదాల ఉంచె - తన ఆశ తీర్చమని ॥శ్రీ॥
సౌభాగ్యవతి సీతమ్మను భజించరే ॥శ్రీ॥

101 సీతమ్మ ఓయమ్మ నిన్ను చూచి -
శ్రీరాముడు ఏమనెనో చెప్పవమ్మా ॥సీ॥
నీకనుదోయి చూచి కమలాక్షి అనెనా - మీనాక్షిఅనెనా -
సరోజాక్షిఅనెనా - చెప్పవమ్మా ॥సీ॥
నీఅధరాలు చూచి అతిమధురమనెనా -
దానిమ్మపండనెనా - దొండపండనెనా చెప్పవమ్మా ॥సీ॥
నిన్ను కోమలాంగివనెనా - సుందరాంగివనెనా -
తన సీతమ్మవే అనెనా - చెప్పవమ్మా ॥సీ॥
నిన్ను మెచ్చేవేళ చెప్పవమ్మ తల్లీ - భక్తుల కాపాడి బ్రోవమని ॥సీ॥

102 పాదము శ్రీరాముని పవిత్రపాదము -
అహల్యపట్టి పూజించిన పాదము ॥పా॥
గుహరాజు పూజించి పవిత్రుడైన పాదము ॥పా॥
శబరమ్మ ముట్టి ముక్తి నొందిన పాదము ॥పా॥
విభీషణుడు విడువక శరణన్న పాదము ॥పా॥
హనుమంతుని హృదయములో దాగిన పాదమ ॥పా॥
సరోజాక్షుని పాదము సర్వజనులు పూజించు పవిత్రపాదము ॥పా॥

103 గంధము పూయరే - కౌసల్య తనయునకు
మంచిగంధము పూయరే ॥గం॥
చొక్కాతొడగరే చక్రవర్తికి పట్టుచొక్కాతొడగరే ॥గం॥
కిరీటముపెట్టరే - కోసలాధిపతికి కెంపుల కిరీటము పెట్టరే ॥గం॥
పాదకలు తొడగరే - భక్తపాలునకు -
సరోజపుష్పాల పాదుకలు తొడగరే ॥గం॥

104. ఓ శ్రీరామ జగదోద్ధారా జానకిరామ ||ఓ||
ఓ జానకి రామ దయామయా దాశరథీ ||ఓ||
ఓ దాశరథీ శిష్టపరిపాల పావనమూర్తి ||ఓ||
ఓ శబరిప్రియ భక్తపరిపాల పావనమూర్తి ||ఓ||
ఓ పావనమూర్తి సరోజపూజిత సర్వేశ్వర ||ఓ||

105. ఏమి భాగ్యము చేసెనో ఏమో -
కౌసల్యదేవి నిన్ను తనయునిగా పడయ
ఎంత భాగ్యము చేసెనో ఏమో - శ్రీరామ ||ఏ||
ఎంత పుణ్యము చేసెనయ్యా - నిన్ను లాలించి జోలపాడను
ఎంత భాగ్యము చేసెనోఏమో రామ శ్రీరామ ||ఏ||
భాగ్యమంతా - కౌసల్యకేనా - నాకు కొంత పంచవయ్యా
సరోజాల పూజచేసి - సంతసింతును కదా స్వామి
రామ శ్రీరామ రామ శ్రీరామ రామ శ్రీరామ ||ఏ||

106. మురళిగానము విన్న చెవులకు ఆనందమౌను ||ము||
ఆ మురళిలో శ్రీరామనామము విన్న చెప్పనౌనా ఆ ఆనందము ||ము||
కనకాబరమాలకన్న కనులకింపౌను ||క||
ఆమాల శ్రీరాముని ఉరముపై కనినచెప్పనౌనా ఆ ఆనందము ||ఆ||
పాయసము సేవించిన నాలుకకు ఎంతో తీపి ఔను ||పా||
ఆ పాయసము శ్రీరామునికి నైవేద్యమైన చెప్పనౌనా ఆ రుచి
సరోజపుష్పము కొలనులో చూచిన ఆనందమౌను ||స||
ఆ పుష్పము శ్రీరాముని పాదములలంకరించిన
ఆ దృశ్యము చెప్పనౌనా ||ఆ||

107. ఘల్లుఘల్లు మన గజ్జెలు కట్టి ఆడేనా నే పాడేనా
శ్రీరాముని పదముల పాడేనా ||ఘ||
చిరుతలు చేపట్టి భజనలు చేస్తూ నర్తన చేసేనా -

శ్రీరాముని పదముల పాడేనా ॥చి॥

స్వరరాగముతో కంఠమెత్తి సంకీర్తనలు పాడేనా -

సరోజాక్షుని పదములనే పాడేనా ॥ఘ॥

108. మేలైన మైథిలినాథా- మమ్మేల మేలుకోవయ్యా ॥మే॥

మేలైన మల్లెలు తెచ్చాను - నీపాదాలు కడిగి పూజించ ॥మే॥

మమ్మేల మంచిగా రా రామయ్యా రాఘవ రాజీవలోచన ॥మే॥

మేలైన సరోజాల మాలలతో - నిన్నలంకరించి మైమరచేను ॥మే॥

109. అభయహస్తుని స్మరించ - సంతోషమౌను -

పరమసంతోషమౌను ॥అ॥

ఆనందమాయెను అయోధ్యరాముని తలచి -

ఆనందమాయెను ॥ఆ॥

ఇంక నాకేమి కావాలి తారకమంత్రము లభించ నాకేమి కావాలి ॥ఇంక॥

ఈమంత్రమే నాపెన్నిధి. శాంతినొసగు నాపెన్నిధి నాపెన్నిధి ॥ఈ॥

ఉత్సవము చేసెను. సీతారాముల అలంకరించి -

ఉత్సవము చేసెను ॥ఉ।

ఊయలలూపేను. వింజామరలు వీచెను -

ఆనందముతో ఊయలలూపేను ॥ఊ॥

ఎదురేగి సాష్టాంగాలు చేసెను సర్వమర్పించి సాష్టాంగాలు చేసేను. ॥ఎ॥

ఏమారను సీతారముల భజన భక్తితో చేయ ఏమారను ॥ఏ॥

ఐశ్వర్యము కోరను - ఇంకేమి కోరను - నీసన్నిధే కోరేను ॥ఐ॥

అందలముపై కూర్చుండ చేసి సేవలు చేసేను -

పదసేవలు చేసేను ॥అం॥

అహో అహో అని తన్మయమొందేను -

సరోజాక్షుస్మరణతో తన్మయమొందేను ॥స॥

110. సీతమ్మ తల్లి స్నానమాచరించె - పన్నీటితో -
చెలికత్తెల నవ్వులాటలతో ॥సీ॥
బుగ్గలకు గంధము పూసిరి ఒకరు -
మరొకరు పునుగు జవ్వాజులు చల్లిరి అమ్మఘుమఘుమలాడ ॥బు॥
పట్టుచీర, రవిక తొడిగించిరి జడనిండ మల్లెలు ముడిచిరి
మేలైన నగలతో అలంకరించిరి - సీతమ్మ శోభిల్లగ ॥ప॥
సరోజపుష్పాల పాన్పుమర్చిరి - సీతమ్మను తోడుకొని పోయి
పవళింపు చేసిరి - శ్రీరామచంద్రుడు మెచ్చగ ॥స॥
సీతారాముల ఆనందం - మనకందరికి - దీవెనకాగ ॥సీ॥

111. మన్నించు, మన్నించు, మన్నించమని ,
ముప్పదివేలసార్లు మృదవుగా కోరాను.
దయలేదా నాపైన - నీకు దశరథతనయా ॥మ॥
సర్వమంగళ సర్వేశ్వర సరోజాక్షా సాకేతవాసా సూర్యవంశజ ॥వం॥
దయచూపునాపైన దండింపులు చాలు శ్రీరామజగదీశ ॥మ॥

112. కోరికలు నిన్నేమి కోరలేదేనేను -
కోపగించావేమి నాపైన కరుణాపయోనిధీ ॥కో॥
దయామయాదాశరధీ - కరుణామయా - కౌసల్యతనయా
అని నిన్ను కొనియాడెద ఇంకేమిచేతు ॥కో॥
కావరావయ్యా కరుణచూపయ్యా
నీవభయహస్తుడవని ఎంతో నమ్మాను కదయ్యాసరోజాక్షా ॥కో॥

113. రామరామ నీవారము మేమయ్యా -
మమ్ము పాలించేది నీవయ్యా ॥రా॥
రామరామ నిన్ను భక్తితో - కొలిచేదిమేమయ్యా -
భక్తపాలుడవు నీవయ్యా ॥రా॥
రామరామ నీకు దండావ పేట్టేది మేమయ్యా -

మాపైదయచూపది నీవయ్యా ॥రా॥

రామరామ నిన్ను కొనియాడేది మేమయ్యా -

మమ్ము కరుణించేది నీవయ్యా ॥రా॥

రామరామ నీకు సరోజాలర్పించేది మేమయ్యా -

మమ్ము సంరక్షించేది నీవయ్యా ॥రా॥

114. రామరామ జయజయరామ - జగదభిరామ - జానకిరామ ॥రా॥

రామరామ సీతారామ - శృంగారరామ శోభిల్లురామ ॥రా॥

రామరామ దయగలరామ దయాసింధూ దశరథరామ ॥రా॥

రామరామ సత్యసింధూ - సర్వపాలక సరోజాక్షా ॥రా॥

రామరామ సీతారామ - రామరామదయాసింధూ

రామరామ సత్యపాల - రామరామసరోజాక్షా ॥రా॥

115 పద్మాలపై పవళించె - పట్టాభిరాముడు -

వింజామరలు వీచె వైదేహి ॥ప॥

లాలిపాడిరి లలనలు - లావణ్య రాముడు -

చిరునవ్వుతో చూచె జాణుల చిద్విలాసుడు ॥ప॥

సరోజాక్షుని సేవించ - స్వర్గానందమౌను

సర్వమేలేసూర్యవంశుజునకు సాష్టాంగము ॥ప॥

116. వాకిట ముగ్గువేసితివైదేహి - రాముని లోనికి పిలువ ॥వా॥

లోనరంగుల ముగ్గు వేసితి -

మైథిలి నాథుని మంచిపీఠముపై కూర్చుండబెట్ట ॥లో॥

కూర్చుండబెట్టితి - కౌసల్యకొమరుని కోటిపూల పూజించ ॥కూ॥

పూజించితి - పట్టపురాణితో -

పట్టాభిరాముని సరోజపుష్పాలతో ॥పూ॥

117. ప్రొద్దుపొడిచెను - పావనరాముని -
మంచి పూలతోపూజింతును ॥ప్రొ॥
సూర్యుడు పైకివచ్చెను - శుద్ధమనస్సుతో -
సూర్యవంశుని పూజచేతును ॥ప్రొ॥
శ్రీరామజయరామ - జానకిరామ -
అనిభజనలు చేతును ॥ప్రొ॥
దినమంతాస్మరించి - సరోజాక్షునకు -
సాష్టాంగాలుచేతును - సంధ్యఆయెను. సంధ్యఆయెను ॥ప్రొ॥

118. శ్రీరామ శ్రీరామ సరోజాక్ష శ్రీరామ -
గుహరాజు శ్రీరాచంద్రుని
పడవలోదాటించెను అమితభక్తితో -
దాటించెను దాటించెను ॥శ్రీ॥
శ్రీరామచంద్రుడు భక్తికి మెచ్చి -
అభయ హస్తముతో దీవించెను ॥శ్రీ॥
శబరి శ్రీరామచంద్రుని - పాదాలు కడిగి భక్తితో
పండ్లు తినిపించెను తినిపించెను ॥శ్రీ॥
శ్రీరామచంద్రుడు భక్తికి మెచ్చి -
అభయహస్తముతో దీవించెను దీవించెను ॥శ్రీ॥
విభీషణుడు శ్రీరాముని చరణాలపట్టి భక్తితో
సేవలు చేసెను. వెలలేని సేవలు చేసెను. సేవలుచేసెను ॥
హనుమంతుడు సీతమ్మను -
కనుగొన్నవార్త భక్తితోచెప్పి ఆనందపరచెను.
అమితఆనందపరచెను ఆనందపరచెను ॥శ్రీ॥

119. రుచిగమఫలములెన్నో - ఆశతోకోసి ఉంచితి ॥రు॥
ఘుమఘుమలాడు పూలెన్నో - గంపనిండకోసి ఉంచితి ॥ఘు॥

గలగలగోదావరి నీళ్లన్నీ - కడవనిండా పట్టిఉంచితి ॥గ॥
సరోవరములోని సరోజాలను సంతోషముతోకోసి ఉంచితి ॥స॥
సీతారాములు వత్తురంట నేభక్తితో సేవింతునంట ॥సీ॥
ఇదేనా అశ ఇదే నా ధ్యేయము - ఇదే నా స్వర్గానందము ॥శ్రీ॥

120. రాముని చేరుదారేది - సీతారాముని కనుగొనుదారేది ॥రా।
రామరామ అన పలుకడాయె - సీతారామా అన ఉలకడాయె ॥రా॥
వీరాధివీరా అన పలుకడాయె -శృంగారరామా అన పలుకడాయె
భక్తపరిపాలుడా అన్ననూ పలుకడాయె ॥రా॥
నేనేమిచేతు సరోజాక్షా - నిన్ను కనుగొనుదారి నాకు తెలియకున్నదే॥రా॥

121. లాలయ్యా లాలి రామయ్యా లాలి లాలి ॥లా॥
ముద్దుమోమయ్య - ముసిముసి నవ్వులయ్య -
ఎల్లవేళల మమ్ము పాలించుమయ్యా ॥లా॥
గలగల నవ్వేటి కమలదళాక్షా -
ఎల్లవేళలమమ్ము కరుణించుమయ్యా ॥లా॥
సకలజనులు నిన్ను పూజింతురయ్యా -
సరోజాక్షా నీవే మా దైవమయ్యా ॥లా॥

122. రాముడయ్య రాముడు - భద్రాద్రి కొండమీద
భద్రముగా వెలసిన రాముడు ॥రా॥
పంచభక్ష్య పరమాన్నములకు - ఆశపడని రాముడు
అవ్వచేతి ఎంగిలిపండు చేకొన్నరాముడు ॥
భక్తేప్రధానమనుతత్వము బోధించిన రాముడు ॥
ఉడుతరాల్చిన ఇసుక తోటి వారధికట్టిన రాముడు ॥రా॥
పదివేల పుష్పములకు ఆశపడని రాముడు ॥రా॥
భక్తితో సరోజపుష్పమిచ్చిన దీవించు రాముడు ॥రా॥

123. సీతమ్మా మా అమ్మా - నామొరవినడాయె -
నీరాముడు -నేనేమి చేతునమ్మా - ॥సీ॥
దయామయి దశరధకోడలా - నీవైన చెప్పవమ్మా -
నామొరాలకించమని ॥సీ॥
కమలాక్షి కౌసల్య కోడలా -
కారుణ్యాల కరుణించినామొర - నీవైనవినవా ॥సీ॥
సర్వపాలకుడు - సరోజాక్షుడు - సదాసదానేపూజించు -
ఆభక్తపాలుడేతల్లి ॥సీ॥
నీవైనచెప్పమ్మ నామొరాలకించమని ॥సీ॥

124. సరోజకుసుమాల పాన్పుపైన - సరోజాక్షిచెంత చేరగ
సరోజపుష్పాలచెండుతో - ఇద్దరు ఆటలు ఆడగ
ఏమి ఆనందం అద్భుతలోక కల్యాణం ॥స॥
సరోజపుష్పాల ఊయలపైన సరోజాక్షుని కూర్చుంబెట్టి
నందనవనమున నీవు ఊయలలూపగ -
ఏమి ఆనందం అద్భుతలోక కల్యాణం ॥స॥
సరోజాక్షి నెమలితో ఆటలు ఆడగ
వెనుకనుంచి వచ్చి సరోజ కమలము తలలోముడవగ
ఏమి ఆనందం అద్భుతలోక కల్యాణం ॥స॥

125. రామ రామ రామ రఘురామ రామ ॥
రామ రామ రామ రామ జయరామ ॥రా॥
రామ రామ రామ రామ సీతారామ ॥రా॥
రామ రామ రామ రామ జానకిరామ ॥రా॥
రామ రామ రామ రామ దశరథరామ ॥రా॥
రామ రామ రామ రామ కౌసల్యరామ ॥రా॥
రామ రామ రామ రామ అహల్యరామ ॥రా॥

రామ రామ రామ రామ శబరిరామ ॥రా॥

రామ రామ రామ రామ సరోజరామ ॥రా॥

రామ రామ రామ రామ సర్వమంగళరామ ॥రా॥

126. ఊయల ఊపిరి జోలలు పాడి – కౌసల్యతనయునకు ॥ఊ॥

హారతి పట్టిరి, స్వాగతము పాడి, వీరాధివీరునకు ॥ప॥

ఉత్సవము జరిపిరి పల్లకిలో కూర్చుండబెట్టి – సీతారాములకు ॥ఉ॥

పదముల పట్టిరి, వీడక ముక్తికోరి – భక్తపాలునికి ॥ప॥

భక్తులంతా సరోజాక్షునికి – సేవలు చేసిరి – భజనలు చేసి

కీర్తించిరి తన్మయమొందిరి – సేవలతో పరవశమొదిరి ॥భ॥

127. స్వాగతము – సుస్వాగతము సీతారాములకు –

భక్తులంతా కూడి పాడు స్వాగతము ॥స్వా॥

సరోజ పుష్పాలమాలలు మగువలారా తేరండి.

సీతారాములకు స్వాగతము పాడండి ॥స్వా।

128. వెదకగా వెదకగా దొరకవైతివేనీవు –

శ్రీరామా నేనేమి చేతునయ్యా రఘురామ ॥వె॥

పరుగిడపరుగిడ దూరమౌతువేనీవు –

శ్రీరామ నేనేమి చేతునయ్యా రఘురామ ॥వె॥

మెట్లెక్కి మెట్లెక్కి ఇంకా పెరుగుతున్నవే మెట్లు –

శ్రీరామనేనేమి చేతునయ్యా రఘురామ ॥వె॥

దరిచేరి దరిచేరి నిన్ను పూజించ సరోజాలు తెచ్చాను –

శ్రీరామ నేనేమి చేతునయ్యా రఘురామ ॥వె॥

129. వాయువేగమున వారధి దాటే – వాయునందుడు ॥వా॥

సీతమ్మను చూచివచ్చే – సుగ్రీవునిబంటు ॥వా॥

అయోధ్యరామునకు చెప్పె – అంజనీసుతుడు ॥వా॥

కపివరుడు కౌసల్య తనయుని - కౌగిలిలో కరిగిపోయె ॥వా॥
సరోజాక్షుని సదాసదాస్మరించి - స్వర్గానందమొందెకదా కోతి ॥వా॥

130. రఘువీర - రణధీర - రావేమిటయ్యా -
ఎంత పిలిచినా - నీవు - రావేమిటయ్యా ॥ర॥
పూజించనిన్ను, బుట్టనిండా పూలెన్నో కోసి ఉంచాను,
నీపాదాలు - కళ్లద్ద కాచి ఉన్నాను ॥ర॥
పిలిచి పిలిచి - నిన్ను అలసిపోతున్నాను -
కాచి కాచి నీకై కరిగిపోతున్నాను ॥ర॥
సరోజాక్షా- శ్రీరామా - సీతాపతి - శ్రీరామ -
నీవుగాక నా మదిలో- మరియెవరు లేరయ్యా ॥ర॥

131. బలే బలే శ్రీ భద్రగిరివాసా -
కొండ పైకెక్కేవా కోటి పూల పూజిత ॥బ॥
మెట్లన్ని ఎక్కాను నీ దరిచేరాను -
నీతో చేరుమెట్టేదో తెలియకున్నదే రామ ॥బ॥
నీవే సర్వమని నమ్మాను - నీ పదములే నమ్మాను -
నీ పాదాలపై వ్రాలి ఆశపడి ఉన్నాను ॥బ॥
నా ఆశ తీర్చవయ్యా - అయోధ్యరామ -
సీతారామ నిన్ను - పూజింతు సరోజాల ॥బ॥

132. లాలి ఊపేరు స్వామికి - లాలి పాడేరు -
లాలమ్మ లాలి శ్రీరామ లాలి ॥లా॥
కౌసల్య తనయునకు - కోమలాంగులు లాలి -
దశరధ నందనునకు - నవవధువులులాలి ॥లా॥
పరమపావననుకు- భక్తులంతాలాలి-
సరోజాక్షునకు సర్వజనులు లాలి ॥లా॥

133. హారతీ మంగళహారతీ – శుభమంగళహారతీ ॥హా॥
సీతారాములకు – కైవల్యమొసగే – కరుణామయులకు ॥హా॥
జానకిరాములకు – జగమెల్లఏలే – జగదోద్ధారునకు ॥హా॥
భూపుత్రీ పతికి – భక్తుల పాలించు – భద్రాద్రిరామునకు ॥హా॥
సూర్యవంశజునకు – సర్వముకాపాడు – సరోజాక్షునకు ॥హా॥

134. కనకాంబర మాలల –కళకళలాడు – కల్యాణవేదికపై
కనకాంగి కూర్చుండి – సిగ్గులొలుకుచు ॥క॥
శ్రీరాముడువచ్చి, శివవిల్లు విరచి – సీతమ్మను చేపట్టి
ధర్మస్థాపనచేయ – శృంగార మొలకుచు ॥శ్రీ॥
సీతారాములు – సరోజమాలలు – మార్చిరి – స్వర్గానందమొందిరి
సర్వజనులు – సర్వమంగళం పాడిరి – దేవతలంతా ॥క॥

135. రావారామా – శబరిపై దయచూపిన – శ్రీరామా ॥రా॥
పూలుపండ్లుతెచ్చా – పుత్తడిబొమ్మ – సీతమ్మను – అలంకరించా ॥రా॥
సీతమ్మ చెంతను – నిన్ను కూర్చుండబెట్టి –
భజనలు చేసి పాటలు పాడాలి ॥రా॥
సరోజ పుష్పాలమాలలు కట్టాను – నేచేయు పూజలు స్వీకరించు ॥రా॥

136. రఘుపతి రాఘవ రాజారామ్ – పావనమూర్తి సీతారామ్ ॥ర॥
జానకివల్లభ జైజై రామ్ – జగదోద్ధారా జైజై రామ్ ॥ర॥
ధరణిజ వల్లభ జైజై రామ్ – జగన్మోహన జైజై రామ్ ॥ర॥
సర్వపాలక పాహిమాం – సరోజాక్షా పాహిమాం ॥ర॥

137. సీతమ్మదేవిని – సింగారించాలి, చెలులార తేరండీ –
సుగంధద్రవ్యాలు మంచిగంధము – పునుగు జవ్వాజులు –
పసుపు కుంకుమలు – సుగంధపూలు ॥సీ॥

మంచి సరిగతో - పట్టు వస్త్రములు -
వజ్రవైడూర్యాలు - వంకీలు - వడ్డాణము ||సీ||
ముత్యాలసరములు రత్నాలగాజులతో -
సరోజాక్షిని సింగారించాలి - శ్రీరాముడు మెచ్చగ ||సీ||

138. కాళ్లగజ్జెలు కట్టితి - నా రాముని పాటలతో -
నాట్యముచేసి సర్వము నా రాముని కర్పింప ||కా||
చిటికీలు చేపట్టితి - నా రాముని పొగడి - భజించి -
సర్వము - నా రాముని కర్పింప ||కా||
తంబుర చేబట్టితి - నా రాముని కీర్తించి - తన్మయముతో -
సరోజాక్షునికే నా సర్వమర్పించి - తరింప ||కా||

139. శ్రీరాముని చూచి - సీతమ్మ మోము - వెల్లివిరిసె -
వెన్నలలాగ - తన మదిలో కోర్కెతీర ||శ్రీ||
కోసె కోసె ఇంకా కోసె పూలని - శ్రీరాముని తలచుచు -
గౌరమ్మను పూజింప ||శ్రీ||
ఆమె మరి ఉప్పొంగిపోయె-
తనువెల్ల పులకరించె గౌరమ్మ పాదాలపై వ్రాలె ||శ్రీ||
సుగంధ మాలలు గౌరమ్మ కర్పించె -
పాదాలపైన - సరోజాలుంచి - మదిలో నిల్పుకొనె రాముని ||శ్రీ||

140. వెడలివచ్చె - శ్రీరాముడు - కౌరవులనుంచి - దిగ్విజయముగా ||వె||
కాంతను చెరవిడిపించె - దుష్ట రాక్షసుని సంహరించి ||వె||
ఆనందముతో తిరిగి వచ్చె - అయోధ్యకు శ్రీరాముడు -
ముగ్గురు తల్లుల - మురిపించె ||అ||
సరోజ పుష్పాల స్వాగతము పాడిరి -
సూర్యవంశజునికి - స్వర్గానందం పొంది - అయోధ్యలో ||అ||

141. రాముడయ్యా రాముడు బలేబలే రాముడు ॥రా॥
చిరునవ్వుతో కౌసల్య - ఒడిలో పవళించి -
గోరుముద్దలు తిన్నరాముడు ॥రా॥
వీరుడు వీరాధివీరుడు - విశ్వామిత్రుని యజ్ఞము కాపాడి
తాటకిని చంపిన రాముడు ॥రా॥
సీతమ్మ జడలో సరోజాలు ముడిచి -
స్వర్గానందంమిచ్చిన శృంగార రాముడు ॥రా॥
పాలుడు భక్తపరిపాలుడు - ఎందరో భక్తుల కభయమిచ్చి
ధర్మస్థాపన చేసిన పావనమూర్తి ॥రా॥

142. శ్రీరామ నీకేమి ఇష్టమయ్యా - చెప్పయ్యా ॥శ్రీ॥
మల్లెపూవులా సంపెంగలా - జాజులా - చామంతులా ॥శ్రీ॥
రంగురంగుల సుగంధ సుమాలెన్నో తెచ్చా - చెప్పవయ్యా ॥శ్రీ॥
పాలా పాయసమా - భక్ష్యాలా బూరెలా -
చెప్పవయ్యా - నాతోచెప్పు ॥శ్రీ॥
నా తపన తీర్చే సరోజాక్షా - నన్నాదుకో స్వామి ॥శ్రీ॥

143. చూడను పోవుదమా - శ్రీరాముని - వేడెదమా -
సీతారాముల పూజించను పోవుదమా ॥చూ॥
బుట్టలనిండి పండ్లు,పూలు - పల్లెములోన సుగంధ ద్రవ్యాలు
మనస్సునిండా భక్తి నిలుపుకొని పోదామా ॥చూ॥
హారతి పట్టి, సౌభాగ్యముతోడి భక్తితో పూజించను పోదామా ॥చూ॥
నా రాముని చూడను పోదామా - సరోజ పుష్పాలు చేకొని
సీతారాముల పూజించను పోదామా ॥చూ॥

144.రామయ్య మాఅయ్యను కొలిచేను -
శ్రీరాచంద్రుని పూజింతునేను ॥రా॥

సీతమ్మను అమ్మను సేవింతుననేను -
జానకీదేవిని జపియింతునేను ॥రా॥
సీతారాముల సేవించి - భజించి -
పూజింతునేను సరోజాల అర్పింతునేను ॥రా॥

145. రఘుపతి రాఘవ రాజారాం -
రఘువీర సుందర రాజారాం ॥
జానకివల్లభ రాజారాం జగదేకవీర రాజారాం ॥రా॥
భక్తపరిపాల రాజారాం - భక్తాగ్రేసర రాజారాం ॥ర॥
సత్యపాలకా రాజారాం సరోజ పూజిత రాజారాం
పావనరామా రాజారాం -పాపహరణ రాజారాం ॥ర॥

146. పూజించరే ఫలముల నొసగి - పూజించరే -
శ్రీరామచంద్ర ప్రభువును భక్తితో పూజించరే ॥పూ॥
కొలవరే కైవల్య మిమ్మని కొలవరే కోదండపాణిని
కరముల జోడించి - కొలవరే ॥పూ॥
సర్వమర్పించరే సంతోషముతో - సర్వమర్పించరే - సరోజాక్షునకు
సాష్టాంగము చేసి సర్వమర్పించరే ॥పూ॥

147. చిద్విలాసుని చూచి - తలవంచుకున్నది - సిగ్గులరాణి సీతమ్మ ॥చి॥
నా వడ్డాణము - నడుముపై -గిలిగింతలు పెట్టెనో
తలలోని పూలు వాసన చూచి కండ్లుమూయునో కొంటెరాముడుని॥చి॥
సరోజమాల ఉరముపైమెరయ - శృంగారరాముని తలచి
దేవతలకు మొక్కి - సౌభాగ్యముగా - దీవించమని ॥చి॥
రామరామ శ్రీరామ రామరామ -సీతారామ ॥రా॥

148. గజ్జలు ఘల్లుఘల్లుమనుచు బుజ్జిబంగారు భద్రాచలరాముడు వచ్చెను
భరత లక్ష్మణ శత్రుఘ్నులతో - బంతులాడుచు వచ్చెను

దోబూచులాడిరి దొంగాట లాడిరి -
తల్లికౌసల్య - ముద్దుల మురిపించిరి తల్లిని ॥గ॥
కౌసల్యకు ఈ ఆనంద సౌభాగ్యము - ఎట్లు దొరికెనుతల్లి -
పూజచేసె సరోజాక్షుని కృప - ఎట్లు కలిగెనో - తల్లీ -
నాకాదారి చూపమ్మా ॥గ॥

149. రామ శ్రీరామ ఓరామ - కావవేమి నన్ను - రఘురామ ॥రా॥
నేనేమి చేసితి - నిన్నే - నా సర్వస్వమని తలచితి -
నిన్ను నే వీడక - పట్టితి ॥రా॥
దయామయా కోదండపాణి - కాకాసురుని కాపాడిన -
కారుణ్యరామ ॥రా॥
నేనేమి చేతు నిన్నే పూజింతు - సరోజాల నీ నామమే -
సర్వవేళల - స్మరింతు ॥రా॥

150. రామరామ శ్రీరామ జయజయ శ్రీరామ
నేనేమి చేసితి శ్రీరామా - నన్ను పాలించవేమి శ్రీరామా ॥రా॥
నన్ను పరీక్షించకు శ్రీరామ - నేను తాళలేను శ్రీరామ ॥రా॥
నేలంధుడను శ్రీరామ - నీవు ఆనందప్రతిమవు శ్రీరామ ॥రా॥
నాలోని తెరతీయవయ్య శ్రీరామ -
నేను సరోజాలర్పింతు శ్రీరామ ॥రా॥

151. లాలి రామచంద్ర లాలి - దశరథతనయ లాలి -
కౌసల్యపుత్రలాలి -లాలి జోజోజోజోలాలి ॥లా॥
లాలి వీరాధివీర - లాలి వైదేహిప్రియ - లాలివిశ్వపాలక ॥లా॥
లాలి ధర్మ పాలక - లాలి దేవగణ పూజిత - లాలి దీనబంధు ॥లా॥
లాలి సత్యపాలక - లాలి సర్వజన పూజిత - లాలి సరోజాక్షా ॥లా॥

152. ఎంతో సిగ్గులొలికే-చిలకల కొలికమ్మ-శ్రీరామ నీ వయ్యారిమోము

చూచి ఎంతో మురిసిపోయెగా - అయోధ్య రాముడు ||ఎం||
ముసిముసి నవ్వులు నవ్వుకొనిరి -
కాబోవు దంపతులు ఎంతో ఆనందంతో
శృంగార శోభను - చూచి దేవగణము -
చల్లిరి సరోజ పుష్పాలు సీతారాములపై ||ఎం||

153. మంగళం కోసలేంద్రాయ - కౌసల్య తనయ
కోటిపూల పూజిత - మంగళం శతకోటి మంగళం ||మం||
మంగళం సత్య సంధాయ సీతాపతి -
సదా పూజిత మంగళం సదా మంగళం ||మం||
మంగళం నిత్యకల్యాణ నిర్మలాకారా -
నిత్యపూజిత మంగళం నిత్యమంగళం ||మం||
మంగళం భక్తపరిపాల పావనమూర్తి-
భక్తజన పూజిత మంగళం పూర్ణ మంగళం
సరోజాక్షా మంగళం సర్వవేళల మంగళం ||మం||

154. పట్టాను పట్టాను శ్రీరాముని పదములే -
పట్టాను గుహరాజువలె వీడక పట్టాను ||ప||
తినిపించితి పండ్లెన్నో - శబరివలె భక్తితో -
తినిపించితి శ్రీరామునికి ||ప||
భజించితి భజించితి - రామదాసువలె -
భక్తితో ఎల్లప్పుడు శ్రీరామచంద్రుని ||ప||
కీర్తించితి - కీర్తనలెన్నో - పరవశముతో శ్రీత్యాగరాజువలె -
సరోజాక్షుని స్మరిస్తూ ||ప||

155. సీతమ్మ మాయమ్మ - నీ పాదధూళి నేనైతే -
నీపాదాల వీడక పట్టివుందును మాయమ్మ ||సీ||
సీతమ్మ మాయమ్మ నీకాలిమెట్టె నేనైతే -

ఎప్పుడు నిన్ను వీడక ఉందువే తల్లి ||సీ||
సీతమ్మ మాయమ్మ నిన్ను పూజించు - సరోజపుష్పము
నేనై వుంటే నీపాదాల వీడకనే ఉందునోయమ్మ ||సీ||

156. రామ రామ రామ - శ్రీరామ అని అనరే -
శ్రీరాముని భజనలు చేయరే ||రా||
రామ రామ సీతారామ అని అనరే -
శ్రీరాముని భజనలు చేయరే ||రా||
రామ రామ అహల్య పూజిత అని అనరే -
శ్రీరాముని భజనలు చేయరే ||రా||
రామ రామ శబరిప్రియ అని అనరే -
శ్రీరాముని భజనలు చేయరే ||రా||
రామ రామ హనుమత్సేవిత అని అనరే -
శ్రీరాముని భజనలు చేయరే ||రా||
రామ రామ సరోజపూజిత అనరే -
శ్రీరాముని భజనలు చేయరే ||రా||

157. అమ్మ అమ్మ అమ్మ మమ్మాదుకోవమ్మా సీతమ్మ ||అ||
అందాలరాణి - అయోధ్యరాణి - జాగుచేయకు - మాజానకిదేవి ||అ||
పూలపల్లకి కట్టి - పూలపాన్పుపై - నిన్నుకూర్చుండ బెట్టెను ||అ||
సుందరాంగి సరోజాక్షిసదా - సంరక్షించుమా సీతమ్మ తల్లి ||అ||

158. రాముడు పవళించె - లక్ష్మణస్వామి అమర్చిన పూలపాన్పుపై
పర్ణశాలలో మురిసెపు నవ్వుతో ||రా||
సీతమ్మ పవళింపుపాడె - కోకిలమ్మలు కుహూకుహూ అంటూ
తోట లాలిపాటలు పాడగా ||రా||
లక్ష్మణస్వామి -వింజామరలు వీచే - నెమలులు నాట్యమాడుమా
చల్లని వింజామరలు వీచగా ||రా||

ప్రకృతి అంతా – కిలకిలలాడె – సీతారామ లక్ష్మణులు
సౌభాగ్య శోభకు – సరోజాలు రాలె పైనుంచి ॥రా॥

159. శ్రీరామ జయరామ నమో నమో –
శృంగార గుణధామ నమో నమో ॥శ్రీ॥
కౌసల్య తనయ నమో నమో – కారుణ్య పాలన నమో నమో ॥శ్రీ॥
దశరథ నందన నమో నమో – దయాసింధూ నమో నమో ॥శ్రీ॥
సీతామనోహర నమో నమో – శ్రితజన పాల నమో నమో ॥శ్రీ॥
భద్రాద్రివాస నమో నమో – భక్తపరిపాల నమో నమో ॥శ్రీ॥
సర్వమంగళరామ నమో నమో – సరోజ పూజిత నమో నమో ॥శ్రీ॥

160. శ్రీరామ నామము స్మరించండి – స్వర్గానందము పొందండి ॥శ్రీ॥
శ్రీరామ నామము స్మరించండి – బ్రహ్మానందము పొందండి ॥శ్రీ॥
శ్రీరామ నామము పలకండి – పరమానందము పొందండి ॥శ్రీ॥
శ్రీరామనామమే తలవండి – తన్మయత్వము పొందండి ॥శ్రీ॥
సదా సదా స్మరించండి – సరోజాక్షుని దీవెన పొందండి ॥శ్రీ॥

161. జగన్మోహనా – జానకిరామ – జాగేల నన్నేల జగదోద్ధారా ॥జ॥
నీవు ఏలకున్న మరిదారి లేదయ్యా –
కరుణించి నన్నేలు కమలదళాక్షా ॥జ॥
ధరణిజ పతి – ధర్మపాల – దశరథ తనయ – దేశోద్ధారకా ॥జ॥
నీదీవెనలేనాకు – దారికదయ్యా – సదాసంరక్షించు – సరోజాక్షా ॥జ॥

162. భజనలు చేయవే ఓనమసా –
శ్రీరాముని భజించవే ఓమనసా ॥భ॥
భజించి భజించి భక్తిని పొందచీవే ఓమనసా ॥భ॥
భద్రాదీశుని భజించవే ఓ మనసా –
భజనలో ఉన్నది భక్తి తెలుసుకో ఓ మనసా ॥భ॥
భక్తితో సరోజాక్షుని – భజించవే ఓ మనసా ॥భ॥

163. కుందనపు బొమ్మ - కౌసల్య కోడలా -
నా కుంకుమ పూజలందుకో - కమల దళాక్షీ ॥కుం॥
పుత్తడి బొమ్మ - పట్టపురాణి -
నాపసుపు పూజలందుకో భూపుత్రీ ॥కు॥
చందనపు బొమ్మ - చంద్రవదన -
నా చందన తాంబూల మందుకో జలజాక్షీ ॥కుం॥
బంగారు బొమ్మ - భద్రాదీశపత్నీ -
పంచభక్ష్యాలందుకో పరమపావనీ ॥కుం॥
సర్వమంగళరాణి - సరోజాక్షీ -
నాసర్వస్వమందుకో సీతమ్మతల్లీ ॥కుం॥

164. సీతమ్మ ఒడిలోని శ్రీరామ బిగువేల నీకయ్య నన్నేలను ॥సీ॥
వయ్యారి నడకల వైదేహిని చూచి -
మురిసేవు - నన్నేల - మరిచేవు- శ్రీరామ ॥సీ॥
సీతారామ జానకిరామ - వైదేహి ప్రియ -
నన్ను మరువకయ్యా - నాపాలి దైవమా ॥సీ॥
సీతమ్మ ఒడిలో సేదతీర్చుకొని -
సావధానముగా నన్నేలు సరోజాక్షా ॥సీ॥

165. జగదోద్ధారుడు - జాజిపూలపాన్పు పై -
జోగున్నాడు, జోకొట్టరే జాణల్లారా ॥జ॥
జోజోజోజో జానకీ వల్లభ - జగమేలు స్వామి చల్లగా నిద్రపో ॥జ॥
సరోజాల పాన్పుపై - సొగసుగా పవలించినాడు - సూర్యవంశరాజా ॥జ॥
సుందరాంగనలారా - సరిగమలు -సప్తస్వరాల పాడి -
నిద్రపుచ్చరే -సుందరాంగుని ॥జ॥

166. జయమంగళం - నిత్యశుభమంగళం ॥జ॥

సీతమ్మను చేపట్టి పృథ్వినేలిన శ్రీరామచంద్రునకు ॥జ॥
దుష్టుల శిక్షించి -శిష్టుల రక్షించిన శ్రీరామచంద్రునకు ॥జ॥
చిన్నది ఉడుతను-నిమిరి-కైవల్యమిచ్చిన-శ్రీరామచంద్రునకు ॥జ॥
సరోజ పుష్పాలందుకొని-నామొరాలించు-శ్రీరామచంద్రునకు ॥జ॥

167. ఎర్రని పట్టుచీరను కట్టె- పచ్చటి సరిగె రవికను తొడిగి
కుంకుమ శోభితురాలు - సీతమ్మ తల్లి -వయ్యారముగా వచ్చెనుగా
శ్రీరాముని మెడలోని హారము వేయను -
వచ్చెనుగా సిగ్గు లొలుకుచు వచ్చెనుగా ॥ఎ॥
పట్టుపీతాంబరములు చక్కగ కట్టి -శివవిల్లు విరచిన ఆనందముతో
ఠీవిఠీవిగా - శ్రీరామచంద్రుడు వచ్చెనుగా - సరోజాల మాల
సీతమ్మ మెడలో వేయను వచ్చెనుగా-
నగునగువు మోముతో వచ్చెనుగా ॥ఎ॥
రారండి భక్తులారా రారండి - సీతారామ కల్యాణశోభను చూడను
రారండి తండోపతండములుగా రారండి ॥ఎ॥

168. రామచంద్రాప్రభో - శ్రీరామచంద్రప్రభో -
నన్నేలరావేమి - రామచంద్రప్రభో ॥రా॥
సీతమ్మతోచెప్పా - అంజనీసుతునితో చెప్పా -
నీతో ఎంతో చెప్పా నా మన మొరని వినమని ॥రా॥
నీవేలకున్న దిక్కెవ్వరు నాకు -
నీవు దయామయుడవని నేనమ్మినా - కదయ్యా ॥రా॥
మల్లెపూలు తెచ్చా - మందారాలు తెచ్చా - సరోజాలు తెచ్చా
సంపెంగలు తెచ్చా - నాకోరిక తీర నిన్ను పూజించ ॥రా॥

169. నేరాతినైన - శ్రీరామ - నీపాదాల - తాకుదువా - శ్రీరామ ॥నే
నీవు పాదాల తాకిన - శ్రీరామ -
నే అహల్యనౌదు కదా - శ్రీరామ ॥నే॥

నేనహల్యనైన - శ్రీరామ - నీ భక్తులతో -
చేరుదుకదా - శ్రీరామ ॥నే॥
శ్రీరామ శ్రీరామ శ్రీరామ జగదోద్ధార - శ్రీరామయ్య ॥నే॥
నే రుచిగల ఫలాలిచ్చిన - శ్రీరామ నీవు- చిరునవ్వు -
నవ్వుదువా శ్రీరామ ॥నే॥
నీవు చిరునవ్వు నవ్విన - శ్రీరామ - నేశబరినౌదునే -శ్రీరామ ॥నే॥
నే శబరినైన - శ్రీరామ - నీభక్తులలో ఒకరినౌదుకదా శ్రీరామ ॥నే॥
శ్రీరామ శ్రీరామ శ్రీరామ సరోజాక్ష శ్రీరామయ్య ॥నే॥

170. ఏనుగు మీద అంబారి కట్టి పూలతో అలంకరించి -
సీతారాముల కూర్చుండబెట్టి
మెరవణి చేదామా - మేళతాళముల - మెరవణి చేదామా ॥ఏ॥
శ్రీరాముని తొడమీద సీతమ్మ కూర్చుండ
సోదర భరతుడు ఛత్రము పట్టగ
లక్ష్మణశత్రుఘ్నులు వింజామరలు వీచగ - అంజనీసుతుడు
రాముని పాదాలు పట్టగ - శోభను చూచి తన్మయ మొందెను ॥ఏ॥
భజనలు పాటలు నర్తన తాళాలు ఆశతీరగ తన్మయమొందెను ॥ఏ॥
వెలుగు వెదజల్లు పాదాలతో సీతారాములు తళతళలాడగ
ఆశోభను చూచి ఆనందమొందెను ॥ఏ॥
సరోజాక్షులు సర్వమంగళకరులు
కాంతులు మెరయుచుమెరయుచు రాగా
ఏమి ఆనందం ఎంత ఆనందం ॥ఏ॥

171. మంగళకరునకు మంగళం పట్టరే
మైథిలి నాథునకు మంగళం పాడరే ॥మం॥
పాడరే జయమంగళం - నిత్య శుభమంగళం పాడరే ॥మం॥
జానకి రామునకు జయమంగళం పాడరే ॥మం॥

జగన్నాథునకు – జయమంగళం పాడరే ॥మం॥
సరోజాక్షునకు సర్వమంగళం పాడరే –
సీతాపతికి సదామంగళం పాడరే ॥మం॥

172. మామిడి చెట్టు చూచితి – పండొకటి కోసితి –
నా రామునికియ్య – ఆశాయెనాకు ॥మా॥
రాత్రంత కూర్చుంటి – పగలంతా కూర్చుంటి –
కనపడడాయె రాముడు – కనపడడాయె ॥మా॥
నే వాడిపోతి – నాపండువాడిపోయె రాడాయె –
నా రాముడు – ఎంతకూ రాడాయె ॥మా॥
సూర్యోదయమాయె – సూర్యస్తమాయెనే నచటనే –
కూర్చుంటి సరోజాక్షునికై తపించి తపించి – నా ఆశతీరే వరకు ॥మా॥

173. కల కంటి – కల కంటి నా రాముని నే కలలో కంటి ॥క॥
కమలదలాక్షుని – కిలకిల నవ్వుల –
కౌసల్య తనయుని నే కలలోకంటి ॥క॥
వీరాధివీరుని – వాలి సంహారుని –
విభీషణప్రియుని – నే కలలో కంటి ॥క॥
ధర్మ సంస్థాపకుని – దశకంఠు దును మార్చిన –
దయామయునినే కలలోకంటి
సరోజాక్షుని – సీతాపతిని – సత్యపాలుని – నేకలలో కంటి ॥క॥
రామరామ శ్రీరామ నా ఆనందమే – నీ నామ స్మరణ ॥క॥

174. కనుగొంటినయ్యా – శ్రీరామా – నీవే నా పాలి దైవమని ॥క॥
శరణాగతినైతి – నీ చరణాలే – సర్వమని గట్టిగ పట్టితి ॥క॥
శ్రీరామ శ్రీరామ జానకిరామా జగదోద్ధారా –
అను నీ స్మరణ నా మదిలో నిల్పితి ॥క॥
సరోజాల పూజించితి – సదా నీ స్మరణే – నా సర్వమని తలంచితి ॥క॥

175. రారండి శ్రీరామచంద్రు భక్తితో భజించి -
పూజింతము రారండి రారండి ||రా||
అయోధ్యరాముని - ఆదివారమున అమితానందముతో భజించి ||రా||
సరోజాక్షుని - సోమవారమున - సాష్టాంగాలు చేసి భజించి ||రా||
మైథిలినాథుని మంగళవారమున మహిమ తెలుసుకొని భజించి ||రా||
భక్తాగ్రేసురుని బుధవారమున - బుట్టనిండ పూలుతెచ్చి - భజించి||రా||
గుహరాజప్రియుని గురువారమున గుణములు పాడుతూ భజించ ||రా||
శృంగార రాముని శుక్రవారమున శుద్ధ మనస్సుతో భజించి ||రా||
శాంతమూర్తిని శనివారమునాడు శతకోటి నామాల భజించి ||రా||

176. కనకాంబరాల పూజించి కౌసల్య తనయునికి
కరములు జోడించ కల్గు కరుణాకటాక్షము ||క||
సరోజాల పూజించి సార్వభౌముని సదా
సాష్టాంగాలు చేయ కల్గు స్వర్గానందము ||క||
పొగడ పూల పూజించి - పావనమూర్తిని
పాదాలు పట్టగ ప్రాప్తించు పరమానందము ||క||
రామరామ శ్రీరామ నీవే మాకు రఘురామా
అన ఎల్లవేళల మమ్ము రక్షించు ||రా||

177. హారతి మంగళహారతి శ్రీరామచంద్రునకు కర్పూరహారతి ||హా||
హారతి మంగళహారతి శుభమంగళకరునకు కర్పూరహారతి ||హా||
హారతి మంగళహారతి నిత్యపూజితుడు
సరోజాక్షునకు కర్పూరహారతి ||హా||
హారతి మంగళహారతి నీ నామ రూపములకు నిత్యకర్పూరహారతి ||హా||

178. నీలమేఘుడు ముక్కున బులాకి - నడుమున గజ్జెలు -
ముఖమున దివ్యతేజము
ధగధగమెరయు - గునగునలాడుచు -

వచ్చె తల్లి ఒడిలో - పరుండ ॥నీ॥
శృంగారరాముడు - సుగంధద్రవ్యములు - ఘుమఘుమలాడగ
సరోజపుష్పముచేకొని - ఠీవిగావచ్చె - సీతమ్మ తలలో ముడవను ॥నీ॥
భక్తపాలుడు - అభయహస్తుడై - శాంతమూర్తిగా -
శబరిగుడిసెకు వచ్చె
తృప్తిగాతీయని పండ్లుతిని - అవ్వను ఆశీర్వదించ ॥నీ॥
రామ రామ శ్రీరామ రఘుకులనందన శ్రీరామ -
రామరామ శ్రీరామ - శృంగారరామ శ్రీరామ
రామరామ శ్రీరామ భక్తపాలక శ్రీరామ శ్రీరామ -
శ్రీరామ శ్రీరామ జయరామ జయరామ ॥

179. నాకేమి తెలుసు శ్రీరామ - నీ మహిమ - నిన్ను స్మరింతునేకాని ॥నా॥
నిన్ను పుష్పాల పూజించిన - పుణ్యము దొరుకునంటారు
నీపాదాలు పూజించిన - ధన్యులగుదురంటారు ॥నా॥
నిన్ను నే నమ్మాను - నీ స్మరణే చాలనుకున్నాను
నీవు తప్ప నాకింకెవరూ లేదనుకున్నాను ॥నా॥
నీకు సరోజాలర్పించిన - సంతోషపడుదువంటారు
నీకు సర్వమర్పించిన - స్వర్గానందమంటారు ॥నా॥

180. బిరాన నన్ను బ్రోవనీకు బిగువెందుకు శ్రీరామ ఓరామ ॥బి॥
నీ పాదాలు పట్టాను - బిర బిర నన్ను బ్రోవమని శ్రీరామ ఓరామ ॥
నా పిలుపు వినపడదా నీకు నన్ను బ్రోవ రావేమి శ్రీరామ ఓరామ ॥బి॥
సరోజాలు వాడుతున్నవి-నీకై సదా తెచ్చుంచాను శ్రీరామ ఓరామ ॥బి॥

181. శ్రీరామ జయరామ నమస్కారము -
రణదీర రఘువీర శాంతమూర్తి నమస్కారము దాశరధీ ॥శ్రీ॥
సత్యపాలనమస్కారము - కోదండపాణి - దయాసింధూ
జానకిరామ సరోజాక్షా - నమస్కారము ధర్మప్రభూ ॥శ్రీ॥

భక్తపాల పరమ పురుష నమస్కారము - కరుణానిధి ||శ్రీ||
పావనరామ గుణాభిరామ - నమస్కారము వీరవర్య ||శ్రీ||
విశ్వరూప కమలదళాక్ష నమస్కారము మంగళాకార ||శ్రీ||
రామరామ జయరామ శ్రీరామ జయజయరామ ||శ్రీ||

182. పండుగాయెను - శ్రీరామజన్మ -పండుగాయెను ||పం||
చైత్రశుద్ధ నవమి వచ్చెను శ్రీరామజన్మ - పండుగాయెను ||పం||
రామ భరత లక్ష్మణ -శత్రుఘ్నుల జన్మ ఆయెను -
లాలిపాడ పండుగాయె ||పం||
పుడమి అంతా ఉప్పొంగిపోయెను -
పుణ్యపురుషుల జన్మదినోత్సవ పండుగాయెను ||పం||
భక్తిప్రేమలతో గొలుసులమర్చి - సరోజ కుసుమాల ఊయలకట్టె
లలనలందరూ జోలపాడరే - జోజోజోజో శ్రీరామ
జోలలపాప శ్రీరామా అని జోలపాడరే ||పం||

183. కావుకావుమన్న కాకాసురుని కరుణతో కాచావు భక్తపాలా
కరుణను నేపొగడగలనా - శ్రీరామా ఓరామా -నేస్తుతించగలనా. ||కా||
నీవారధిపై ఇసుక చల్లన ఉడుతపై కరణ చూపావు
భక్త పరిపాల - నీకరుణను - నేపొగడగలనా -
శ్రీరామా ఓరామా నే - స్తుతించగలనా ||కా||
ఎంగిలి పండ్లు నీకొసగ అమిత అనందపడి -
అవ్వపై కరుణ చూపావు
భక్తపరిపాల - నీ కరుణను నే వీడగలనా -
శ్రీరామా శ్రీరామా - నే స్తుతించగలనా ||కా||
నేనొసగు నొక్క సరోజ పుష్పము - స్వీకరించి నన్ను కనికరించు
కరుణామయ నీ పాదాలు పట్టు విడువనయ్యా శ్రీరామా
శ్రీరామా నే విడువగలనా నీ పాదాలు ||కా||

184. సీతమ్మ మా అమ్మ శృంగారపు బొమ్మ -
శ్రీరామ పత్ని భూదేవి పుత్రి ॥సీ॥
సరోజాలు తేవాలి - అమ్మ సింగారించాలి -
శ్రీరాముడు మెచ్చాలి -మమ్ము దీవించాలి ॥సీ॥
పట్టుచీర కట్టించాలి - పదములు కడగాలి -
పుష్పాల పూజించి కళ్లద్ది కరుణ కోరాల ॥సీ॥
మా అమ్మ సీతమ్మ మహా మంచి తల్లి -
మమ్మెప్పుడు చల్లగా కాచేటి కల్పవల్లీ ॥సీ॥

185. మేలుకో శ్రీరామ మేలుకోవయ్యా -
మంచిగా మమ్మేల మేలుకోవయ్యా ॥మే॥
తెల్లవారగ వచ్చె తొలికోడికూసె -
తలుపుల వద్దనే దర్శనమునకై తల్లడిల్లుతున్నారు ॥మే॥
పాటలు పాడేరు పావన రామా పట్టాభిరామా అని
మా పాపాలు పొగొట్ట మా ప్రార్థన అందుకో ॥మే॥
దిగి రావయ్యా - దివ్యతేజా -
దినదినము నిన్ను ధ్యానించి పూజించి దండాలు పెట్టేరు ॥మే॥
సరోజాక్షా - సుందరాంగా - సుందరాంగి నిన్ను -
విడువను లేవయ్యా - సంరక్షించు ॥మే॥

186. రాముడమ్మ రాముడు - మమ్మేలు వాడు రాముడు ॥రా॥
సూర్యవంశరాజు రాముడు - దశరథ తనయుడు రాముడు
కౌసల్య ముద్దురాముడు - సీతమ్మ మదిలోని రాముడు
తాటికిని చంపినాడు రాముడు - అహల్యను గాచినాడు రాముడు
సీతమ్మను చూచినాడు రాముడు - శివవిల్లు విరిచినాడు రాముడు ॥రా॥
సరోజమాల చేపట్టాడు రాముడు-
సీతమ్మను పెండ్లాడాడు రాముడు ॥రా॥

అయోధ్య వెళ్లినాడు రాముడు – అడవి పాలైనాడు రాముడు
సీతతో పంచవటి చేరాడు రాముడు –
సీతమ్మను పోగొట్టుకున్నాడు రాముడు ॥
కిష్కింధ చేరాడు రాముడు – సుగ్రీవు పొందు కోరాడు రాముడు
హనుమంతుని పంపాడు రాముడు – సీతను కనుగొన్నాడు రాముడు
రావణుని చంపాడు రాముడు – సీతను తెచ్చాడు రాముడు
ఆజనేయుని ఆలింగనము చేశాడు రాముడు
భక్తపాలుడు – మా శ్రీరాముడు ॥రా॥

187. రామ సీతారామ – సీతాసీతారామ ॥
జయరామ జయరామ జయజయరామ
పావనరామ పావనరామ పట్టాభిరామ –
జానికిరామ జానకిరామ జగదోద్ధార ॥రా॥
సరోజాక్షా – సరోజాక్షా – సత్యపాల –
ఇదే నా నమస్కారము నీరజాక్షా
మల్లె పూలెన్నో తెచ్చి – మహీపాలా నిన్ను –
కొలువ కాచున్నాను రావేమి రామ ॥రా॥
కనకాంబరాలెన్నో తెచ్చి మాలకట్టి – వేచి ఉన్నాను రావేమి రామా
సంపెగలెన్నో తెచ్చి సరోజాక్షా –
వేచియున్నాను పూజించ రావేమి రామా ॥రా॥
జాజులెన్నో తెచ్చి జగన్నాథా వేచి ఉన్నాను
నిన్ను పూజించ రావేమి రామా
నీ కొరకు వేచి వెర్రి పట్టక మునుపే –
కరుణ చూపు నాపైన శ్రీరామచంద్రా ॥రా॥

188. జైజైజైజై జయరామ జైజైజైజై జానకిరామ ||జై||
అతివేగముగ వెడల - వాయునందనుడు - సీతను వెదక ||జై||
అశోకవనమున చూచె సీతమ్మను - రాక్షస వనితల నడుమ ||జై||
అతిగా దుఃఖించె - సీతమ్మ శోకదశను చూచి ||జై||
జైజైజైజై శ్రీరామ - జైజైజైజై - జానకిరామ అనుచు
సీతమ్మ పాదాలపై వ్రాలె ||జై||
నీ పతి దశకంఠుని చంపునమ్మా ||జై||
నా మాటల నమ్మ తల్లీ- అని సీతమ్మ పాదాల -
సరోజ పుష్పముంచె ||జై||

189. రుచిగల ఫలాల ఆరగించ - శబరమ్మ వద్దకు వెళ్లావేరామా
నా సరోజ పుష్పము స్వీకరించవా ||రు||
నీకై కాచున్న గుహరాజు ఆతిథ్యము -
అయోధ్యకు వస్తూ స్వీకరించావే రామ ||రా||
ఎందరో భక్తుల సేవలు అందుకొని - ఆదరించారే శ్రీరామచంద్రా
ఈ దాసురాలి సరోజ పుష్పము - స్వీకరించవాస్వామి ||రు||

190. వినరండమ్మా వినరండి - సీతమ్మ శోకకథను వినరండి ||
సుకుమారి సీత కథను వినరండి ||వి||
దేహి భిక్షాందేహి అని మారు దశకంఠుడు భిక్షకోరె ||వి||
లక్ష్మణరేఖను దాటి - దయగల సీతమ్మ భిక్షవేసె ||వి||
అదేకారణమాయె - సీతమ్మ కష్టాలకు - వేదనతో తల్లి
చెట్లను, పుట్టలను, నెమళ్లను -
కోకిలలను శ్రీరామునితో చెప్పమని ||వి||
జటాయువుతో వేడుకొనె- కిష్కింధలో నగలు విసిరె
చేరె అశోకవనము సరోజాక్షి శోకముతో ||వి||

191. ఓరకంట చూసెనేమి సీతమ్మ -
మా రామునికి దృష్టి తగులునే ఓయమ్మ ॥ఓ॥
సిగ్గులొలికించవే సీతమ్మ -
శ్రీరాముడు పరవశమొందునే ఓయమ్మ ॥ఓ॥
గౌరమ్మను పూజ చేయవే సీతమ్మ -
నీ నోము ఫలించునులే ఓయమ్మ ॥ఓ॥
శ్రీరాముడు శివవిల్లు విరుచునే సీతమ్మ -
సరోజ పుష్పాల మాల చేకొనవే ఓయమ్మ ॥ఓ॥
దేవతలు ఆశీర్వదింతురులే సీతమ్మ-
లోక కల్యాణ మగునులే ఓయమ్మ ॥ఓ॥
శ్రీరామ సీతమ్మ కల్యాణం - అందరికి అనంద కల్యాణం ॥ఓ॥

192. ఎప్పుడు కృపకల్గునో శ్రీరామ - మామీద నీకెప్పుడు కృపకల్గునో ॥ఎ॥
దోషములెంచని - దయామయుడవు -
ధర్మప్రభుడవు - దశరధ తనయుడవు ॥ఎ॥
సర్వము తెలిసిన సర్వేశ్వరుడవు -
సంకటము తీర్చేటి సరోజాక్షుడవు ॥ఎ॥
రాముని తలవరే తల్లుల్లారా - శ్రీరాముని కొలవరే చెల్లెల్లారా ॥రా॥
అమ్మల్లార - పూలను కోయరే -
తల్లుల్లారా, సుగంధ పూలను కోయరే చెల్లెల్లారా ॥ఎ॥
పండ్లను తేరే తల్లుల్లారా - ఆరగింపు చేయరే చెల్లెల్లారా ॥ఎ॥
పూజలు చేయరే తల్లుల్లారా -
సీతారాముల పూజలు చేయరే చెల్లెల్లారా ॥ఎ॥
హారతి పట్టరే తల్లుల్లారా -
సరోజాక్షులకు మంగళ హారతి పట్టరే చెల్లెల్లారా ॥ఎ॥

పండ్లను తేరే తల్లుల్లారా – ఆరగింపు చేయరే చెల్లెల్లారా ॥ఎ॥
హారతి పట్టరే తల్లుల్లారా –
సరోజాక్షులకు మంగళ హారతి పట్టరే చెల్లెల్లారా ॥ఎ॥

193. రామరామ సీతారామ – చిటికలు వేసి చిందులు త్రొక్కి –
భజనలు చేసేను – పట్టాభిరామ ॥రా॥
రామరామ సీతారామ – తన్మయత తోటి – తపనల తోటి –
పాటలు పాడేను – తాపస రక్షక ॥రా॥
రామ రామ సీతారామ స్మరించి స్మరించి –
సాష్టాంగాలు చేసి సర్వమర్పింతు సరోజాక్షా ॥రా॥
రామరామ సీతారామ పదములు పాడి –
పాటలు పాడి పరవశింతును పావనమూర్తి ॥రా॥
రామరామ సీతారామ ఒళ్లు తెలియక నిన్ను
కీర్తించేను కరుణామూర్తి ॥రా॥

194. సత్యపాలుడవని సూర్యవంశమునకు – కీర్తితెచ్చిన
సరోజాక్షా మంగళం – నీకు నిత్య శుభమంగళం ॥స॥
కోదండంబు పట్టి – కోటిఋషుల కాపాడిన కారుణ్యరామా
మంగళం – నిత్యశుభమంగళం ॥స॥
నీపాదధూళి సర్వమని నిల్పుకొన్న అంజనీసుతునకు
ఆలింగనమిచ్చిన పావనరామ – మంగళం – నీకు నిత్యశుభమంగళం ॥
విజయము సాధించి పుష్పక విమానమున – మరలివచ్చిన
వీరాధివీరా శ్రీరామ – మంగళం నీకు నిత్య శుభమంగళం ॥స॥

195. పవళించ పావనమూర్తి భూపుత్రి పాదాలు ఒత్తగ ॥ప॥
రాగతాళ భావాలు – మేళవించి సీతమ్మ –

చెలికత్తెలు నాట్యమాడిరి స్వామిని ఆనందపరచ ॥ప॥
ఇంకొందరు వింజామరులు వీచి - స్వామికి వీనులవిందుగ -
జోలలు పాడిరి స్వామికి సుఖ నిద్ర కలుగ ॥ప॥
శ్రీరామ చంద్రుడు చక్కని నిద్రపోయె -
భక్తుల సేవలు తలచుచూ సరోజ పుష్పాల ఘుమఘుమలతో ॥ప॥

196. ఓయమ్మా సీతమ్మ శ్రీరాముడు.
నన్ను మరచాడమ్మా నీవైన చెప్పమ్మా ॥ఓ॥
నామొరాలించమని చెప్పమ్మా - నీకు జడలల్లి పూలుముడిచి
ముఖానపసుపుపూసి పెద్ద బొట్టుపెట్టి - అలంకరింతునోయమ్మ ॥ఓ॥
నీకు పట్టు చీరకట్టి - నడుముకు వడ్డాణము పెట్టి
శక్త కొలది నగలతో శ్రీరాముడు మెచ్చ అలంకరింతునోయమ్మ ॥ఓ॥
నీ పాదలకు పసుపుపూసి పారాణి పెట్టి గొలుసులు మెట్టెలతో
అలంకరించి - సరోజ పుష్పాలి - పూజింతునోయమ్మ ॥ఓ॥

197. మంత్రము మంత్రము శ్రీరామమంత్రము
మనపాలిట తారకమంత్రము ॥మం॥
భక్తులు స్మరించి తరించిన మంత్రము -
శ్రీరామదాసు పాలిట భాగ్య మంత్రము ॥మం॥
స్మరించ స్మరించ స్వర్గానందమొసగు
మంత్రము హనుమంతుని మంత్రము ॥మం॥
కీర్తించ ఆనంద నిధినొసగు మంత్రము -
శ్రీత్యాగరాజుకు సుఖము నిచ్చిన మంత్రము ॥మం॥
సరోజాల పూజించి రామరామ శ్రీరామ
జగదభిరామ అని స్మరించండి ॥మం॥

198. రారా రామయ్య - ఒడిలో కూర్చొని -
ఒక్క ముద్దిచ్చిపో అని అడుగు
ఎంత పుణ్యము చేసితివమ్మా - కౌసల్యతల్లి -
ఏమి పూజ చేసితివమ్మా ॥రా॥
శ్రీరామునితో చదరంగమాడి నీ ఒడిలో పరుండ బెట్టుటకు
ఎంత పుణ్యము చేసితివమ్మా - జానకమ్మ ఏమి జాణవమ్మా ॥శ్రీ॥
శ్రీరాముని బంటుకై స్వామి కార్యము సాధించి
స్వామినే నీ హృదయములో
కట్టివేయ ఎంత పుణ్యము చేసితివయ్యా హనుమంతా
ఎంత ఘనుడవయ్యా ॥శ్రీ॥
ఓరామ శ్రీరామ అనినే పిలువ
నాచేతి సరోజమాల అందుకొను భాగ్యము
నాకెప్పుడు కలిగింతువు శ్రీరామ -
నా ఖర్మ ఎప్పుడు ఫలించు ఓరామ ॥శ్రీ॥

199. నీ పాదాలు పట్టి నాకు ఆశాయెనయ్యా - దారి తెలియదాయె
నేనేమి చేతు శ్రీరామ నేనేమి చేతు ॥పా॥
దారి చూపవా దయామయా - వారధి కట్టిన వీరాధివీరా ॥దా॥
అహల్యదేవి శబరమ్మ సీతమ్మ గుహరాజా విభీషణా అంజనీ సుతా
మీకందరికి తెలుసునే దారి చెప్పరా ॥వీ॥
నీవు తప్ప నాకు దారెవరు చూపెదరు - సర్వము ఏలే సరోజాక్షా ॥నీ॥

200. మేలుకో శ్రీరామ మేలుకోవయ్యా -
నీ పూలపాన్పుపైని పూలు వాడాయి
సీతమ్మ జడలోని పూవు నలిగింది - తెల్లవారవచ్చె మేలుకో స్వామి॥మే॥
సుప్రభాతము పాడేము స్వాగతము పాడేము
నీ పాదాలు కడిగి - సరోజాల పూజింతుము ॥మే॥

సన్నజాజులు చల్లి నిన్ను ఆసీనుని చేసేము
సుందరాంగి సీతమ్మను నీ ప్రక్కన కూర్చుండబెట్టి -
వరములెన్నో కోరేము ॥మే॥

201. సీతమ్మ చేబట్టి శ్రీరాము వచ్చె అయోధ్యకు ॥సీ॥
రామరామ సీతారామ ॥సీ॥
అంగనలు తోడుకొని పోయిరి - సీతమ్మను కౌసల్య వద్దకు ॥రా॥
బంగరు పీఠముపై కూర్చుండ బెట్టి -
అందముగా అలంకరించిరి శ్రీరాముడు మెచ్చ ॥రా॥
ఒకామె జడఅల్లి మొగలి సంపంగి మల్లెలు ముడిచె -
ఘుమ ఘుమలాడి శ్రీరాముడు తన్మయమొంద ॥రా॥
ఇంకొకామె జడకు కుచ్చులు తగిలించి -
పిరుదులపై అల్లల్లాడగ - శ్రీరాముడు కిలకిలలాడే ॥రా॥
మరిఒకామె తిలకముదిద్ది - దృష్టి బొట్టుంచి,
ముక్కుకు ముక్కెర తగిలించె శ్రీరాముడు చిరునవ్వు నవ్వగ ॥రా॥
అందరూ చేరి ఆభరణాలతో అలకరించి
వయ్యారి నడకల సీతను తోడుకొని పోయిరి
సరోజాక్షుని పడకగదికి ॥రా॥

202. రామరామ రఘుకులరామ - రామరామ అయోధ్యరామ
రామరామ దశరథరామ - రామరామ కౌసల్యరామ ॥రా॥
రామరామ సీతారామ - రామరామ జానకిరామ
రామరామ కోదండరామ - రామరామ ఋషి జనరామ
రామ రామ భక్తపాలక - రామ రామ రామ రామ శిష్టరక్షక రామ ॥రా॥
రామరామ భక్తపాలక రామ - రామరామ సరోజ పూజితరామ ॥రా॥
రామరామ రామజయ, జయరామ,
రామరామరామ జయజయ జయరామ॥

203. ఆనందం మహాభాగ్యం సీతారాములు స్మరించుటే
మహాభాగ్యం నాభాగ్యము ॥ఆ॥
స్మరించి భజించి కీర్తించుటే – నా భాగ్యము ॥ఆ॥
దశరధ తనయుని – కౌసల్య కోడలిని – స్మరించుటే నా భాగ్యము ॥ఆ॥
రఘుకుల తిలకుని రాజీవలోచనుని రమణీయ రాఘవుని
శ్రీరామ చంద్రుని భజించుటే నా భాగ్యము ॥ఆ॥
సుశీలదేవిని, త్రిలోక సుందరిని – సర్వమంగళకారిని
సీతమ్మదేవిని కీర్తించుటే నాభాగ్యము ॥ఆ॥
సర్వవేళల సర్వావస్థల సీతారాముల సరోజాల
పూజించుటే నా భాగ్యము ॥ఆ॥

204. సీతమ్మ సీతమ్మ మాయమ్మ కుందనపు బొమ్మ మాయమ్మ ॥సీ॥
కొండంత కుంకుమతో పూజింతు – కరుణాకటాక్షిని పూజింతు ॥సీ॥
పుట్టెడు పసుపుతో పూజింతు –
పట్టపురాణిని పదములు పట్టి పూజింతు ॥సీ॥
గుప్పెళ్ల గంధముతో పూజింతు – కాళ్ళు కడిగి పూజింతు ॥సీ॥
బుట్టలు బుట్టల సుగంధపూల పూజింతు – పావనిని పూజింతు ॥సీ॥
సుమంగళిని సరోజాక్షిని సూర్యవంశరాణికి
సాష్టాంగాలు చేసి పూజింతు ॥సీ॥

205. రామ రఘురామ పరంధామ పాపహరణ ॥రా॥
రామ జయరామ సీతావల్లభ సత్యపాల ॥రా॥
రామ కోదండరామ కౌసల్యతనయ శాంతమూర్తి ॥రా॥
రామ విజ్ఞాన రూప దశరథనందన శాంతిమూర్తి ॥రా॥
రామసరోజాక్షా విశ్వరూప భక్తపాల ॥రా॥
రామరామ రామరామ రామరామ పరంధామ ॥రా॥

206. జన్మించాడు శ్రీరామ చంద్రుడుగా -
జగమెల్ల ఏలినాడు జగన్నాథుడుగా ||జ||
పెండ్లాడినాడు సీతను పాలించాడు ప్రేమికుడుగా ||జ||
పట్టాడు కోదండము పాలించాడు భక్తపాలుడుగా ||జ||
వీరాధివీరుడు రావణుని చంపాడు దుష్టుల శిక్షించాడు
ధర్మపాలుడుగా రామరామ శ్రీరామ రామరామ సరోజాక్షా ||జ||

207. ఏడ ఉన్నాడో నా రాముడు-ఏ భక్తుల కాపాడుతున్నాడో -
నా మొరవినక ||ఏ||
నేను నీ భక్తుడ కాదా నా మొరవినవా - నే చేసిన పాపమేమి స్వామి ||ఏ||
సర్వపాలక సరోజాక్షా భక్తుల సంరక్షించుటే నీ ధ్యేయము కదా ||ఏ||
నిన్ను వెదకలేనుకదా దీనుడకదా -
దారిచూపు దయామయా దాశరథీ ||ఏ||

208. భద్రాదీశ భద్రగిరివాస - మమ్మేలుకోవయ్యా లోకేశ ||భ||
ఎక్కడున్నావయ్యా - ఎక్కిఎక్కి నీకొరకు -
ఎగబాయుచున్నాము - లోకేశ ||భ||
సరోజాక్షా - సర్వేశ్వరా - సర్వపాలకా -
నిన్నేమని పొగడేను - సర్వమంగళా ||భ||
దొరకవా నా స్వామి - నీదరిచేర నాకాశాయె -
నిన్ను నమ్మిన నాకు ఈ ఆశతీర్చు ||భ||

209. పలికించవయ్యా - శ్రీరామ - నాచే - నీనామముపలికించు ||ప||
పలికి పలికి పలికి పలికి - నే పరవశించవలె ||ప||
కీర్తింపచేయురామ నీ నామము - నాచేత కీర్తింపచేయు ||ప||
కీర్తించి కీర్తించి కీర్తించి కీర్తించి నేను నీలో చేరవలె ||కీ||
ధ్యానించి కీర్తించి స్మరించి నేను నీలో ఏకమై
సరోజాలు సమర్పించవలె ||ప||

210. రామభక్తి కొనిన దొరకునా -
శ్రీరామభక్తిని సీతారామభక్తిని - రఘురామభక్తిని ॥రా॥
భక్తితో స్మరించవలె -
తన్మయతతో కీర్తించవలె కానికొనిన దొరకునా ॥రా॥
త్యాగయ్య, రామదాసువలె సర్వమర్పించవలె హనుమంతునివలె
హృదయమర్పించి దాచుకోవలెకాని కొనిన దొరకునా ॥రా॥
పాదాలు కడిగి కళ్లద్దవలె సర్వమర్పించి -
సరోజాల పూజించవలెకాని కొనిన దొరకునా ॥రా॥

211. నేనెంత శ్రీరామ నామీద నా నీ కోపము ॥నే॥
తప్పులు క్షమించు దాశరథీ ॥నే॥
పాదాలు పట్టిన శరణొసగు కోదండరామా -
కష్టాలు తొలగించు ఆపద్బాంధవా ॥త॥
భక్తుల పాలించిన పరమపురుష ॥నే॥
కోపించకునే తాళలేను సర్వేశ్వరా సరోజాక్షా ॥నే॥

212. రాముడు వచ్చేను సీతమ్మతోకూడి నారాముడు వచ్చేను ॥రా॥
నామనవిని వినేను అభయహస్తుడై - నన్నాదరించ వచ్చేను ॥రా॥
ముగ్గులు వేయాలి దారంతా పూలను చల్లాలి
రాముని పాదాలకు మెత్తగ ॥రా॥
సరోజపుష్పాల పూజించి -
నాసర్వమర్పించి - సాష్టాంగము చేయాలి ॥రా॥

213. బుజ్జిరాముడు మొలగజ్జలు గలగల ఆడించి కాళ్లగజ్జలు ఘల్లుఘల్లుమన
నిన్ను కిల కిల లాడించిన కౌసల్య తల్లి ఏమి
భాగ్యమమ్మా ఎంత భాగ్యము ॥బు॥
భక్తపాలుడు రాముడు ఎంగిలి పండ్లు తిని శరణాగతుల
కౌగిలించుకొని భక్తుల కిలకిల లాడించినావు
నాసరోజపుష్పము స్వీకరించవా స్వామి ॥బు॥

214. కరుణామయా మాకౌసల్య తనయా - మాపాలిదైవమా
మా ఇంటి దైవమా - గబగబ రావేమయ్య మమ్ము పాలించ ॥క॥
కావుకావుమయ్య అంటి - నిన్ను దీనబంధువంటి -
దశరధ తనయా - దయామయా అంటి ॥క॥
నీపాదాల ఉంచేను - సరోజపుష్పాలన్నీ -
గబగబవచ్చి మాసేవలందుకో స్వామి ॥క॥

215. శ్రీరామ నీభజనలో ఉన్నది పారవశ్యము
రామా నీకీర్తనలో ఉన్నది తన్మయత్వము ॥శ్రీ॥
నీకీర్తనలే పాడించు - నీభజనలే చేయించు శ్రీరామ ఓరామ ॥నీ॥
నిన్ను కీర్తించి భజించి నాకు శక్తినివ్వు -
సరోజాక్షా శ్రీరామ ఓరామ ॥నీ॥

216. అమ్మ సీతమ్మ రా నాసేవలందుకొన రాలమ్మ ॥అ॥
రోజాపూలతో ఎర్రని చీరకట్టి - ఉంచా రాలమ్మ కట్టుకో ॥అ॥
పచ్చటి బంతిపూలతో రవిక కుట్టి ఉంచా రాలమ్మ తొడిగించుకో ॥అ॥
దానిమ్మ గింజలతో కెంపులడ్డిగి చేసి ఉంచా రాలమ్మ
అంలంకరించుకో ॥అ॥
మల్లెపూలతో నీకు దుద్దులు చేసి ఉంచా రా అమ్మ అలంకరించుకో ॥అ॥
తీగ సంపెగలతో గాజులు చేసి ఉంచా రాలమ్మ అలకరించుకో ॥అ॥
మొగలిజడ కుట్టి ఉంచా ఘుమఘుమలాడ తగిలించుకో ॥అ॥
నా సరోజపుష్పాల పాదరక్షలు కుట్టాను తల్లి తొడిగించుకో ॥అ॥
కుంకుమ మల్లెలతో బుట్టచేసి ఉంచా అలంకరించుకో వనలక్ష్మిగా ॥అ॥

217. కలకంటి కలకంటి నారాఘుచంద్రుని కనులారా కలకంటి ॥ఖ॥
కోదండపాణిగా కలకంటి - భక్తపాలునిగా కలకంటి -
సీతాపతిగా కలకంటి - హనుమత్సేవితునిగా కలకంటి ॥క॥
అవ్వపండ్లు ఇచ్చుచూ తినగా కలకంటి -

జటాయువుని తన తండ్రిలా పోల్చుకొన కలకంటి
హనుమంతుడు శ్రీరామునికి సరోజాలర్పించ కలకంటి -
కలకంటి నా రాముని కలకంటి ||క||

218. నిన్నేమి కోరలేదు శ్రీరామ -
నీపై భక్తి నిలుపమన్నాను అంతే మరేమి కోరలేదు ||ని||
భక్తపాలుడవని - దయామయుడవని -
నమ్మానేకాని మరి ఏమి కోరలేదు ||ని||
శ్రీరామచంద్రా సీతాపతి సరోజాక్షా -
చేతులెత్తి నమస్కరించేను మరి ఏమి కోరను శ్రీరామ ||ని||
నీపై భక్తి నిలకడగా ఉన్న చాలు - శ్రీరామ మరి ఏమి కోరలేదు ||ని||

219. అభయహస్త అందాలరాణి-నాఆరాధన అందుకో అయోధ్యరాణి ||అ||
అందముగా నీకు అరుగు అలంకరించా -
పసుపు కుంకుమ తోటి పొందుగా తల్లి ||అ||
అభయహస్తవై ఆసీనురాలుగా తల్లి
నా ఆశ తీరగ ఆరాధించేను సరోజపుష్పాల ||అ||
అందుకో నా పూజలు ఆనందముతో నన్ను ఆదరించవమ్మ
అందాలరాణి అయోధ్యరాణి ఆరాధ్య దైవమా ||అ||

220. శ్రీరామ నీ పాదాలు పట్టు అహల్యేనా నేను తగనా
ఏమి విచిత్రమయ్యా ఎంతవింత రామా ||శ్రీ||
నీకు పండ్లు తినిపించ శబరమ్మేనా నేను తగనా
ఏమి విచిత్రమయ్య ఎంత వింత రామా ||శ్రీ||
నేను వారి వలనే సరోజపుష్పాలు చేకొని కాచుకున్నాను
నాప్రార్థన అంగీకరించవా భక్తపాల శ్రీరామచంద్రా ||శ్రీ||

221. రఘువీరా రాఘవా రారా రామా ఇంటిదాకా రామయ్యా ||ర||
ఆరగింపు చేసేను హారతి పట్టేను -

నీవే మా ఆరాధ్యదైవమని వేడుకునేను ||ర||
సీతమ్మను తోడుకొని రమ్మనేను -
నాపూజలందుకోమని ఆశించేను ||ర||
సరోజమాల వేసేను - చరణాలపై(వాలి -
చరణదాసిగా ఎన్నుకోమని అడిగేను ||ర||

222. శ్రీరాముని ఆలింగనము పొంద -
వాయువేగమున ఆంజనేయుడు చేరె ||రా||
ఆంజనేయుడు సీతమ్మను చేరె చూడామణినిచ్చె
పాదాభివందనము చేసిపరుగునవచ్చె - పవనకుమారుడు ||శ్రీ||
శ్రీరామునికి సాష్టాంగము చేసె -
సీతమ్మను చూచిన - శుభవార్త చెప్పె
ఆనందముతో - అంజనీసుతుడు ||శ్రీ||
సీతారాములు ప్రేమను పొందె -
సరోజాల పూజించి తన హృదయములో
నిలుపుకొనె హనుమంతుడు ||శ్రీ||

223. ఉదయాన్నే మేలుకోండి - మైథిలినాథుని మనమున నిలుపండి
ముక్తిని కోరండి ||ఉ||
స్మరించండి - రామరామ అనండి -
మైకమును పొందండి - పరవశించండి ||ఉ||
సీతారామ సీతారామ అని అలమటించండి -
శ్రీరాముని ఆదరము పొందండి ||ఉ||
రామరామ అని పాడండి - భజనలు చేయండి -
తన్మయములో సాష్టాంగాలు చేసి సరోజాక్షుని చేరండి ||ఉ||

224. పదండి పదండి అమ్మలారా అయ్యాలారా సుగంధపూలు కోసి
సుందరమైన మాలలు కట్టను రారండి ||ప||
సూర్యవంశమున సుందరాకారుడు సరోజాక్షుడు -
సుకుమారుడు - జన్మించాడు ||ప||
పునర్వసు నక్షత్రాన - నవమినాడు - నవ మన్మధునకు
ఊయల ఊపి లాలి పాడను రారండి ||ప||
దశరథరాజు ముగ్గురు రాణులతో
నలుగురు కుమారులతో కులుకుచున్నాడు ||ప||
రామలాలి శ్రీరామలాలి - అనిపాడి - మురిపెముతో మురిసి
భక్తితో పుష్పాలనర్పించి - సాష్టాంగాలు చేయ రారండి ||ప||

225. కాలిగజ్జెలు ఘల్లు ఘల్లు అనుచు - మొలగజ్జెలు గలగల మనుచు
బోసినవ్వులు కిలకిలమనుచు -
శ్రీరాముడు ఒరిగే దశరథరాజు ఒడిలో ||కా||
భరత శత్రుఘ్నులు ఇరుభుజములపైనను -
లక్ష్మణుడు మెడను చుట్టుకొని
ఆనందముతో ముంచిరి దశరథుని ||కా||
ముగ్గురు తల్లులు మురిసిరి - దేవతలు చల్లిరి సరోజాలు
శ్రీరామ, లక్ష్మణ, భరత శత్రుఘ్నులపైన ||కా||

226. ఎంతటి వాడయ్యా రాముడు - అంతటి అమ్మే మాసీతమ్మ ||ఎం||
రాముని కోటిపూలకొలివండి - సీతమ్మకు పూజలు చేయండి ||ఎం||
రంగురంగుల పూలు ఎన్నెన్నో కోయండి -
సుగంధపూల సుందరమైన మాలలుకట్టండి ||ఎం||
మాలలు శ్రీరామచంద్రునకు వేయండి ||ఎం||
సుగంధపూలన్నీ సీతమ్మ తలతో తురమండి ||ఎం||
బంగరు పీటలపై సీతారాముల నాసీనులుగ చేయండి -
సరోజాలర్పించి సాష్టాంగాలు చేయండి ||ఎం||

227. శ్రీరాముడు వచ్చే సీతను చూడ నందనవనానికి ||శ్రీ||
పక్షులన్నీ శుభరాగముతో పాటలు పాడె ||శ్రీ||
పూలన్నీ వాసనలు వెదజల్లుతూ వీచె ఆనందముతో ||శ్రీ||
నెమళులు పురివిప్పి నాట్యమాడె పరవశముతో ||శ్రీ||
దేవతలు చల్లిరి సరోజపుష్పాలు - లోకకల్యాణమౌనని

228. రఘునాధ - జానకినాధా - జగన్నాధా -
రామ్‌రామ్‌రామ్ శ్రీరామ్ రామ్ రామ్ ||ర||
సత్యపాల ధర్మపాల -
భక్తపాల రామ్ రామ్ రామ్ శ్రీరామ్ రామ్ రామ్ ||ర||
గుహరాజుప్రియ - శబరిప్రియ - హనుమంతుప్రియ ||ర||
నీరజాక్షా - నెమలిదళాక్షా, సరోజాక్షా,
రామ్ రామ్ రామ్ శ్రీరామ్ రామ్ రామ్ రామ్ ||రా||

229. రఘుకుల భూషణా రాజారామ్ ||ర||
సుచరిత సుశీల సీతారామ్ ||ర||
అయోధ్యపాలక రాజారామ్ ||ర||
అయోధ్యరాణి సీతారామ్ ||ర||
రాజీవలోచన రాజారామ్ ||ర||
త్రిలోకసుందరి సీతారామ్ ||ర||
సత్యధర్మపాలక రాజారామ్ ||ర||
సహధర్మచారిణి సీతారామ్ ||ర||
భద్రాచలవాసరాజారామ్ ||ర||
భూదేవిపుత్రి సీతారామ్
రాజారామ్ రాజారామ్, సరోజపూజిత సీతారామ్ ||ర||

230. రథము వచ్చేను రఘురాముడు -
రాణిసీతమ్మ రంగులు మెరయు రథము వచ్చేను ॥ర॥
రతనాలు కెంపులు వైడూర్యవజ్రాలతో -
తళతళ మరయు రథము వచ్చేను ॥ర॥
రోజాలు సరోజాలు మల్లెలు పొన్నలు -
చామంతులు సుగంధ వాసనలతో రథము వచ్చేను ॥ర॥
కీర్తనలు - నర్తనలు - తాళములు భజింత్రీలతో
భక్తులు తన్మయముతో తళతళలాడుచు రథము వచ్చేను ॥ర॥
పరవశమున పరుగు పరుగునరండి -
సీతారాముల పదముల పట్టి పరమ పదము కోరను ॥ర॥

231. రాజీవలోచన రఘురామ - మమ్ము రక్షించు - మారఘురామ ॥రా॥
రఘురామ శ్రీరఘురామ - జయరామా శ్రీజయరామా ॥రఘు॥
కమలదళాక్షా రఘురామ - మమ్ము కాపాడు మారఘురామా ॥రఘు॥
దయాసింధూ రఘురామా మమ్ము దయతో చూడు
మా రఘురామ ॥రఘు॥
పరమపావన రఘురామా - మమ్ము పాలించు మారఘురామ ॥రఘు॥
సరోజాక్ష శ్రీరఘురామా మమ్ము సంరక్షించు
మా శ్రీరఘురామా ॥రఘు॥

232. నేను గంగాజలమునై ఉంటే రామా -
నీపాదాలు కడిగి పవిత్రురాలౌదు కదయ్యా ॥నే॥
నేను శ్రీగంధమునై ఉంటే రామ -
నీకు గంధాభిషేకముచేసి పవిత్రురాలినై ఉందుకదయ్యా ॥నే॥
నేను సరోవరమున సరోజపుష్పమై ఉంటేరామా
నీపాదాలపైవ్రాలి పవిత్రురాలౌదు కదయ్యా రామ ॥

233. జోజోజోజో శ్రీరామా – జోజోజోజోనాతండ్రీ ॥జో॥
ఏడవకు ఏడవకు నాతండ్రీ – నీప్రక్కనే ఉన్నాడు లక్ష్మణుడు ॥జో॥
నిద్రలో నీవు కిలకిల లాడేవు –
ఆనవ్వులకు నే ఆనందపడాలి తండ్రీ ॥జో॥
సరోజపుష్పాల వింజామరలతో – వీచేను లోకకల్యాణి
కలలు కంటూ నిద్రపోతండ్రీ ॥జ॥

234. శ్రీరామచంద్రా సాష్టాంగాలు సీతమ్మతల్లీ సాష్టాంగాలు ॥శ్రీ॥
దశరథ తనయా సాష్టాంగాలు – జనకరాజపుత్రీ సాష్టాంగాలు
పావనమూర్తి సాష్టాంగాలు – పవిత్రమూర్తి సాష్టాంగాలు ॥శ్రీ॥
సరోజాక్షా రామాసాష్టాంగాలు – సౌభాగ్యరాశి సాష్టాంగాలు ॥శ్రీ॥

235. రాముని సన్నిధే నీపెన్నిధని తలవవే మనసా –
శ్రీరాముని సన్నిధి పెన్నిధని
పరవశ్శు చెందవే మనుజా –
శ్రీరాముని సన్నిధే నాపెన్నిధని తెలుసుకో మనసా
సర్వము నీవేరామా అని తలవవే మనసా –
సరోజాక్షుడే నీవాడని తెలుసుకో మనసా ॥రా॥

236. చైత్రశుద్ధ నవమినాడు పుట్టెగా పుణ్యపురుషుడు
పామరులకు భక్తిమార్గము బోధించ పుట్టెగా ॥చై॥
అహల్యకు శాపవిముక్తి చేసి బోధించె రామనామము ॥చై॥
శబరమ్మ ఒసగిన ఫలములారగించి భక్తిమార్గము బోధించి
కైవల్యమొసగె జటాయు విభీషణాదు లందరికి ॥చై॥
భక్తిమార్గముతో పునీతులైరి – ఒకమాట ఒకబాణము
ఏకపత్నీ వ్రతుడైన సరోజాక్షుని చేర ఒకటే భక్తి మార్గము ॥చై॥

237. రఘువంశనాధా - రాజీవలోచన - మేలుకో తెల్లవారేను ||ర||
కనకాంబరధారీ - కమలలోచన మేలుకో తెల్లవారేను ||ర||
సత్యన్యాయ ధర్మపాలక - మేలుకో తెల్లవారేను ||ర||
సూర్యవంశరాజ సరోజాక్షా - మేలుకో తెల్లవారేను ||ర||
భక్తులంతా నీపాదాల వ్రాలి వేచియున్నారు మేలుకో తెల్లవారేను ||ర||

238. రామ శ్రీరామ జయరామ జగదభిరామ ||రా||
రామ శ్రీరామ జయరామ జానకిరామ ||రా||
రామశ్రీరామ జయరామ పావనరామ ||రా||
రామశ్రీరామ జయరామ పట్టాభిరామ ||రా||
రామశ్రీరామ జయరామ సర్వపాలక రామ ||రా||
రామశ్రీరామ జయరామ సరోజరామ ||రా||
రామరామశ్రీరామ రామరామ జయరామ ||రా||

239. శరణు కోరేను శాంతమూర్తి - నాకు శరణొసగవా ||శ||
ప్రార్థించేను పావనమూర్తి - నాకు శరణొసగవా ||ప్రా||
భజించేను భక్తపరిపాలుడు నాకు భక్తి భాగ్యమివ్వడా ||భ||
కీర్తించేను కరుణాకరుడు నాపైకృపచూపడా ||ర||
సరోజపుష్పమర్పించేను - సర్వపాలకుడు
నాకు సర్వానందమివ్వడా ||నా||
నాపాలి రాముడు నన్ను సంరక్షించడా -
రామరామ శ్రీరామ అన సంరక్షించడా ||నా||

240. నేతులసీదళాలతో పూజించేది సీతమ్మనే
ఆజానకమ్మనే నాఅమ్మసీతమ్మనే ||నే||
నేమల్లెలతో పూజించేది మైథిలీ దేవినే -
ఆమధురాంగినే ఆనాఅమ్మసీతమ్మనే ||నే||
నేకనకాంబరాల పూజించేది కనకాంగినే -

ఆకమలదళాక్షినే నాఅమ్మసీతమ్మనే ||నే||

నేసరోజపుష్పాలచే పూజించేది సరోజాక్షినే -

ఆశ్రీరామపత్నినే నాఅమ్మ సీతమ్మనే ||నే||

241. రావా రావా శ్రీరామా నావింతవిన్నపము వినవేవేగముగ రారాదా ||రా|

అహహ ఏమి లేదయ్యా నిను నామదిలో నిలువమన్నాను అంతే ||రా||

నీవే నాదైవమన్నాను సీతమ్మ నాతల్లి అన్నాను

నిన్ను నే నీ వాడనన్నాను ||రా||

అహహ సరోజపుష్పాలెన్నో తెచ్చి ఉంచానన్నాను

నీపాదాల ఉంచ ఆశపడ్డానంతే ||రా||

242. లాలి పాడేరు లలనలందరు కూడి

లావణ్యా రామునకు లాలిపాడేరు ||లా||

ఊయలూపేరు ఉత్సాహముతో -

ఊకొట్టి ఊకొట్టి ఊయలూపేరు ||ఊ||

జోలపాడేరు జోజోరామా అని

జోకొట్టి జోకొట్టి జోకొట్టి జోలపాడేరు ||లా||జో||

సర్వమర్పించేరు - సరోజాక్షునకు -

సదా సదా పాడి సంతోషపరచుచు ||స||

243. దశరథ తనయా రావా నావందనాలు స్వీకరించరావా ||ద||

కౌసల్య నందన రావా - కోటిపూలపూజింతురావా ||కౌ||

సీతామనోహర రావా - చక్కగా మమ్మేలరావా ||సీ||

అంజనీప్రియరావా - మాఆరాధ్య దైవమా రావా ||అ||

శబరి పూజితరావా - శరణుకోరేను రావా ||శ||

సరోజపూజితరావా - నాసర్వమొసగేను రావా ||స||

244. రామరామ శ్రీరామ నన్ను పాలించవా శ్రీరామ, ॥రామ॥
పుష్పమొసగేను పుణ్యము కోరేను -
నన్ను పాలించవా - శ్రీరామ ॥రా॥
సరజాలర్పించేను - సంరక్షింప కోరేను -
నన్ను పాలించవా శ్రీరామ ॥రా॥
కమలదళాలొసగగేను - కరుణించ కోరేను -
నన్ను పాలించవా శ్రీరామ ॥రా॥
కనకాంబరాలొసగేను కనిపించ కోరేను -
నన్ను పాలించవా శ్రీరామ ॥రా॥

245. భద్రాదీశా భద్రయ్యా భద్రముగా మమ్మేలు మాస్వామి ॥క॥
కరుణాకర కౌసల్య తనయ కాపాడి మమ్మేలు మాస్వామి ॥ద॥
ధర్మపాలక దశరథనందన దయతో మమ్మేలు మాస్వామి ॥ద॥
శాంతమూర్తి సీతాపతి చక్కగా మమ్మేలు మాస్వామి ॥శాం॥
సత్యపాల సరోజాక్షా చల్లగా మమ్మేలు మాస్వామి ॥స॥

246. దశరథరామా నీకు దండి నమస్కారాలు ॥ద॥
అయోధ్య రామా నీకు అన్ని నమస్కారాలు ॥అ॥
కోదండరామా నీకు కోటి నమస్కారాలు ॥కో॥
జానకిరామ నీకు చాలా నమస్కారాలు ॥జా॥
సరోజాక్షా నీకు సర్వాంగ నమస్కారాలు ॥స॥
రామరామ శ్రీరామ నీకు శతకోటి నమస్కారాలు ॥రా॥

247. నాకలలోవచ్చెకోదండరాముడు - నేనాశతీర చూచితి నారాముని ॥నా॥
గట్టిసరగ నీలిపట్టుపంచెకుచ్చిపోసి - నడుముకు చక్కగా కట్టె ॥నా॥
ఎర్రని పట్టుపంచె కప్పుకొనవయ్యారముగా
ముత్యాలతో ఇమిడిన పులిగోరు ఉరమున
మెరయునట్లు ముఖముష్టె ఎర్రని తిలకము దిద్దె -

తేజస్సుతో మెరయుకోదండము పట్టి
కళకళలాడు నా రాముని నేకంటి ॥నా॥
చరణాలపై వ్రాలితి చరణాలు కళ్ళనద్ది -
సరోజ పుష్పమర్పించితి ॥నే॥

248. దరిచేర్చుకోమంటే దరిరాకున్నదే దయలేదా
నాపైన దీనదయాళూ ॥ద॥
నీ పదములే పట్టేను - నీ పదములే పాడేను
రావ రామా అంటూ నీవు రంజిల్లవేడేను
సరోజాల పూజించేను - సర్వమర్పించేను -
సదా సదా నిన్ను తలచి సొమ్మసిల్లేను ॥ద॥

249. నేను తులసీదళమునై ఉండిన నీ ఉరముపై మాలగా
మెరసి ఉందును రామా ॥నే॥
నేను శ్రీగంధమునై ఉండిన నీకు నేను చల్లగా
సేద తీర్చి ఉందును రామా ॥న॥
నేను సరోజపుష్పాలై ఉండిన ఎల్లప్పుడు
నీ పాదాలపై ఉందును రామా ॥నే॥
నేను నిన్నే నమ్మి ఉన్నాను రామా నీ చరణాల పై వ్రాలనివ్వవా
శ్రీరామ జానకీ వల్లభా జగదోద్ధారా
శ్రీరామ శ్రీరామ ఓరామ ॥నే॥

250. నీలమేఘవర్ణనీరజాక్ష నీరజా నీకు పాడేరు పరుండరావయ్యా ॥నీ॥
జోజోజోజో శ్రీరామ చంద్రయ్య జోజోజోజో రఘురామ ॥నీ॥
మెత్తని పరుపుల బంగరు ఉయ్యాల సరోజపుష్పాల గొలుసులకు
అమర్చారు అంగనలందరు ఆలాపనలు చేసేరు ॥జో॥
ఆలకించి నీవు చక్కగ చల్లగ నిద్రపో నా స్వామి ॥జో॥

251. శాంతమూర్తి సీతాపతి భక్తపాలుడు. భద్రాద్రి వాసుడు ||శా||
కోటిపూల పూజించండి - కోరికలెన్నోకోరండి ||శాం||
ధర్మపాలుడు దశరథనందనుడు -
కారుణ్యమూర్తి కౌసల్య తనయుడు ||ధ||
భక్తితోటి భజించండి - పరమపదమునే కోరండి ||ద||
పరమపావనుడు పుణ్యపురుషుడు - న్యాయపాలుడు నీరజాక్షుడు ||ప||
సరోజపుష్పాల పూజించండి సర్వము రామునికే అర్పించండి ||స||

252. రామమంత్రము తారక మంత్రం -
భక్తుల పాలిట పావన మంత్రము ||రా||
పలుక పలుక పలికించు మంత్రం -
అనగ అన గ ఇంకా అనవలెనను మంత్రము ||
తలవగ తలవగ తపింపచేయు మంత్రము -
రామ రామ అన రాముని కనగల్గు మంత్రం ||రా||
రామరామ అని అనరండి - సరోజాక్షుని కనరండి ||రా||

253. నా రాముడు నా రాముడు నే నమ్మిన రాముడు -
నే ఆడెద నే పాడెద నా రాముడు మెచ్చగ ||నా||
తధిగిణతోం అని ఆడెద - సర్వరాగమున పాడెద -
నా రాముడు మెచ్చగ ||నా||
భజనలు చేసెద - కీర్తన పాడెద - నా రాముడు మెచ్చగ ||నా||
రామరామ శ్రీరామ - జయ జయ రామ -
జానకిరామా అని తపించెద - నా రాముడు మెచ్చగ ||నా||

254. ఏమయ్య - రామయ్య - పలుకకున్నావేమయ్య -
నేనేమి చేతునయ్య శ్రీరామ ||ఏ||
నిన్నే నే నమ్మినాను నీవే నావాడవన్నా - పలుకకున్నావేమి శ్రీరామ ||ఏ||
నీరజాక్షా - రామా - సత్యపాల రామా,

సరోజాక్షరామ - పలుకకున్నావేమయ్యా శ్రీరామ ॥ఏ॥
నిరంతరము నిన్నేనేను పూజించెదనయ్యా -
పలుకకున్నావేమయ్యా శ్రీరామ ॥ఏ॥

255. మధురం శ్రీరామ నామస్మరణ - అతిమధురం -
స్మరించ స్మరించ మధురాతి మధురం ॥మ॥
రామనామము వినగవినగ మధురం -
పలుక పలుక అతిమధురం స్మరించ స్మరించ మధురాతి మధురం
శ్రీరాముని పూజించ మధురం - కోటిపూల పూజించ అతిమధురం
- సరోజాల పూజించ మధురాతి మధురం

256 కుంకుమ పూజితురాలా -
కౌసల్య కోడలా కావరావమ్మ మమ్ము కమలదళాక్షీ ॥కుం॥
పసుపు పారాణి పెట్ట పాదాల వ్రాలేను -
పట్టువిడువక నిన్ను కావవేడేను పద్మదళాక్షీ ॥కుం॥
సర్వము నీకర్పించి సదానిన్ను పూజింతు -
సర్వవేళల మమ్ము కాపాడరావమ్మా సరోజాక్షీ ॥కుం॥

257. సీతమ్మ జడవయ్యారపు జడ ॥సీ॥
రాముని మురిపించి ఆనంద పరచు జడ ॥సీ॥
పిరుదులపై అల్లల్లాడి తికమక చేయుజడ ॥సీ॥
వల్లనిజడ మిలమిలలాడుతూ తపించు జడ ॥సీ॥
జడనిండ సరోజాలు ఘుమఘుమలాడించి ॥సీ॥

258. కోపగించిన నేనెందుబోదు కౌసల్య తనయ
నిన్ను కాదని నేనెందుబోదు ॥కో॥
నేను నీ దాసనంటి - నీ దాసివంటి - నిన్ను వదిలేదు లేదంటి ॥కో॥
రామచంద్రప్రభో- భక్తపాలప్రభో- సత్యశీలప్రభో,

నా పాలిట ప్రభో ॥కో॥

శాంతిమూర్తివంటి - కృపాలుడవంటి -

సరోజాక్షుడవంటి - నాపాలి దైవమంటి ॥కో॥

259. సీతమ్మ ఒదిగె శృంగారముగా శ్రీరాముని ఒడిలో ॥సీ॥

ప్రకృతి అంతా జోలపాడగా -

శ్రీరాముడు జోకొట్టి లాలించెసీతను ॥సీ॥

నిద్రలో సీత చిరునవ్వు నవ్వె - శ్రీరామునికి చక్కిలిగింతలై

సీతమ్మను - బాహువుల బంధించె - పారవశ్యమున ॥సీ॥

చిద్విలాసుని - శృంగారశోభకు - దేవతలు చల్లిరి సరోజాలు ॥సీ॥

260. పాలముంచినా నన్ను నీటముంచినా నిన్నే నమ్మినాను

శ్రీరామ నిన్నే నమ్మినాను

నీపాదాలు పట్టితి - నీచరణాలపైవ్రాలితి.

నీపాదధూళే తలదాల్చితి ॥నిన్నే॥

భజించాను నీపాటలే కీర్తించినాను - ఎల్లవేళల నిన్నే తలచినాను ॥నిన్నే॥

సరోజాల పూజించినాను - సాష్టాంగాలే చేసినాను -

సర్వవేళల నిన్నే తలచినాను ॥నిన్నే॥

261. రారారామయ్య - నాముద్దులయ్యా -

పాలబువ్వ బంగారు గిన్నెలో కలిపి ఉంచారా ॥రా॥

పక్షులన్నీ కిలకిల లాడుతున్నాయి -

చూడయ్యా బొజ్జనిండా బువ్వ తినవయ్యా ॥రా॥

చందమామను చూడవయ్యా - జాబిల్లిని చూచి -

బొజ్జనిండ బువ్వ తినవయ్యా ॥రా॥

సరోజాల విసనకర్రతో వీచేను -

నాఒడిలో కూర్చొని బొజ్జనిండ బువ్వతినవయ్యా ॥రా॥

262. ఇక్కడరాముడు అక్కడ రాముడు -
ఎక్కడా రాముడు కనపడునా, నాకు కనపడునా ॥ఇ॥
పూలలోరాముడు చెట్లలో రాముడు - ప్రకృతి అంతారాముడు -
ప్రకృతి అంతా రాముడుగా కనపడునా, నాకు, కనపడునా ॥ఇ॥
ఇటువెదికేదా అటువెదికేదా ఎటువేదికేది నారాముని
కనపడునా నాకు కనపడునా ॥ఇ॥
పాదాలపైవ్రాలి సరోజాలర్పించ కాచికాచి కలవరపడిపోతున్నా
కనపడునా నాకు కనపడునా ॥ఇ॥

263. రామ రామ రామ రామ రామ రామ అనరే ॥రా॥
సీతారామ సీతారామ సీతారామ అనరే ॥రా॥
రఘుపతిరాఘవ రాజారామ రామ రామ రామ అనరే ॥రా॥
దశరథ తనయ కౌసల్య నందన సీతారామ రామ అనరే ॥రా॥
పట్టాభిరామ పావనరామ సరోజాక్షారామ అనరే ॥రా॥ సీ॥రా॥

264. రఘువీర రాజీవలోచన రఘువంశ సుధ జై జై రామ నీకు జై జై ॥
శాంతమూర్తి శ్యామసుందర శరణాగతవత్సల ॥జై॥
పావనమూర్తి పురుషోత్తమ పాపహరణ ॥జై॥
దయామయ దినకరతేజ ధర్మ ప్రభూ ॥జై॥
సత్యపాల సరోజపూజిత సర్వపాలక ॥జై॥

265. శ్రీరాముని ఆలింగనము సాధించిన అంజనీసుత
నీకు కోటి దండాలు దండి దండాలు ॥శ్రీ॥
సీతమ్మకు నీవు సుతునిగా కాగలిగిన హనుమంతా నీకు
సాష్టాంగలయ్యా చాల నమస్కారాలు ॥శ్రీ॥
లక్ష్మణ స్వామికి నీవు సోదరునిగా కాగలిగిన వానరోత్తమా నీకు
ప్రణామలయ్యా ప్రదక్షిణ ప్రణామాలు ॥శ్రీ॥
వాయునందనా సరోజాలర్పించెద తన భక్త
కోటిలో చేర్చుకోమని శ్రీరామునితో చెప్పు స్వామి ॥శ్రీ॥

266. ఏమివాడవయ్య శ్రీరామ రామయ్య ఎంతటి ఘనుడవ
నిన్ను కారడవులకు పంపిన గూని మందిరను మన్నించావు ॥ఏ॥
తెలివిలేని బకాసురుని శరణనగా మన్నించావు ॥ఏ॥
నిన్ను కోరిన శూర్పణఖను చిన్న శిక్షతో మన్నించావు ॥ఏ॥
సీతను అపహరించిన పదితలల రావణునికి ముక్తినిచ్చావు ॥ఏ॥
నాతప్పులమన్నించి నే సమర్పించు సరోజపుష్పము
అందుకొనవారామా శ్రీరామ నారామ జగదభిరామ ॥ఏ॥

267. తప్పటడుగులలో దొర్లిపోతున్నాము దారి చూపి
దరిచేర్చుకో రామ శ్రీరామ రఘురామ ॥త॥
ఎక్కడవెదికేది, ఎంత వెదికేది దారితెలియక తల్లడిల్లుతున్నాము
దారిచూపిదరిచేర్చుకో రామ శ్రీరామ రఘురామ ॥ఎ॥
దయకలవాడవయ్య నీవు కృపాలుడవు
నా సరోజపుష్పాలందుకొనే భక్తపాలుడవు
దారి చూపి దరిచేర్చుకోరామా, శ్రీరామ రఘురామ ॥నా॥

268. చొక్కాతొడిగి – బుగ్గన బొట్టుపెట్టి –
బొజ్జనిండా బువ్వపెట్టించి శ్రీరాముని
ఏమి భాగ్యమమ్మ కౌసల్యా – నీదెంత భాగ్యము తల్లీ ॥చొ॥
శ్రీరాముని ఒడిలో పరుండి భక్తుల కథలు విని
శ్రీరామునిచే పూలు ముడిపించుకొని
రాముని పాదాలు ఒత్తుతూ పాదధూళి తలదాల్చి
ఎంత భాగ్యమమ్మా సీతమ్మ నీదెంత భాగ్యము ॥చొ॥
తీయని పండ్లు తినిపించి – పాదాలు కడిగి –
సరోజపుష్పాల పూజలు చేసి
తన్మయతతో రాముని భజించి ముక్తిపొంద –
ఏమి భాగ్యమమ్మా శబరమ్మా ఎంత భాగ్యమమ్మా ॥చొ॥

269. దశరథ తనయా రాజారామ్ - కౌసల్యపుత్ర రాజారామ్ ॥ద॥
సూర్యతేజ రాజారామ్ - పవిత్రరూప రాజారామ్
దివ్యతేజ రాజారామ్-రఘుకులరూపరాజారామ్ ॥ద॥
సత్యసంధరాజారామ్ - న్యాయస్వరూప రాజారామ్
ధర్మపాలక రాజారామ్ - భక్తపరిపాల రాజారామ్ ॥ద॥
విశ్వపాలకరాజారామ్ - విశ్వస్వరూపరాజారామ్
సరోజపూజిత రాజారామ్ - సాష్టాంగాలయ్యా రాజారామ్ ॥ద॥

270. కుంకుమ శోభితురాలాకోమలాంగి
కనుపించరావా కోసలాధిపతిపత్ని ॥కుం॥
పసుపుకుంకుమ సుగంధములతో నిన్ను
మనసారపూజింతుతల్లీ ॥కుం॥
జనకరాగపుత్రీ శ్రీరామపత్నీ -
దశరథకోడలా - హనుమంతుసేవితురాలా ॥కుం॥
సంపంగిసన్నజాజి సరోజాలతో - నిన్ను భక్తితో సేవింతు తల్లీ ॥కుం॥

271. కన్న తండ్రీ ఏమయ్యా నాపైన దయచూపుకౌసల్య తనయా ॥క॥
నేచేసిన తప్పేమి క్షమించలేవా - నా పారాబ్దమేమి నాపాలిదైవమా ॥క॥
రఘువంశసుధ రాజీవలోచనా -
శ్రీరామ చంద్రా చాలించయ్యా నీ ఆట ॥క॥
నా సరోజాలే నీకు మాలలు నా సర్వస్వమే
నీ పాదాలకు పాదరక్షలు స్వామి స్వీకరించు ॥క॥

272. లాలి ఊపరే లావణ్యారామునకు -
లలనలందరు కూడి లాలిపాడుతూ ॥లా॥
ఒక్క ఊపుకు రాముడు ఓరగా చూచేను -
రెండవ ఊపుకు రాముడు రెండు కండ్లు మూసేను ॥లా॥
మూడవ ఊపుకు రాముడు - ముద్దుగా నవ్వేను -

నాల్గవ ఊపుకు రాముడు నిద్రపోయేను ॥లా॥
సందడి చేయకండి సరోజాక్షుడు -
సూర్యవంశజుడు సుందరాకారుడు
చిరునవ్వు నవ్వుతూ సగము నిద్రలో లేచునేమో ॥లా॥

273. సరోజ పుష్పమా - వికసించు - సూర్యోదయమాయే
సూర్యవంశరాజు - నిద్రమేల్కొనునేమో ॥స॥
మేళతాళములతో - మగువలందరూ - సుప్రభాతము -
పాడుతున్నారు - వికసించు ॥స॥
శ్రీరాముని పాదాల నిన్ను సమర్పించాలి - నీనునుపు మెరుపు
సుగంధముతో శ్రీరాముడు ఆనందపడాలి ॥స॥

274. శ్రీరామ శ్రీరామ జయజయరామ శ్రీరామ ॥శ్రీ॥
నీవు కన్నులు తెరువగనే శ్రీరాముడు కనులలో కదలాలి ॥శ్రీ॥
నీ నాలుక కదలగనే శ్రీరామ శబ్దమే మెదలాలి ॥శ్రీ॥
నీ వీనులలో ఎల్లప్పుడు శ్రీరాముని కీర్తనలే వినిపించాలి ॥శ్రీ॥
నీ నోరుమెదలగనే శ్రీరాముని భజనలే పాడాలి ॥శ్రీ॥
నీ మనస్సులో ఎల్లప్పుడు సరోజాక్షుని స్మరణలే నిలవాలి ॥శ్రీ॥

275. సీతమ్మ రావమ్మ మా ఇంటికి రావేమి రావమ్మ మా యింటికి ॥సీ॥
పసుపు కుంకుమతోటి గడప అలంకరించాను
గడపకు మామిడి తోరణముకట్టి శోభకూర్చాను ॥సీ॥
ముత్యాలమంటపము ముదముతో కూర్చాను
తన్మయతతో తులసి మాలలు చుట్టు కట్టాను ॥సీ॥
పీఠమమర్చాను సరోజపుష్పాలతో నిన్ను కూర్చుండబెట్టి
సాష్టాంగము చేసి సౌభాగ్యముకొరకు వేచి ఉన్నాను ॥సీ॥

276. తోటి భజించరే – తారక మంత్రము –
తరింపచేయుమంత్రము – శ్రీరామమంత్రము ॥తో॥
రామ రామ అన రమ్యమగు మంత్రము –
సీతారామ అన శాంతినిచ్చు మంత్రము ॥తో॥
సరోజాక్షుని సదాస్మరించస్మరించ –
మనలరక్షించి స్వర్గానందమిచ్చు మంత్రము ॥తో॥

277. ఎవరు ఈ రాముడు ఎక్కడున్నాడు –
ఎంతవెదకినా ఎరుకపడకున్నాడు నేనేమి చేతు ॥ఎ॥
ఎందరో మహానుభావులు వెదకివెదకి ఎరిగినారు శ్రీరాముని
నాదౌర్భాగ్యమేమిటో నేనేమి చేతు ॥ఎ॥
ఎక్కడవెదికేది ఎవరితో చెప్పేది ఎంత అడిగినా
సీతమ్మ పలుకనంటుంది ఎంచితెచ్చిన
సరోజాలు వాడునేమో నేనేమి చేతు ॥ఎ॥

278. భలేభలే భక్తపాలక – భలే భలే భద్రాదీశ ॥
భలేభలే ఏకపత్నీవ్రతా – భలే భలే ఏకఛత్రాధిపతీ ॥
భలే భలే ధర్మ సంస్థాపకా – భలే భలే దయామయా ॥భలే భలే
సత్యపాలకా – భలే భలే సరోజపూజితా ॥

279. అహల్య, సీతమ్మ పూజించిన నీ పాదాలు పూజించ
అనుగ్రహించురామా – ఆగ్రహించకు ॥అ॥
గుహరాజు, జటాయువు పూజించిన నీ పాదాలు పూజించ
భక్తి ప్రసాదించురామా – కనులెర్రజేయకు ॥అ॥
శబరి, ఆంజనేయులు – పూజించిన నీ పాదాలు పూజించ
దయచూపురామా – దూషించకు ॥అ॥
అభయహస్తా భక్తపాల దయామయా నీపాదాలు పూజించ
ఇవిగో సరోజపుష్పాలు – స్వీకరించుస్వామి ॥అ॥

280. ఏమి ఘనుడవయ్యా - శ్రీరామా ఎంతఘనుడవు ॥ఏ॥
నీ సోదరుడు భరతునకు - నీవు పాదుకలనొసగ -
నీ భక్తుడై - నీ ఆదరము పొందె ॥ఏ॥
నీ భక్తురాలు అహల్య నీ పాదాలు సోకగనే -
శాపవిముక్తి పొంది నీ ఆదరము పొందె ॥ఏ॥
గుహరాజుచే నీ పాదాలు కడిగించుకొని -
నీ సోదరులలో చేర్చుకుంటివి ॥ఏ॥
తీయని పండొసగిన శబరికి - కైవల్యమొసగి
పునీతురాలచేసి ఆదరించితివి ॥ఏ॥
నీ పాదాలు విడువని హనుమంతుని
హృదయములోనే దాగి ఆదరించితివి ॥ఏ॥
నీ పాదాలపై సరోజపుష్పమొసగ నన్నెప్పుడు
కరుణింతువు కరుణాకరా ॥ఏ॥

281. వినరాదా విశ్వమేలురామా - నేపాడు నీపాట
వీనులవిందుగా నన్ను ఏలుకోరాదా ॥వి॥
కనరాదా కౌసల్యతనయా - నీకునేచేయు
సరోజాలపూజ కనులవిందుగా
కనరాదా కనికరించరాదా ॥వి॥
దయచూపరాదా దాశరథీ - నేచేయు దండాలపై
దయచూపరాదా దీవించరాదా ॥వి॥

282. రామ రామ రామ రామ శ్రీరామ రామ -
రామ రామ రామ రామ సీతారామ రామ
రామ రామ రామ రామ అయోధ్యరామ -
రామ రామ రామ రామ అహల్యరామ
రామరామ రామరామ కౌసల్యరామ -

రామ రామ రామ రామ కౌశికరామ
రామ రామ రామరామ దశరధరామ -
రామ రామ రామరామ దండకారణ్యరామ
రామ రామ రామ రామ భద్రాచలరామ -
రామ రామ రామ రామ భక్తపాలకరామ
రామ రామ రామ రామ సర్వమంగళరామ -
రామ రామ రామ రామ సరోజాక్ష రామ

283. ఎట్లావచ్చునో రాముడు - ఎట్లా ఉండునో -
ఎట్లా చూతునో - నా రాముని ఎట్లా కొలుతునో ॥ఎ॥
పద్మనాభుడో రాముడు పద్మదళాక్షుడో -
పరమపావనుడో నా రాముని ఎట్లా కొలుతునో ॥ఎ॥
దశరధ తనయుడో రాముడు - కౌసల్య పుత్రుడో -
సీతానాధుడో - నా రాముని ఎట్లా కొలుతునో ॥ఎ॥
సత్యపాలుడో రాముడు - సర్వపాలకుడో -
సరోజాక్షుడో - రాముని ఎట్లా కొలుతునో ॥ఎ॥

284. రామరామ శ్రీరామ జగదోద్ధారా - విల్లువిరిచెను
వీరాధివీరుడు - విరాజిల్లుతూ - వైదేహి ప్రియుడు ॥రా॥
జనకుడు మెచ్చెను - జానకినొసగెను -
జగదోద్ధారుడాయెను. జగన్మోహనాకారుడు ॥రా॥
సీతమ్మ చల్లె సరోజాలు - సూర్యవంశునిపై -
సర్వమంగళంపాడిరి - సర్వజనులు ॥రా॥

285. రణధీర రఘువీర - రాజీవలోచన రామ్ రామే రామ్ ॥ర॥
శాంతస్వభావ శాంతమూర్తి - శ్యామలగాత్ర - రామ్ రామ్ రామ్ ॥ర॥
కారుణ్యవాలా - కరుణామయ - కమలలోచన - రామ్ రామ్ రామ్॥ర॥
న్యామూర్తి - న్యాయపాల - నీరజాక్ష - రామ్ రామ్ రామ్ ॥ర॥
సత్యమూర్తి - సత్యపాల - సరోజాక్ష - రామ్ రామ్ రామ్ ॥ర॥

**286.** నాకలలో చూచాను - సీతమ్మను - కమలదళాక్షిని - చూచాను ||నా||
జడనిండాకమలాలు - అలకరించిన - సీతమ్మను - చూచాను ||నా||
కమలాలరేకులకండ్లతో - చల్లగా నన్ను చూచే -
చల్లని తల్లిని చూచాను ||నా||
కమలాలరంగు చీరకట్టి - కళకళలాడుతూ -
నన్ను దీవించే - సీతమ్మను చూచాను ||నా||
సర్వమర్పించాను - తల్లిపాదాలపై -
సరోజాలుంచి - సౌభాగ్యముకోరాను ||నా||

**287.** కోరికలు తీర్చే - కోటిపూల పూజిత -
కరుణించవయ్యా మమ్ము కౌసల్య తనయా ||కో||
నిన్నేనమ్మాము - నీ పాదాలు పట్టాము -
నీవు తప్ప మాకెవరు స్వామి ||కో||
పద్మనాభా - పద్మదళాక్షా - పద్మపూజిత -
పట్టిన పట్టు - విడువమయ్యా ||కో||
సర్వము నీవే అన్నాము - సర్వమర్పించాము -
సరోజాక్షా - సంరక్షించు స్వామి ||కో||

**288.** లాలి ఊయరే రఘువీరునకు - లలనలందరూ ||లా||
లాలిపోసింది కౌసల్యతల్లి - లాలికొచ్చాడు లావణ్యుడు ||లా||
లాలిలాలి లావణ్యరామ - లాలిపాడేము లాలి ఊగయ్య ||లా||
లాలి ఊగి ఊగి సరోజాక్షు - లలనలందరిని దీవించేవు నిద్రలో ||లా||

**289.** చల్లయ్యా నీ చల్లని చూపులు - మాపై శ్రీరామచంద్రా -
నీ చరణాలు వీడక పట్టేము ||చ||
కురిపించవయ్యా - నీ కరుణమాపైన - శ్రీరామచంద్రా -
నిన్నుకొలిచి - పూల పూజించేము ||చ||
ఉంచవయ్యా నీ అభయహస్తము మాపైన - శ్రీరామ చంద్రా -
నిన్ను ఆనందపరిచేము. సరోజాల అలంకరించి ||చ||

290. శ్రీరామ శ్రీరామ జయజయరామ
సకలజన ప్రియ జయ జయ జయ రామ ॥శ్రీ॥
శ్రీరామ శ్రీరామ ముద్దు రామ –
కౌసల్యప్రియపుత్ర ముద్దులరామ ॥శ్రీ॥
శ్రీరామ శ్రీరామ శృంగారరామ –
సీతమ్మ ప్రియనాథా శృంగారరామ ॥శ్రీ॥
శ్రీరామశ్రీరామ భక్తపాలరామ –
శ్రీరామ శ్రీరామ అంజనీసుతప్రియరామ ॥శ్రీ॥
శ్రీరామశ్రీరామ శూరవీరరామ –
శ్రీరామ శ్రీరామ శిష్టజనప్రియరామ ॥శ్రీ॥
శ్రీరామ శ్రీరామ సరోజపూజితరామ –
శ్రీరామ శ్రీరామ సర్వాంతర్యామిరామ ॥శ్రీ॥

291. మంగళమూర్తికి శ్రీరామమూర్తికి మంగళం శుభ మంగళం ॥మం॥
కారుణ్యమూర్తికి కౌసల్యతనయునకు – మంగళం జయమంగళ ॥మం॥
సర్వాంతర్యామికి – సరోజాక్షునకు – మంగళం నిత్యమంగళం ॥మం॥
మంగళం శుభమంగళం జయమంగళం –
సదామంగళం నిత్యమంగళం – మంగళం – మంగళం ॥మం॥

292. రామమంత్రము మదిలోనిలిచే రామమంత్రము ॥రా॥
శ్రీరామమంత్రము – రఘురామమంత్రము –
జయరామమంత్రము ॥రా॥
పలుకగ పలుకగ పరవశమిచ్చే ॥రా॥
వినగ వినగ వీనులవిందగు ॥రా॥
తలవగ తలవగ తనివి తీర ॥రా॥
రామరామశ్రీరామ జానకిరామ అని అనగ అనగ ఆనందమిచ్చే ॥రా॥
సర్వమర్పించి, సరోజాలు పూజచేయ స్వర్గానందమిచ్చె ॥రా॥

293. శరణుకోరాను నీ చరణాలు పట్టాను -
పట్టిన పట్టు వీడనునే - పట్టాభిరామ ॥శ॥
నీ పదములే పాడేను - నీ పాదాలే పట్టేను -
పట్టువీడను నే - పట్టాభిరామ ॥శ॥
శరణన్నవారికి శరణొసగే -
శరణాగతవత్సల - నాకు - శరణొసగుమయ్యా సరోజాక్షా ॥శ॥

294. రాముని నమ్మువారము - మేము - శ్రీరామునేనమ్మువారము ॥రా॥
చిన్న ఉడుత నమ్మలేదా - జటాయువు నమ్మలేదా
వారికి స్వామి కైవల్యమివ్వలేదా ॥రా॥
శబరవ్వ అంజనీసుతులు - నమ్మలేదా -
స్వామివారికి - స్వర్గానందమివ్వలేదా ॥రా॥
సుగ్రీవు విభీషణులు నమ్మలేదా -
వారికి స్వామి - పరమానందమొసగలేదా ॥రా॥
భక్తుల పాలించు - భక్తాగ్రేసరా నిన్నేమని -
పొగడుదుము స్వామి నా సరోజ పుష్పము స్వీకరించు ॥రా॥

295. లాలి రామచంద్రలాలి - శ్రీరామ రఘుకులతిలక
జోజో రాజీవలోచన జోజోజోజో ॥లా॥
రత్నాలమూట జోజో - రఘువంశనాథా జోజోజోజో ॥లా॥
సప్తస్వరముల నీకు లాలిపాడేము - చల్లగా నిద్రపో -
సరోజాక్ష రామ జోజోజోజో ॥లా॥

296. నా మనస్సే ఒక సరోవరం - నా సరోజ పుష్పమే -
నీకు పీఠము రారా శ్రీరమణా ఆసీనుడవుకా ॥నా॥
నాగానమే నీకు పిలుపు - నా ప్రార్థనే నీకు స్వాగతం -
రారా శ్రీరామా నన్ను దీవించురా ॥నా॥
నా హృదయమే నీకు శేష తల్పము - పవళించి
సేదదీర్చుకోరాదా - శ్రీరామ నన్నాశీర్వదించి ॥నా॥

297. మనసా మరవకు శ్రీరామనామము మనన చేయ మరవకు ॥మ॥
శాంతినిచ్చి, సుఖమునిచ్చి - స్వర్గానందమిచ్చు శ్రీరామ నామము ॥మ॥
రామరామశ్రీరామ మా అయ్య మమ్మేలుమయ్యా మా అయ్య అన ॥మ॥
సుఖదుఃఖములలో స్మరించ స్మరించ శాంతి నొసగు
సరోజాక్షుని నామము ॥మ॥

298. రఘునందన రఘునందన రారా - ఇటురారా మొరవినరా ॥ర॥
మొరవినే మొనగాడవని - మైథిలి నాథుడవని - మొరపెట్టితి ॥ర॥
మొరవినే మంచివాడవని - మనసారనమ్మి - నీమొరపెట్టితి ॥ర॥
మొర ఏమి లేదు భయపడకు - మనసున నీవునిలవాలని సరోజాక్షా॥ర॥

299. శుభముకల్గెనూ సీతమ్మ పూజపండెను ॥శు॥
శివవిల్లువిరిచెనూ రాముడు సీతమ్మ పులకరించెను ॥శు॥
మాలపట్టెనూ తల్లి శ్రీరాముని చెంతచేరెను ॥శు॥
మేడలో మాలవేసెనూ రామునికి పాదాభివందన చేసెను ॥శు॥
పుడమి పొంగెనూ పుత్తడి బొమ్మకు పెండ్లి ఆయెను ॥శు॥
దేవతలు ధన్యోస్మి పలికిరి - దంపతులపైన సరోజాలు చల్లిరి ॥శు॥

300. శ్రీరామానీభజనలే భక్తితో చేసేము మమ్ముమరువకు ॥శ్రీ॥
రామ రామ రామ రామ
కౌసల్యారామకోదండరామ - కనకాంబరధారీ కస్తూరీతిలక ॥శ్రీ॥
కీర్తనలు పదములు భజనలే మరువక విడువక భక్తితో పాడేము ॥శ్రీ॥
రామ రామ రామ రామ
సూర్యవంశరాజ సర్వపాలక - సర్వమంగళకర సరోజాక్షా ॥శ్రీ॥

301. సీతమ్మ పవళించె పంచవటి ముందట చెట్టు క్రింది అరుగుపై ॥సీ॥
చెట్టుమీది కోకిలలు జోలపాటలు పాడ -
చల్లగా నిద్రపోయె వనలక్ష్మి ॥సీ॥

శ్రీరాముడు దుఃఖించె పట్టపురాణి -
పవలించిన పట్టుపాన్పును చూచి ||సీ||
నా అర్ధాంగి ఎంత సహధర్మచారిణి అని
ఆనందపడి దీవించె సౌభాగ్యవతిగా సరోజాక్షుడు ||సీ||

302. మనస్సునిండా నిన్నే నిలుపుకొని పిలిచేను -
రామయ్య మా ఇంటికి రావా రావా
రామయ్య రా రా రా రా రామయ్య అని పిలిచెను ||మ||
పూలు పండ్లుకోసి ఉంచేను - పూలతో పీఠము అమర్చేను
రుచిగలపండ్లు నీకు ఆరగింపుచేయ కోరి ఉంచేను ||మ||
పాదాలు కడిగి సరోజాల పూజించేను సర్వమర్పించి
సాష్టాంగము చేసేను. పరగున రావయ్య - మాపాలిరామా ||మ||

303. ఊయరే ఇక్ష్వాకుల రాజునకు ఊయల మెల్లగా ఊయరే ||ఊ||
బొజ్జనిండా పాలబువ్వతిని అలసినాడు బుజ్జిరాజు ||ఊ||
బుడబుడదోగాడి తమ్ములతో ఆడి ఆడి అలసినాడు ||ఊ||
తల్లులతో దోబూచులాడి నవరత్నాలు రాల నవ్వినవ్వి అలసినాడు ||ఊ||
సద్దుచేయకండి సర్వమేలు సరోజాక్షుడు చల్లగా నిద్రపోవ ||ఊ||

304. వింతవింతగా పూలన్ని వికసించె - విశ్వరూపుని భక్తితో పూజించ ||విం||
తీయతీయగా పండ్లన్ని పండె - త్యాగమూర్తికి భక్తితో తినిపించ ||విం||
గాన మాధుర్యముగా కోకిలలుపాడే -
కోవిదుని భక్తితో కొనియాడ ||విం||
కిచకిచలాడుతూ చిలుకన్నీదాగిడె -
చిద్విలాసుని భక్తితో పారవశ్యమున ||విం||
సృష్టియంతా నిండిన సరోజాక్షునికి -
సర్వమర్పింతునే సంతోషముగా ||విం||

305. భద్రాద్రికొండ ఎక్కి బంతిపూల పాన్పు మీద పరుండిన చాలునా
శ్రీరామ - నామనవి వినరావా శ్రీరామ ॥భ॥
సీతమ్మ నీ ప్రక్క నుండి చిలకలు చుట్టి తినిపిస్తూ వుంటే చాలునా
శ్రీరామా నామొరవినరావా శ్రీరామ ॥భ॥
నీ సరసాలు చాలించి నన్నేల రావయ్యా సరోజాక్షా
నిన్ను తలచి తలచి తప్పించుచున్నాను కదయ్యా దయామయా ॥భ॥

306. నీదయ నాపై ఏలరాకున్నదో తెలియకున్నదే శ్రీరామ ॥నీ॥
నీవు దయామయుడవని కరుణా స్వరూపుడవని
వేనోళ్లవింటినే శ్రీరామ ॥నీ॥
రక్షింపు రక్షింపుమంటే రయ్ రయ్‌న వచ్చేవంట
పాదాలు కడగాలంటే పరుగున వచ్చేవంట శ్రీరామ ॥నీ॥
నీవు సర్వపాలకుడవని సరోజాక్షుడవని -
సర్వజనులుపొగడ - విన్నాను శ్రీరామ ॥నీ॥

307. సిగ్గాతున్నదే చెల్లి ఏమని చెప్పేను -
శ్రీరాముని కొంటె చూపుల విచిత్రము ॥సి॥
వయ్యారముగా చందనము పోశానే చెల్లి -
ఆచందనముతీసి ముఖమంతాపులిమి కొంటెనవ్వులు నవ్వేనే ॥సి॥
పూలపాన్పు అమర్చితినే చెల్లి - ఆ సరోజ పుష్పము తీసి
తలలో ముడిచి - కౌగిలించి - కిచకిచలు పెట్టేనే ॥సి॥

308. పూలపానుపు మీద పవళించెనూ -
పట్టాభిరాముడు పట్టపురాణికై ॥పూ॥
పన్నీరు చందనము వింజామర చేకొని వింతవింతగా
సింగారించి వచ్చె వయ్యారి నడకతో వైదేహి ॥పూ॥
చందనము పూసి - పన్నీరు చల్లి వింజామర వీచి సేదదీర్చి
సిగ్గులొలుకుచు పవళించె - సీతమ్మ శ్రీరాముని ప్రక్కను ॥పూ॥

సరోజ పుష్పము చేకొని - సీతమ్మ బుగ్గను చరిచె
శ్రీరామచంద్రుడు సంతోషముతో ॥పూ॥

309. నీ పాదధూళినే కోరేను ప్రసాదించవా పావనరామా ॥నీ॥
నీ అభయహస్తమే నేకోరేను అందించవా అయోధ్యరామ ॥నీ॥
నీ ఆదరింపునే కోరేను అనుగ్రహించవా ఆనందరామ ॥నీ॥
నీ దీవెనలనే కోరేను - దయ చూపవా - దశరథరామ ॥నీ॥
నీ సుందర రూపమునే - చూడకోరేను -
సంప్రాప్తించవా సరోజాక్షారామ ॥నీ॥

310. నీ నగుమోము - నే చూచేదెప్పుడో - శ్రీరామచంద్రా ॥నీ॥
గోరుముద్దలు నీకుపెట్టి - కిల కిల నవ్వ - చూచేగా కౌసల్య ॥నీ॥
తీయని పండ్లు నీకు తినిపించి - నీచిరునవ్వు చూచి
ఆనందపడెగా శబరమ్మ ॥నీ॥
సరోజ పుష్పము నీ పాదాలపై ఉంచెద -
నీ చిద్విలాసము చూపవా శ్రీరామచంద్రా ॥నీ॥

311. పూల మంగళహారతి - మహారాజు - మేఘశ్యామునకు ॥పూ॥
కర్పూర హారతి - కోసలకోవిదునకు -
శుభహారతి శుభాంగ శోభితునకు ॥పూ॥
సర్వమంగళ హారతి - సరోజ పూమాలాకారునకు ॥పూ॥

312. ఘల్లున విసరిరి బంతిని చెలికత్తెలు సీతమ్మపై ॥ఘ॥
చెంగున ఎగిరి పట్టేను బంతి జానకి
శ్రీరాముడు చూచె పొదరిండ్లవెనకనుంచి మిధిలాపురపుత్రిని ॥శ్రీ॥
మనమున నిల్పుకొనె వైదేహివయ్యారినడకల అందచందాలను ॥మ॥
సీతమ్మ ఓరగా చూచె శ్రీరాముని
దివ్యతేజమునకు చకితురాలై ॥మ॥
లోక కల్యాణమునకు ఇదేనాంది అని దేవతలు చల్లిరి సరోజాలు ॥ఘ॥

313. రామయ్య రాముడు మామంచి రాముడు
మమ్మేలుకొనేటి బహుమంచి రాముడు ॥రా॥
పిలువగానే వచ్చి ప్రక్కనుంటాడు -
చప్పట్లు కొట్టగానే చప్పున వస్తాడు ॥రా॥
భక్తితో భజించగానే ప్రక్కనుంటాడు -
పూలుతో కొలవగా మన ప్రార్థన వింటాడు ॥రా॥
సర్వమర్పిస్తామంటే సాక్షాత్కారిస్తాడు
ఒక్క సరోజ పుష్పమైన చాలు మా మంచి రామునకు ॥రా॥

314. శరణు శరణు శ్రీరామ చంద్ర శరణు ॥శ॥
శరణు శరణు రఘువీర పుత్ర శరణు ॥శ॥
శరణు శరణు దశముఖ మర్ధనా శరణు శరణు ॥శ॥
శరణు శరణు హనుమంతు సేవితాశరణు శరణు ॥శ॥
శరణు శరణు సత్యపరిపాలకా శరణు శరణు ॥శ॥
శరణు శరణు భద్రాదిరామా శరణు శరణు ॥శ॥
శరణు శరణు సరోజ పూజితా శరణు శరణు ॥శ॥

315. భజనలు చేయవే ఓ మనసా
శ్రీరాముని భజనలు చేయవే మనసా ॥భ॥
భూపుత్రీపతి భజనలు చేయవే -
భక్తపాలుని భజనలు చేయవే ॥భ॥
శ్రీరాముని భజనలు చేయవే ॥భ॥
సీతాదేవిపతి భజనలు చేయవే
సర్వపాలుని భజనలే చేయవే మనసా
శ్రీరాముని భజనలే చేయవే ॥భ॥
సరోజాక్షుని భజనలు చేయవే -
సర్వావస్థల సరోజాక్షుని భజనలే చేయవే
శ్రీరాముని భజనలే చేయవే మనసా ॥భ॥

316. నీలమేఘుని ఓరకంట చూచెకదా మా జానకి ॥నీ॥
మురిసి మురిసి లోలోన నవ్వుకొనె మా జానకి ॥ము॥
చెలికత్తెలతో రహస్యాలు చెప్పెకదా మా జానకి ॥చె॥
పరుగున పరుగున పోయి గౌరమ్మకు విన్నవించె మా జానకి ॥ప॥
సరోజాలర్పించి సాష్టాంగాలు చేసే గౌరమ్మకు జానకి ॥స॥
కోదండపాణి చేపట్టె లోకకల్యాణమాయె మా జానకి ॥కో॥

317. కాలి అందెలు ఘల్లుఘల్లుమన పరుగన రారా బుజ్జి రామయ్య ॥కా॥
లక్ష్మణ, భరత, శత్రుఘ్నులు నీతో ఆడ బంతితెచ్చుకున్నారు రారా ॥కా॥
బంతి ఎగరేసి సోదరులు నలుగురు ఎగిరెగిరి ఆడిరి ఆనందంతో ॥కా॥
దశరధరాజు వచ్చె కౌసల్యతో చూచి ఆనందంతో మురిసిరి ॥కా॥
సరోజాక్షుడు సోదరుల కూడి పాదాభివందనం చేసె
తల్లితండ్రులకు ॥కా॥

318. పన్నీట జలకమాడె సీతమ్మ చెలికత్తెలతో కూడి కిలకిలలాడుతూ ॥ప॥
పునుగు, జవ్వాజి సుగంధము తెచ్చి జడ అంతా అలిమిరి చెలికత్తెలు ॥ప॥
కనకాంబరము చీరకట్టి పసుపు రవిక తొడిగిరి సీతమ్మకు ॥గ॥
ముక్కుకు ముక్కెర, చెవులకు ఝుంకీలు,
చేతులకు రవ్వలగాజులు తొడిగిరి
వంకీలు వడ్డాణము కాళ్లకు అందెలు తొడిగి
జడకు పూలు కుట్టిరి ॥వం॥
మెడకు కాసులమాల రవ్వల అడ్డిగె,
అలంకరించి దృష్టి తీసిరి చెలికత్తెలు సరోజాక్షుడు వచ్చె
సిగ్గులొలుకు సీతమ్మను చూచి
బుగ్గమీద చిటికలేసి చిరునవ్వునవ్వె ॥స॥

319. కాళ్లకు గజ్జెలు కట్టి – ఘల్లు ఘల్లుమనుచు నాట్యము ఆడుచు
రాముని పదములు పాడెను భక్తితో పరవశమొందెను

చక్కని పూలను కట్టి భక్తితో పూజలు చేసి నైవేద్యమొసగి
రాముని పాదాలు పట్టేను భక్తితో పరవశమొందేను ॥వ॥
సరోజాక్షుడా సర్వపాలుడా అని గొంతెత్తి పిలిచి మనసారా కొలిచెను
రాముని మనమున నిలిపెను భక్తితో పరవశ మొందేను ॥స॥

320. రండి రండి మగువలారా పడతులారా చెలువలారా
పరుగు పరుగున రండి రండి ॥రం॥
సీతమ్మ పసుపు రవిక తొడిగి – కుంకమ చీరకట్టి
కుందనపు బొమ్మగా తేజరిల్లుతున్నది ॥రం॥
మంచిపూలు తెచ్చి జడలో ముడవండి –
పసుపుకుంకుమ తెచ్చి పాదాల పూసి బొట్టు పెట్టండి
సరోజాలు తెచ్చి పీఠమమర్చండి – ఆసీనురాలుగా చేసి
అభయహస్త కుందనపు బొమ్మకు సాష్టాంగాలు చేసి
సౌభాగ్యము కోరండి ॥రం॥

321. రేయి పగలు నిన్నే స్మరించాలని వుంటుంది చేతకాదు
దయామయా దయాసింధూ దయ చూపవా ॥రే॥
మనసున నిలువమని మరీ మరీ కోరేను కరుణ చూపవా
కరుణామయా కరుణసింధూ ॥రే॥
సర్వము తెలిసిన సరోజాక్షా – సదా సదా నిన్నే తలవాలని ఉంది
నన్ను సంరక్షించు సర్వేశ్వరా ॥రే॥

322. ఘల్లు ఘల్లు మొలనూలు గజ్జలతో ముద్దుల
రాముడుగా వచ్చునా నా ఆశతీర్చు ॥ఘ॥
టప టప బాణాలు వేయుచు –
వీరాధివీరుడుగా కోదండపాణియై
వచ్చునా నా కనుల పండుగగా చూడ ॥ట॥
పటపట విల్లువిరచి సీతమ్మ మెడలో సరోజమాల వేసి

సీతమ్మ వచ్చునా నా మనస్సు ఉప్పొంగ ఎటు వచ్చు
నా రాముడు ఎట్లు వచ్చు శ్రీరాముడు
ఎప్పుడు వచ్చు జయ రాముడు నా మనోరథము నెరవేర్చ ॥ఎ॥

323. సీతమ్మ మాయమ్మ శృంగారపు బొమ్మ జనకరాజు
ముద్దుల ముత్యపు బొమ్మ ॥సీ॥
సీతమ్మ మాయమ్మ శృంగారపు బొమ్మ
శ్రీరాముని ఒడిలోని వయ్యారపు బొమ్మ ॥సీ॥
భక్తులపాలిట బంగారపు బొమ్మ –
సీతమ్మ మాయమ్మ శృంగారపు బొమ్మ ॥సీ॥
సర్వజనులు పూజించు సరోజాల బొమ్మ ॥సీ॥

324. రామా నీవు కాక నన్నెవ్వరు కాచేరయ్యా ॥రా॥
కారుణ్యరామా కృపానిధిరామాకావుమయ్యా ॥రా॥
అహల్య శబరి, కాకాసుర, జటాయువుల కాచావు అభయహస్త ॥రా॥
సర్వమునీవై భక్తుల కాచే సరోజాక్షా కావుమయ్యా ॥రా॥

325. రావమ్మ రా రఘువీరుని పత్నిరా మమ్ము రక్షించ రావమ్మరా ॥రా॥
మా ఇంటి ముందరి రంగు ముగ్గులపై నీ పాదాలు ఉంచు ॥రా॥
మా ఇంటి మామిడి తోరణముపై నీ చల్లని చూపు నిల్పు ॥రా॥
మా ఇంటి అమర్చిన పీఠమలంకరించ నీకాలి మువ్వల రవళులతో ॥రా॥
నా సరోజ పుష్పాల పూజలందుకొని
నీ స్మరణతో పరవశించ ఆశీర్వదించ ॥రా॥

326. వందనాలయ్య వాల్మీకి రామా వాయునందన పూజిత –
విభీషణాప్రియ వందనాలు వందనాలు ॥వం॥
కోటిదండాలయ్యా – కౌసల్య తనయా – కోదండపాణి
కృపాసాగరా – కోటిదండాలు – కోటిదండాలయ్యా ॥వం॥

దశకోటి దండాలయ్యా - దశరథ తనయా
దండకారుణ్య దయాసాగరా - దశకోటి దండాలు,
దశకోటి దండాలయ్యా ||దం||
సాష్టాంగాలయ్యా సాకేతవాసా, సరోజపూజిత
సారంగపాణి, సాష్టాంగాలు స్వామి సాష్టాంగాలయ్యా ||దం||

327. నీ సమానమెవరయ్యా నీరజాక్షా చెప్పవయ్యా చెంగలరాయ ||నీ||
దశరథ కౌసల్యలు నీ తల్లితండ్రులే ||నీ||
లక్షణ భరత శత్రఘ్నులు నీ సోదరులే ||నీ||
జనకరాజపుత్రి నీ ధర్మపత్ని ఆయె ||నీ||
అంజనీసుత శబరి చిన్న ఉడుత నీ భక్తులాయె ||నీ||
మల్లెజాజి సరోజపుష్పాలే నీకు మాలలు కదా ||నీ||

328. ఇంకేమి నిన్ను నేను కోరలేదు - శ్రీరామ విడువక
నా మదిన నిల్చిన చాలునయ్యా శ్రీరామ ||ఇం||
ధనధాన్యాలు నిన్ను నేను కోరలేదు - శ్రీరామ విడువక
నీవు నాదగ్గరున్న చాలునయ్యా శ్రీరామ ||ఇం||
పంచభక్ష పరమాన్నాలు కోరలేదు శ్రీరామ.
నీ పాదపూజ దొరికిన చాలునయ్య శ్రీరామ ||ఇం||
సర్వము తెలిసిన సరోజాక్షుడవు నీవె కదా శ్రీరామ -
నన్ను నీవు ఏలుకున్న చాలు శ్రీరామ ||ఇం||

329. ముద్దుల రామయ్య - మురిపాల రామయ్య -
పరుండరావయ్య పూలతొట్టిలో ||ము||
ఘుమఘుమలాడేను పూలతొట్టి - కిలకిలలాడేము
నీ చిరునవ్వు చూచి పరుండ రావయ్య పూలతొట్టిలో ||ము||
సరోజాక్ష రామ సార్వభౌమ రామ -
సర్వమంగళరామా సంరక్షించు రామా
అని జోలపాడేరు పరుండ రావయ్య పూలతొట్టిలో ||ము||

330. రఘుకులనందన జానకీవల్లభ భక్తపరిపాల జైజైలయ్య నీకు జైజైలు ॥ర॥
సూర్యవంశజ సీతాపతీ సత్యపరిపాలా జైజైలయ్యా నీకు జైజైలు ॥ర॥
వీరాధివీరా వైదేహీపతి విశ్వపాలా జైజైలయ్యా నీకు జైజైలు ॥ర॥
సంరక్షక సీతాదేవిపతి సరోజాక్షా జైజైలయ్యా నీకు జైజైలు ॥ర॥

331. మేలుకో మహారాజా మేలుకోరాదా -
మంగళ వాద్యాలు నీకై స్వాగతము పలుకుతున్నా ॥మే॥
తలంటి స్నానము చేయించ తరుణులు
పవిత్రజలాలతో వేచి ఉన్నారు ॥మే॥
సుగంధ ద్రవ్యాలతో నీకు సొగసు చేసి -
సొంపుగా నిన్ను సింహాసనముపై కూర్చుండబెట్టేరు ॥మే॥
రామయ్య రామయ్య మా అయ్యరామా -
సదామమ్ము రక్షించు అని సరోజాల పూజించేరు ॥మే॥

332. రామరామ అనరాదా - శ్రీరాముని మనమున నిల్పుకోరాదా ॥రా॥
అనగా అనగా మనస్సు ఆనందంతో
నిండుకదా మనస్సున నిల్పుకోరాదా ॥రా॥
శ్రీరాముడు మనస్సున నిల్పిన కలతలు తీరుకదా
మనస్సున నిల్పుకోరాదా ॥రా॥
రామరామ అని సరోజకుసుమాలు అర్పించరాదా
శ్రీరాముని మనస్సున నిల్పుకోరాదా ॥రా॥

333. వెడలెగా వైదేహి సౌమిత్రితో కోదండపాణి ॥వె॥
నార వస్త్రములు కట్టి ముగ్గురు ముందుకు సాగిరి వనమున ॥వె॥
పక్షులు పలికె స్వాగతము, కోకిలలు పాడె సుస్వాగతము
నెమలులు పురివిప్పి సాష్టాంగము చేయ ॥వె॥
రాజిల్లె రాజీవలోచనుడు సరోజాక్షి చెంతన
కులుక సౌమిత్రి తోడు రాగా ॥వె॥

334. రామచంద్రప్రభు నీకు ఇంత కోపమేలనయ్యా ॥రా॥
మంచి గంధము పూసిన పన్నీరు చల్లేనయ్యా ॥రా॥
నీ కోపమంత చల్లార నీ పాదసేవ చేతునయ్యా ॥రా॥
మంగళహారతి పట్టినీకు – క్షమియింప కోరేనయ్యా
శాంతించు సరోజాక్షా నీ స్మరణతే చేసేనయ్యా ॥రా॥

335. వినరండి వినరండి – శబరమ్మకథ వినరండి ॥వి॥
రాత్రి పగలు ఎదురుచూచె శ్రీరామునికై అవ్వ ॥వి॥
అక్కడ ఉన్నాడు ఇక్కడ ఉన్నాడని పరుగులు తీసె ॥వి॥
చెట్లెక్కి చూచె – గుట్టలెక్కిచూచె – ప్రకృతి నంతాఅడిగె ॥వి॥
గుడిసె అలికి ముగ్గుపెట్టి మామిడి తోరణాలు కట్టి రామునికై ॥వి॥
పూలు పండ్లు కోసి తియ్యనిపండ్లని – జాగ్రత్త చేసె ॥వి॥
వచ్చె ఒకనాడు సోదరునితో సరోజాక్షుడు ఎంగిలి పండ్లుతినె ॥వి॥
అవ్వ పొంగిపోయె ఆనందంతో పాదాలపై వ్రాలి పరమపదము కోరె ॥వి॥

336. సప్తస్వరముల నిన్ను కొనియాడి పాటలు పాడ
నే త్యాగయ్యను కానైతి నేనేమి చేతు శ్రీరామ ॥స॥
నీకు మందిరము కట్టించనే రామదాసును
కానైతి నేనేమిచేతు శ్రీరామచంద్రా ॥నీ॥
నీ పాదాలు కడిగి పడవనెక్కించ –
నే గుహరాజును కానైతి నేనేమి చేతు శ్రీరామ ॥నీ॥
నా హృదయములో దాచి మనసార పూజించ
హనుమంతును కానైతి నేనేమిచేతు శ్రీరామచంద్రా ॥
నాకేమి చేతకాని అంధురాలను –
నా తప్పులు మనించి – పూజలందుకొని.
నీలో చేర్చుకోవా సరోజాక్షా ॥నా॥

337. ఏమయ్య రామయ్య మాఅయ్యరామ

ఎంతటి వాడవయ్యా ఎక్కడున్నావయ్యా ||ఏ||

ఇక్కడున్నావంటారు - అక్కడున్నావంటారు -

నాముందరున్నావంటారు

వెనుక ఉన్నావంటారు - నాకంటి ఎదుటే ఉన్నావంటారు -

కనపడవేమయ్యా ||ఏ||

నేచేసిన పాపమో - నేచేసిన తప్పులేమో - నా పూజాఫలమేమో

నా ఖర్మమేమో నాకంటికి కనపడవాయె - నేనేమిచేతు సరోజాక్షా ||ఏ||

338. ఓ బంగారు పిలుపు వినాలె –నీ బంగారు పలుకు వినాలె

నీ భక్తులమై పోవాలె రఘురామ శ్రీరామ జయరామా ||ఓ||

నిన్ను కనలార కనాలె - నీకరుణనే పొందాలె

నీ భక్తులమై పోవాలె - రఘురామా శ్రీరామ జయరామ ||ర||

నీ స్మరణనే స్మరించాలే - నీకు సరోజాలనే అర్పించాలె

నీ భక్తులమై పోవాలె - రఘురామ శ్రీరామ జయరామ ||ర||

339. రామ ఎంత ఎత్తు ఎగిరేను నేనిన్ను పట్టను ఎంత ఎత్తుఎగిరేను ||రా||

దొర్లిదొర్లి ఎగిరాను - దుమికి దుమికి ఎగిరాను నిన్ను -

పట్టలేక దిగజారుతున్నాను ||రా||

దీనబంధు దివ్యమూర్తి దిగ్విజయా -

దాయామయా దయచూపవయ్యా

దాశరధి కరుణాపయోనిధీ ||రా||

సదా నిన్నే పూజించాను సర్వము నీవని నమ్మాను

సరోజాలు చేకొని సర్వావస్థల నిన్ను స్మరించుచున్నాను ||రా||

340. దశరథ ముద్దుల బాల - సూర్యవంశరాజ - సాష్టాంగాలు స్వామి ||ద||

కౌసల్య గోరుముద్దుల స్వామి

రఘువంశరాజ నమస్కారములు స్వామి ||కౌ||
సీతాదేవమ్మ ప్రియపూజిత - పట్టపురాజ దండాలు స్వామి ||సీ||
హనుమంతుని హృదయ పూజిత - భక్తులరాజ పాదాభివందనాలు||భ||
సర్వజనుల సరోజపుష్పాల పూజిత - సదా సాష్టాంగాలు స్వామి ||స||

341. కలగంటి కలగంటి నే సీతారాముల కలలో కంటి ||క||
రా సీతా రా - లక్ష్మణుడు పూలతీగలతో ఊయల అమర్చాడు
రా అని రాముడు పిలువగా వింటి ||క||
కోయలమ్మలు లాలిపాడుతున్నాయి ఊయలలూగేము రా
అని పిలువగా వింటి ||క||
మనల ఆనంద పరచ నెమళ్లు నీకు సరోజపుష్పాలు
సమర్పించుచున్నాయి అనగా కలకంటి ||క||

342. రాముని తలవండి శ్రీరాముని కలవండి ||రా||
కోటిపూలతో రాముని కొలవవలెనా -
ఒక్క పూవేచాలు కారుణ్యరామునకు
కోటినామముల తలవవలెనా - రాముని -
ఒక్క రామనామమే తారకనామముకదా ||రా||
రామరామరామ అన్న ఒక్కపిలుపు చాలదా -
పావనమూర్తి కరుణామూర్తిని పిలువను ||రా||
సర్వమర్పించవలెనా - సూర్యవంశమునకు -
ఒక్క సరోజపుష్పము అర్పించిన చాలదా ||రా||

343. తళుకు బెళుకుల తరుణిని తోడుకొని
దశరథ కొమరుడు తరలివచ్చె అయోధ్యకు ||త||
ఆడిరి పాడిరి పొగడిరి రాముని అయోధ్య అంతా||
దశరథరాజు దండిగ దానము చేసె -

కౌసల్యదేవి కోట్లకోట్ల దీపాలు వెలిగించే కోవెలలో ||కౌ||
సంబరము చూచి దేవతలు చల్లిరి – సరోజపుష్పాలు దంపతులపై ||త||

344. ఎంత ఘనుడవు శ్రీరామ ఎంత భక్తపరాయుణుడవు ||ఎ||
నీ పాదాలు సోకిన చాలనుకున్న అహల్యను నారిగా చేసితివి ||ఎం||
నీ పాదాలే తన భాగ్యమనుకున్న భరతునకు పాదుకలొసగితివి ||ఎం||
నీ పాదధూళి చాలనుకున్న గుహరాజుచే
పాదపూజ చేయించుకుంటివి ||ఎం||
నీ పాదములు వీడనని గట్టిగా పట్టిన
విభీషణునికి శరణ నొసగితివి ||ఎం||
నీ పాదసేవే తన భాగ్యమనుకున్న ఆంజనేయుని
హృదయములో దాగితిని ||ఎం||
నీ పాదాలపై వ్రాలిన చాలనుకున్న నాకు
ఆ భాగ్యమెప్పుడు లభించును సరోజాక్షా ||ఎం||

345. నీ సుగుణములే పాడేను – సుందరాంగా నాకు
దర్శనమివ్వవా సరోజాక్షా ||నీ||
నీ పదములే పాడేను పాపహరణి –
నాపాపాలు బాపరా పావనరామ ||నీ||
నీపూజలే చేసేను –
భక్తులలో నన్ను చేర్చుకో పుణ్యమూర్తి ||నీ||
నీస్మరణలే చేసేను సర్వేశ్వరా –
నాసాష్టాంగాలు అందుకో పుణ్యమూర్తి ||నీ||

346. పండంటి పాపడు పరున్నాడు పూలతొట్టిలో లాలిలాలి ||పం||
కౌసల్యదేవి దృష్టితీసి బుగ్గన చుక్కపెట్టె –
పకపక నవ్వులు చూసేను లాలిలాలి ||కా||

సద్దుచేయకండి చెలులారా నిద్ర కాచాడు
నా చిట్టి తండ్రి లాలిలాలి ||కా||
సరోజపుష్పాల సువాసనతో చక్కటి నిద్రపోయేను
పూలతొట్టిలో లాలిలాలి ||స||

347. నమో నమో శ్రీరామచంద్రా – నమో నమో దశరథ తనయా నమో ||
నమో నమో కౌసల్యపుత్ర – నమో నమో జానకీవల్లభా నమో ||న||
నమో నమో వల్కలధారీ – నమో నమో కోదండపాణీ నమో ||న||
నమో నమో ఋషిజన పూజిత – నమో నమో రాక్షస సంహర నమో||న||
నమో నమో విభీషణ పూజిత – నమో నమో హనుమత్సేవిత నమో ||న||
నమో నమో శ్రీరామచంద్రా– నమో నమో సరోజాక్షా నమో ||న||

348. రామరామ అని అనరాదా
శ్రీరాముని మనసారా పొగడరాదా ||రామ||
సీతారామా అని అనరాదా సీతమ్మతో
శ్రీరామునికి చెప్పమనరాదా
పవనసుత రామా అని అనరాదా ఆంజనేయ
మమ్ము పాలించ చెప్పమనరాదా
సర్వజనుల సంరక్షించు సరోజాక్షా ఇందరితో
చెప్పవలనా మమ్ము సంరక్షించమని రామారామా ||రా||

349. రఘునందన రఘునందన రావా
మమ్ము బ్రోవను రావా ||రా||
నిన్ను వీడను నిన్ను వీడను ||రా||
మావాడవే మావాడవే ||రా||
దయాసింధూ దయా సింధూ ||రా||
కరుణాకర కరుణాకర ||రా||
భక్తపాలక – భక్తపాలక ||రా||

ధర్మపాలక ధర్మపాలక ||రా||
సరోజాక్షా ధర్మపాలక ||రా||
సరోజాక్షా సరోజాక్షా ||రా||
సర్వమంగళకర సర్వమంగళకర ||రా||

350. అభయహస్తులై సీతారాములు నాకిటునటు ఉండగ
దిగులెందుకు నాకు చింతెందుకు ||ది||
కరుణమూర్తులు కౌసల్యకొడుకు కోడలు -
నాకిటునటు ఉండగ ||ది||
దయామయులు - తాపసరక్షకులు -
జానకిరాములు నాకు ఇటునటుఉండగ ||ది||
భక్తపాలుడు ఆంజనేయ ప్రియులు -
సరోజాక్షులు నాకిటునటు ఉండగ ||ది||

351. రావేల రామయ్య ఇది ఏమి విచిత్రము
నిన్ను ప్రీతితో పూజించేము భక్తితో కొలిచేము ||
నిన్ను మదిలో తలచుకొని మన్నింపులు కోరేము ||రా||
మావిన్నపాలు విన్నవించ ఆశతో కాచుకున్నాము ||రా||
నిన్ను పొగడి ప్రార్థించి సాష్టాంగాలు చేయాలని ఉన్నాము
సరోజాలర్పించ సర్వమర్పించ వేచియున్నాము ||రా||

352. పదితలలు రావణుని పట్టుమని చంపి అలసి వున్నావు రామ
రావయ్య పవళించ లాలీ లాలీ ||ప||
వాలిని ఒక్క వేటుతో చంపి అలసివున్నావు రామా
రావయ్య పవళించ లాలీ లాలీ లాలీ ||ప||
భక్తుల విన్నపాలు వినివిని అభయహస్తుడవై అలసివున్నావు రామ
రావయ్య పవళించ లాలీ లాలీ లాలీ ||ప||
నీపాదాలు ఒత్తి సేదదీర్చ సరజాక్షి వేచిఉన్నది రామ
రావయ్య పవళించ లాలీ లాలీ లాలీ ||నీ||

353. రామ రామయని అనరాదా - రాముని పదములే
పాడరాదా - శ్రీరాముని పదములే జయరాముని
పదములే పాడరాదా ||రా||
ఆ పదములోనే తీపి ఉన్నది - ఆ తీపిలోనే శాంతి ఉన్నది
ఆ తీపిలోనే శాంతి ఉన్నది ||రా||
రామరామయని అనరాదా - శ్రీరాముని పాదముల
పట్టగరాదా - ఆ రాముని పాదముల
రఘురాముని పాదముల - జయరాముని
పాదముల పట్టగరాదా ఆ పాదములలో శక్తి ఉన్నది.
ఆ శక్తిలోనే స్వర్గమున్నది ||రా||
రామ రామ అని స్మరించరాదా -
ఆ రాముని స్మరించరాదా - శ్రీరాముని స్మరణలు
రఘురాముని స్మరణలు జయరాముని స్మరణలే చేయగరాదా ||రా||
స్మరణలోన స్వర్గమున్నది ఆ స్వర్గమున సరోజాక్షుని కాననగు ||రా||

354. లాలి లాలి లాలి నల్లని రామునకు లాలి ||లా||
మల్లెపూలు పరుపుపై నల్లని నారాముడు
మెరిసి పోతాడు లాలి లాలి లాలి ||లా||
కనకాంబర పరుపుపై నా నల్లని రాముడు కిలకిల నవ్వుతాడు ||లా||
సరోజపూల పాన్పుపై నల్లని నా రాముడు చల్లగా నిద్రపోతాడు ||లా||

356. జయ జయ రామా శ్రీరామా - జయ జయ రామా జానకిరామా
జయ జయ రామా పట్టాభిరామా - జయ జయ రామా సీతారామా
జయ జయ రామా పావనరామా - జయ జయ రామా మైథిలిరామా
జయ జయ రామా సరోజాక్షా - జయ జయ రామా భద్రాద్రిరామా
జయ జయ రామా భూపుత్రి రామా -
జయ జయ రామా సర్వమంగళ రామా ||జ||

357. సీతమ్మ ఓయమ్మ మాఅమ్మ పలుకమ్మ మాపిలుపు వినవమ్మ ॥సీ॥
రామయ్యను పిలిచిన పలుకకున్నాడు నీవైన పలుక... నావినతివిన ॥సీ॥
జానకీదేవమ్మ జగన్మాతా జలజాక్షీ -
సుందరాంగి సుశీలా సర్వమేలే సరోజాక్షి ॥సీ॥
వినతి ఏమి లేదు విశాలాక్షీ - మీ పాదాలు
పూజించాలి ఇంకేమి లేదు మాతల్లి ॥సీ॥

358. నా మనస్సులోని మందిరమున
నిన్ను స్థాపించ ఆశాయెనయ్యా శ్రీరామ
ఓరామ దారిచూపి ఆశీర్వదించు నాస్వామి ॥నా॥
నా కన్నులలో నీపాదాలు నిలుప ఆశాయెనయ్యా శ్రీరామ
ఓరామ దారి చూపి కరుణించవయ్య నాస్వామి ॥నా॥
నీకు సర్వమర్పించ, నిన్నుచేర ఆశాయెనయ్యా
శ్రీరామ ఓరామ నాకీ కోర్కె ఎన్నడు తీర్చేవు నాస్వామి ॥నీ॥

359. గజ్జలు తెచ్చిరి గలగల గజ్జలు, మువ్వల గజ్జలు,
సీతారాముల పొగడుచు
నాట్యము చేయగ ఆనంద పరచే గజ్జలు తెచ్చితి ॥గ॥
చిడుతలు తెచ్చితి చిట్టిచిట్టి చిడుతలు -
చందనపు చిడుతలు సీతారాముల పొగడుచు
తాళము వేసి భజనలు చేయుగ సంతోషపరచే చిడుతలు తెచ్చితి ॥చి॥
పుష్పాలు తెచ్చితి తళతళ మెరిసే సుగంధ సరోజపుష్పాలు
సీతారాముల పాదాలు పూజించి పరమపదము కోరను ॥పు॥

360. రఘుపతి రాఘవ రఘురామా - దశరథనందన శ్రీరామా ॥ర॥
భక్తపరిపాల భద్రాద్రి రామా - కౌసల్య తనయ కారుణ్యరామా ॥భ॥

సత్యపరిపాల సూర్యవంశరామా – జానకి వల్లభ జగదభిరామా ॥దు॥
దుష్టసంహార దీనబంధురామా – శిష్టరక్షక శాంతమూర్తిరామా ॥దు॥
ధర్మసంస్థాపక దాశరథరామా – సరోజపూజిత సర్వేశ్వరరామ ॥ధ॥

361. కలలో రాముని చూచాను – ఆసుందర రూపము చూచాను ॥క॥
కౌసల్య తనయుని చూచాను – చక్కని ఆరాముని చూచాను ॥క॥
దోగాడుచూ చూచాను – దోబూచు లాడుతూ చూచాను ॥క॥
పాలబువ్వ తింటూ చూచాను –మూతినిండా
పూసుకొని ఉండగా చూచాను ॥క॥
కౌసల్య నవ్వులు చూచాను –
సరోజాక్షుని తుంటరితనము చూచాను ॥క॥

362. తగునా తాపస రక్షక నన్ను చలము చేయ ॥త॥
వయ్యారి వైదేహిని చేపట్టి మురిసిపోతూ నన్ను మరచావా ॥త॥
దయాసింధూ ధర్మప్రభూ దివ్యతేజా దశరథ తనయా రక్షించు ॥ద॥
అంజనీసుతుని హృదయములో దాగి నన్ను మరచావా సరోజాక్షా ॥అం॥

363. పాలబువ్వ రుచికన్నా – శ్రీరాముని పాదసేవలో
రుచి ఎక్కువ తెలుసుకో మనుజ
శ్రీరాముని సేవించి తరించు మనుజా ॥పా॥
గంగా స్నానము కన్న కౌసల్య తనయుని కృపలో
చల్లదనమెక్కువ తెలుసుకో మనుజా
శ్రీరాముని సేవించి తరించు మనుజా ॥గం॥
సరోజాక్షుని సేవలకన్నా స్వర్గానంద మున్నది మనుజ
జపించి భజించి స్మరించి స్వర్గానందమొందవే మనుజా
సేవించి తరించవే మనుజా ॥స॥

364. వైదేహితో కూడి వింతగా వస్తావని
గడపలో కాచుక కూర్చున్నా రామ శ్రీరామ ||వై||
వేచివేచి కండ్లు కాయలు కాస్తున్నవే కాని, కానవైతివి
ఏమి నా ప్రారబ్ధము రామ శ్రీరామ ||వై||
స్మరించి స్మరించి స్మరించి మనస్సు తల్లడిల్లుతున్నదే
కాని కానవైతివి నా ప్రారబ్ధమేమి రామ శ్రీరామా ||వై||
సరోజపుష్పాలు నాచేతిలోనే వాడవలెనా -
నీ పాదాలపై ఉంచ కానరావా
నా ప్రారబ్ధమేమి రామ శ్రీరామ ||వై||

365. రావమ్మ మాయమ్మ సరస్వతీ దేవమ్మ ||రా||
మా పూజలందుకొని మమ్ముబ్రోవమ్మ ||రా||
పుష్పాల పూజింతు భారతి రావమ్మ ||రా||
నీ భజనలే పాడేను భగవతీ రావమ్మ ||రా||
విందారగింప విద్యాదేవి రావమ్మ ||రా||
పీఠము అందించేము వీణాధరి రావమ్మ ||రా||
సరోజమాల అందుకొన సరస్వతీ రావమ్మ ||రా||

366. నీవాడనయ్య నేను శ్రీరామా -
నన్ను వీడకయ్య నీవు శ్రీరామ ||నీ||
భక్తపాలుడవయ్య నీవు శ్రీరామా -
నీ పాదాలు పట్టినవాడ నేను శ్రీరామ ||నీ||
శరణొసగు వాడవయ్య నీవు శ్రీరామ -
శక్తిమేర పూజింతు నిన్ను నేను శ్రీరామ ||నీ||
సర్వమొసగిన వాడనేను నీకు శ్రీరామ -
సరోజపుష్ప పూజితుడవయ్య నీవు శ్రీరామ
నిన్నే నమ్మిన వాడనయ్యా శ్రీరామ -
నీ పాదధాముడనయ్య నేను శ్రీరామ ||నీ||

367. సరోజాక్షీ సుందరాంగీ శుభముల కోరేము కరుణించమ్మా సీతమ్మ ॥స॥
పద్మదళాక్షీ పద్మాసనీ నీపాదాలు కోరేము కటాక్షించు తల్లీ సీతమ్మ ॥స॥
వనజాక్షీ వనలక్ష్మి నీకరుణను వేడేము - కరుణించమ్మా సీతమ్మ ॥వ॥
మీనాక్షీ మందహాసిని మన్నించు మాతప్పులు తల్లీ సీతమ్మ ॥మీ॥
కమలాక్షీ కమలలోచనీ కావవమ్మా మమ్ము సీతమ్మ ॥క॥

368. రామ రామ అనరే శ్రీరామచంద్రుని భజించరే ॥రా॥
చప్పట్లు కొట్టుతూ తన్మయము చెందుతూ రామ రామ అనరే ॥రా॥
తాళరాగములలో పాటలు పాడి-పారవశ్యమున రామ రామ అనరే ॥రా॥
తధికిణతోం అని నాట్యమాడుతూ రాముని మనమున నిలిపి
రామ రామ సరోజపుష్పాల పూజలు చేసి
రోమాంచమున రామ రామ అనరే ॥రామ॥

369. తప్పు తప్పు శ్రీరామ నిన్ను వేడేను క్షమించవా ॥త॥
పిలిచి పిలిచి నిన్ను శ్రీరామా కరుణించ వేడేను కదా రామ ॥పి॥
దయామయా ధర్మప్రభు దశకంఠుని
దునుమాడ్చిన దశరధ తనయా ॥ద॥
సర్వమేలే సరోజాక్షా శ్రీరామా-నా తప్పులు క్షమించ కోరేను ॥స॥

370. రావయ్య శ్రీరామ నా రామా నాసేవలందుకొని దీవించ ॥రా॥
భుజాన ఎత్తుకొని బుజ్జి బుజ్జి వెన్నముద్దలు తినిపించ
ఆశాయె - బుజ్జయ్యర్రావా ॥రా॥
లాలపోసి ముద్దాడి లాలిపాడి నిద్రబుచ్చి
నిద్రలో నీచిరునవ్వులు చూడ
ఆశయె నయ్యా - బుజ్జయ్య రావయ్య ॥రా॥
పాదాలు కడిగి సరోజాల పూజించి మన్నింపు కోరి
తరించాలని ఉంది కోదండపాణి రావయ్య ॥రా॥

సరోజదళనేత్రి, జనకపుత్రీ, జగన్మాతా - మమ్ము బ్రోవరావమ్మ ॥స॥
నీ పాదాలు పూజించ ఆశాయెనమ్మ - దిగి రావమ్మ చూప ॥నీ॥
పద్మాలు తీసి ఉంచా పద్మదళాక్షి (వీక్షిష్టమని)
సరోజాలు కోసుంచా సరోజాక్షి ॥ప॥
నిన్ను నమ్మినానమ్మ నీ దయచూపమ్మ -
నన్ను నీ దరిజేర్చి కాపాడ రావమ్మ ॥ని॥

371. కనుగొంటినయ్యా శ్రీరామ నిన్నే
కరుణాశాలివని నేతెలిసితినయ్యా ॥క॥
మనసుననే మనసార నిలుపుకొంటి నిన్ను -
మైథిలినాథా మహీపతి ॥క॥
దశరథ తనయా దయకలవాడవని -
కోటిదండాలు పెట్టి కోరిదరిచేరితిని ॥క॥
సర్వము నీవేనని సదా నిన్నే కొలవాలని -
సర్వమర్పించితిని నీకే సరోజాక్షా ॥క॥

372. ఊయలలూపేమ రామయ్యా - కిలకిల నవ్వుచు సీతమ్మ ॥ఊ॥
కిలకిల నవ్వెను చిలకమ్మ - కుహూకుహూ పాడెమ కోకిలమ్మ ॥ఊ॥
పూలను తెచ్చెను నెమిలమ్మ -
ఆనందముతో చల్లెను సీతారాములపైన ॥ఊ॥
సాష్టాంగము చేసేను ప్రకృతి అంతా -
సరోజాలు చల్లిరి దేవతలంతా ॥ఊ॥

373. సీతారాములు వచ్చేరు - భక్తితో పూజలు చేసేము ॥సీ॥
ఘనముగ ముగ్గులు వేసేము - మామిడి తోరణాలు కట్టేము ॥సీ॥
చక్కగ స్వాగతము పాడేము - పీఠముపై కూర్చుండ పెట్టేము ॥సీ॥
కమ్మని పండ్లు తినిపించేము - పాదాలు విడువక పట్టేము ॥సీ॥
సరోజపుష్పాల పూజించేము - భక్తితో సాష్టాంగాలు చేసేము ॥సీ॥

374. రఘునందన రఘునందన రారా నన్ను బ్రోవను వేగమే రారా ॥ర॥
చెంతన సీతమ్మ ఛత్రముతో లక్ష్మన్న ఉండగ
ఇరుప్రక్కల భరత శత్రుఘ్నుల కూడి
పాదాల చెంత పవనకుమారునితో రారా ॥ర॥
దశరధనందన రారా – కౌసల్యాపుత్ర రారా –
సూర్యవంశరాజ రారా సుందరాంగరారా –
సరోజాక్షా వేగమె రారా రారా రఘునందన రారా ॥ర॥

375. పల్లకి వచ్చేను – పల్లకివచ్చేను –
సీతారాముల పల్లకి వచ్చేను ॥ప॥
పరుగున రారే పరుగున రారే –
పడతులంతా మీరు పరుగున రారే ॥ప॥
పండ్లనుతేరే – పూలనుతేరే –
సీతారాముల నైవేద్యమివ్వను పరుగునరారే ప॥
హారతులిడరే – పదము పాడరే –
సీతారాముల కొలవను పరుగునరారే ॥ప॥
నాట్యము చేయరే – భజనలు చేయరే –
సీతారాముల సరోజపుష్పాల పూజలు చేయరే ॥ప॥

376. పలుకకున్ననే పోదునా – పట్టాభిరామా –
నిన్ను చేర పరుగు పరుగున వత్తునే కాని ॥ప॥
భక్తపాలుడవే దయామయుడవే –
నీవు పలుకకున్న నేనేటుపోదును రామా ॥ప॥
సాష్టాంగాలు చేతును నీకు – సరోజాల పూజలు చేతు –
నీ పదముల గట్టిగపట్టి విడువను నేను ॥ప॥
నీదయ నాపై ఉంచు – భక్తపాలుడవని కీర్తిగన్న రామా
నీవు పలుకకున్న నేనేటు పోదును రామా ॥ప॥

377. మనసాయె శ్రీరామ - నిన్ను మనమున నిల్పి - నమసా ॥మ॥
మైథిలినాధా - మహీపతి -
మమ్ము కానరావయ్యా - మా పుణ్యరాశిఅన ॥మ॥
శ్రీరామ శ్రీరామ శృంగారరామ - జానకివల్లభ -
జగదోద్ధారకా అన ॥మ॥
సర్వమేలే రామ - సరోజాక్షరామ -
మా మనమున నిల్చి - మమ్ము పాలించు రామ ॥మ॥

378. లాలి శ్రీరామయ్య లాలి రామయ్యా -
లాలి రఘువంశరాజ లాలి శ్రీరామ లాలి లాలి ॥లా॥
పుత్రకామేష్ఠి చేయ - దశరథరాజుకు పాయసము లభించ -
కౌసల్య కిచ్చె లాలి ॥లా॥
పునర్వసు నక్షత్రాన - పుణ్య పురుషుడుగా -
కౌసల్యామాతకు కడుపు పండించిన రామ ॥లా॥
ముగ్గుర తమ్ములతోడ - మురిపించితివి సీతల్లుల -
సరోజాల పూజించ భక్తుల పాలించు శ్రీరామ ॥

380. ఏల రామ నీకేల రామ నాపైన దయ కలుగకున్నదే-ఏలనయ్యా ॥ఏ॥
నా కోర్కె తీర్చ కోటి పూలు కావలెనా -
మరి భక్తితో మనమున నిన్నొక్కసారి స్మరించ చాలదా ॥ఏ॥
నే నిన్ను కోరేది నా మనమున స్థిరముగ నిలుపుకొనుటే కదా -
ఇంత చిన్న కోర్కె తీర్చలేవా నా సరోజాక్షా ॥ఏ॥

381. రఘుకుల వందన, రాజీవలోచన - రఘునాధ
ప్రియవందనం నీకు మా వందనం ॥ర॥
గజ్జెలు కట్టి ఘల్లు ఘల్లుమన - గంతులు వేసి -
భజనలు పాడేము వందనం నీకు మా వందనం ॥గ॥

సూర్యవంశ పుత్ర సత్యపాల సీతాపతి – వందనం నీకు వందనం ॥సూ॥
చిటికలు వేసి-చిందులు త్రొక్కుతు పాటలు పాడి నర్తన చేసేము
వందనం నీకు మా వందనం ॥సూ॥
భద్రగిరివాస – భక్తపరిపాల – భూపుత్రీతి వందనం
నీకు మా వందనం ॥భ॥
సర్వమర్పించి – సరోజాలర్పించి సాష్టాంగాలు చేసేము –
వందనం నీకు మావందనం ॥స॥

**382.** ఏమాయెనో నే సీతమ్మతో చేసిన విన్నపము
శ్రీరామునితో చెప్పమని ॥ఏ॥
సీతమ్మను – సరోజపుష్పాల – భక్తితో పూజించి వేడుకుంటి ॥ఏ॥
పవనకుమారుని పరుగిడిపోయి
శ్రీరామునితో చెప్పమని వేడుకొంటి ॥ఏ॥
చిన్న ఉడుతా నీవైనా చెప్పు – నేకూడా నీవలెనేనని వేడుకుంటి ॥ఏ॥
నా ప్రాప్తమేమో – నాపై – నారాముని దయ
ఎన్నడు కల్గునో తెలియదాయె ॥ఏ॥

**383.** దయచూపకున్న నాపై – దండించవౌనా శ్రీరామ –
ఇంకా నిన్ను వేడుదునే కాని భక్తపాల ॥ద॥
శబరమ్మ నీ దయకై వేచివేచి – పండుబారి – నిన్ను కనుగొనెకదా ॥ద॥
దీనదయాళూ – దయామయా – పిలిచి పిలిచి –
నే పండు బారక మునుపే ఒక్కసారి పలుకవా భక్తపాల ॥ద॥
నా సరోజాలు నీకై కాచి ఉన్నాయి కరుణించు నాపై కమలదళాక్షా ॥ద॥

**384.** రాముని తలచేను – జానకిరాముని కొలిచేను –
శ్రీరాముని పదములే పట్టేను ॥పా॥
శ్రీరాముని మనమున నిల్పి – సదాసదా తలచేను –

శ్రీరాముని పదములే పట్టేను ||రా||

శ్రీరాముని నా మానస మండపమున - ఆసీనుని చేసి

కొలిచేను - శ్రీరాముని పదములే పట్టేను ||రా||

శ్రీరాముని పదములే గట్టిగ పట్టేను -

సరోజపుష్పాల నిత్యము భక్తితో పూజించేను ||రా||

385. తెలియండి మనుజులారా శ్రీరాముని మహిమను తెలియండి ||తె||

శ్రీరాముని మనసారకొలవగ, కనులార కనగలరని తెలియండి ||తె||

శ్రీరాముని పూలతో పూజించ - పుణ్యము ఫలమని తెలియండి ||తె||

శ్రీరామునికి (మంగళ) హారతి పట్టగ -

పాపహరణమని తెలియండి ||తె||

తెలియండి సరోజాక్షుని మనసార స్మరించిన

మనవాడేనని తెలియండి ||తె||

386. పండు ఒలిచి పెట్టెపండు - శబరికి పండుగాయె -

శ్రీరామునిచేర - అవ్వ శబరికి ||పం||

పకపక నవ్వె బోసి నోట అవ్వ - తన ఆశతీరె -

శ్రీరాముని చూడగ అవ్వశబరి ||పం||

రామరామ శ్రీరామ జయజయ రామ జానకిరామ -

అని భక్తితో భజించె అవ్వశబరి ||పం||

సరోజాక్షునికి సాష్టాంగముచేసి -

స్వర్గానందమొందె పండంటి శబరి ||పం||

387. శ్రీరామా నిన్ను కానక నేకలలెన్నో కంటి -

నా కల పండునా రఘురామా ||శ్రీ||

ఓరామ శ్రీరామ దయామయా -

దశరథ సుత దీనబంధూ నా స్వామి నాతండ్రీ ||శ్రీ||

ఎల్లవేళల వేడేను - ఎంతోకోరేను -
నా ఆశ తీర్చినన్ను పాలించు ॥శ్రీ॥
ఓ రామా సీతాపతీ - కరుణాకరా -
కౌసల్యా తనయా కారుణ్యవాలా - సరోజాక్ష - నా రామా ॥శ్రీ॥

388. శ్రీరామ నీ పాదములను - నాచేత పట్టనివ్వవా -
భక్తితో పూజ చేయు ఆశాయెకదా ॥శ్రీ॥
శ్రీరామ సీతమ్మ సింగారించ వేడుకాయె -
అటులనైనా నీ మన్నన పొంద అశాయెకదా ॥శ్రీ॥
నీవు తప్ప నా మదిలో వేరే లేరు -రామా -
నా ఆశ తీర్చి నీ దరిని చేర్చుకో సరోజ పూజిత ॥శ్రీ॥

389. నన్ను విడిచి నీవు కదలిపోకుమా రామయ్య -
నీ నామమునే నే సదా పలుక కోరితి స్వామి ॥న॥
నా తప్పులన్నీ రామ మన్నించవయ్యా -
నీ నామమునే నేను పలుక కోరితి స్వామి ॥న॥
ఎల్లవేళల నాపై కృప చూపు రామ నీ నామమే -
నేను సదా పలుక కోరితి స్వామి ॥న॥
నీపదములే నా కన్నుల నిలుపు రామ -
సర్వవేళల నే సరోజపుష్పాల పూజింతు స్వామి ॥న॥

390 హంసనడకల రాణి శ్వేతవర్ణి - మమ్మేలవమ్మ మైథిలీదేవి ॥హం॥
నిన్ను నమ్మితి నేను - నీలమేఘుని పత్ని -
నీవె నాకు శరణు నీరజాక్షీ ॥హం॥
సర్వపాలకి సౌభాగ్యవతి - మంగళహారతి
తల్లీ నీకు శుభమంగళం ॥హం॥
నన్ను కన్న తల్లీ నా భాగ్యరాణి నీ పాదాలు -
నేను సరోజాల పూజింతు తల్లీ ॥హం॥

391. వినరండి వినరండి – సీతారాముల కల్యాణ గాథను వినరండి ॥వి॥
జనకుని కోరికపై విశ్వామిత్రునితో కూడి (రామలక్ష్మణులు)
సోదరులు వచ్చిరి మిథిలకు ॥వి॥
నందన వనమున సీతారాములు ఒకరిని చూచి
మరియొకరు అచ్చెరువొంది మైమరచిరి ॥వి॥
మల్లెలు కోసి మాలలు కట్టె – కనకాంబరాలతో గుచ్చాలు కట్టె
సన్నజాజులు కోసి జడలో ముడిచె పగడపూలు చేకొని పరుగెత్తె
గౌరమ్మ పాదాలపై నుంచ జానకిదేవి ॥వి॥
అమ్మ కోరిక తీరె ఒక్క చిటికలో శివవిల్లు విరిచె శ్రీరామచంద్రుడు
ఆది దంపతులై దేవతలు చల్లిరి సరోజపుష్పాలు ॥వి॥

392. నోటికి తాంబూలము వేసిన ఎర్రనౌను – ఆ నోటితో
పావనమైన శ్రీరామ నామము పలికిన పవిత్రమౌను ॥నో॥
కంటికి కాటుక దిద్దిన కళకళలాడును – ఆకంటితో
శ్రీరాముని కాంచిన కైవల్యమే కనపడు ॥కం॥
చెవులకు కుండలాలు తగిలించిన అందమిచ్చు ఆ చెవులతో
శ్రీరాముని భజనలు వినిన స్వర్గానందమౌను ॥చె॥
పిచ్చి ఆలోచనలు మెదడుకు ఎక్కిన తలతిరుగు
ఆ మనము సరోజాక్ష నామము నిల్పిన స్వర్గానందమె కలుగు ॥పి॥

393. పట్టిన పట్టు నే విడువను – పట్టాభిరాముని –
నే పట్టేవరకు నా రాముడు పలుకకున్న ॥ప॥
పిలిచేను పిలిచేను పలుమారు పిలిచేను –
పరుగు పరుగున పరువులెత్తేను నా రాముని పట్టగ ॥ప॥
దయామయుడు ధర్మపాలుడు దశరథ సుతుడు
నాపై దయచూపునని గట్టి నమ్మకముతో ॥ప॥
సర్వపాలుడు సర్వజ్ఞుడు సరోజాక్షుడు – సదా సదా పూజించి
నా పట్టు సాధించ సర్వదా ॥ప॥

394. చిరునవ్వు లొలికేటి జానకీదేవి -
మాకు దీవెన లొసగువమ్మ దశరథుని కోడలా ||చి||
కలకలలాడేటి మైథిలిదేవి - మాపై కరుణ చూపనా
కౌసల్యమ్మ కోడలా ||క||
అందాలకుప్ప భూపుత్రీ మమ్ము ఆదరించవా అయోధ్యరాణి ||అం||
చక్కని తల్లీ - సరోజాక్షీ మమ్ము
సర్వవేళల కాపాడు శ్రీరామపత్నీ ||చ||

395. నేనెటు కొలచిన నీదరి చేరగలనో -
శ్రీరామ జగదభిరామ జానకిరామ ||నే||
కొండంత స్వామివే నీవు
కొండన్ని పూలు కోరిన తేగలనా -
శ్రీరామ జగదభిరామ జానకిరామ ||నే||
ఒకమాట - ఒకబాణము - ఒకపత్నీవ్రతుడవుకదా -
నా సరోజపుష్పము ఒకటి చాలదా శ్రీరామ జానకిరామ ||నే||
వెలలేని శ్రీరామ - నిన్నుకలవను - నీనామస్మరణే చాలదా
నీ దరిచేర అదిచాలదా శ్రీరామ జానకిరామ ||నే||

396. ముద్దుల బాలుడు -కౌసల్యతనయుడు -
సూర్యవంశజుడు - సుందరాకారుడు ||ము||
వీరాధివీరుడు - దశరథ నందనుడు -
సూర్యవంశజుడు శూరుడు ||వీ||
మన్మథరూపుడు - సీతమ్మ ప్రియుడు -
సూర్యవంశజుడు ఏకపత్నీవ్రతుడు ||మ||
భక్తపాలుడు అయోధ్యరాముడు సూర్యవంశజుడు సత్యపాలుడు ||భ||
పరమపూజ్యుడు సరోజాక్షుడు సూర్యవంశజుడు ధర్మపాలుడు ||ప||
రామ రామ శ్రీరామ పరమపావన శ్రీరామ ||రా||

397. రాముడున్నాడు కరుణతోటి మమ్ముకాచేటి శ్రీరాముడున్నాడు
సీతాపతి శ్రీరాముడున్నాడు భద్రగిరీశుడు శ్రీరాముడున్నాడు ॥రా॥
అహల్యదేవి శాపము బాపిన ॥రా॥
భ్రాతృప్రేమతో గుహరాజును చూచిన ॥రా॥
శబరి అవ్వకుకైవల్య మొసగిన ॥రా॥
ఆంజనేయుని హృదయములో దాగిన ॥రా॥
భక్తుల పాలించి పరమపదమొసగే ॥రా॥
సరోజ పూజలందుకొని స్వర్గానందమిచ్చే ॥రా॥

398. తలచెద తలచెద తనివితీర తల్లి సీతమ్మనే నేను ॥త॥
పూజించెద పూజించెద పాపాలు తీర-అయ్య రామయ్యనే నేను ॥పూ॥
కొలిచెద కొలిచెద కోరిక తీర - తల్లి కౌసల్య కోడలినే నేను ॥కో॥
సమర్పించెద సమర్పించెద సర్వము -
సంతోషముగా సీతారాములకే నేను ॥స॥
అర్పించెద అర్పించెద భక్తితో సరోజాలు సీతారాములకే నేను ॥అ॥

399. నన్ను బ్రోవు రామా నన్ను ఏలు సీతా అని
ఎంత మొరబెట్టుకొంటినిరా ॥న॥
దయరాదాయె కరుణ చూపరాయె -
ఇంకెవరితో మొరబెట్టుకొందురా ॥న॥
నేచేసిన తప్పేమి - నాప్రారబ్ధమేమి -
నేనేమి చేతు నేనెట్లు కొలవగలనురా ॥న॥
నా చేతిలో సరోజపుష్పాలు వాడుచున్నవే -
నా శక్తి ఉడుగుచున్నదే నాపై దయ చూపుమురా ॥న॥

400. దేవదేవదయా సింధూ - నాపై దయ చూపు - దశరథసుత ॥దే॥
తథికిణతోం అని నర్తన చేయుచు నిన్ను కీర్తించి భక్తితో వేడేను ॥దే॥

స్మరించి స్మరించి తరించ భక్తికి మించిన సాధనలేదు నిన్ను చేర ॥దే॥
రామరామ శ్రీరామ సర్వము తెలిసిన సరోజాక్షా ॥దే॥

401. రామ రామ అని అనగానే తన్మయమొందును నామది శ్రీరాముని
నా మదిలో నిలుపగనే స్వర్గానందమొందును నా మది ॥రా॥
రామ నామ స్మరణే ఆనందం -
శ్రీరాముని కొలుచుటే కైవల్యం ॥రా॥
భక్తిని సాధించుటే ఆనందం - భక్తితో
శ్రీరాముని పూజించుటే పరమానందం ॥రా॥
సరోజాక్షుని మదిలో నిలపండి -
రామరామ సీతారామా అని స్మరణల్లు చేయండి ॥రా॥

402. పవళించు శ్రీరామ హంసతూలికా తల్పముపైన చిద్విలాసుడవై ॥ప॥
శృంగారముగా సింగారించుకొని సీతమ్మ వచ్చెను నీకు సేదతీర్చ ॥ప॥
పదములు పట్టేను నీకు వింజామరలు వీచేను -
జోలపాటలుపాడి జోకొట్టి నిద్రబుచ్చేను ॥ప॥
రాత్రివేళాయె - రాతి నాతిగ చేసిన - సరోజాక్షా -
సేదతీరి నీవు భక్తుల రక్షించు స్వామి ॥ప॥

403. ఎందు వెదకిన దొరికేవు - ఎందు పిలచిన పలికేవు
ఎందు కొలిచిన కననైన శ్రీరామ నిన్ను చేరనైను -
ఎటుల పిలిచిన నిన్ను విననైను శ్రీరామనాకు ॥ఎ॥
నిన్ను చేరలేక సతమతమే - నన్ను దరి చేర్చుకో -
సీతమ్మతో నిన్ను చూడ ఆశాయే సరోజాక్షా ॥ఎ॥

404. కలనైన కానరావేమి - కరుణాపయోనిధీ - నా తప్పుల మన్నించి ॥క॥
నా పాపాలు పోగొట్టు నిన్నే భజింతు - నిన్నే కీర్తింతు కదా ॥క॥
శ్రీరామచంద్రా - సీతాపతీ - భక్తపరిపాల నాభద్రాద్రి రామా ॥క॥
నే నమ్మితినయ్యా నిన్నే సీతమ్మతో కూడా చెప్పనులే సరోజాక్షా ॥క॥

405. ముద్దు ముద్దుల శ్రీరామ -
ముగ్గురు తల్లుల మురిపించు రామా ॥లాలి జోజో లాలి॥
గలిగింతలు పెట్టేరు - తల్లులు కిలకిల నవ్వే కౌసల్య తనయ ॥లా॥
నీలమేఘుని ఉరమున - కౌస్తుభ మాల మిలిమిల మెరయు ॥లా॥
సరోజపుష్పాల ఊయలలో చల్లగా నిద్రించు శ్రీరామచంద్రా ॥లా॥

406. పట్టుపాన్పు అమర్చేను - సీతారాములకు
పవళించగ వారికి నే లాలిపాడేను ॥ప॥
బంగరు పీఠమమర్చేను - సీతారాములకు
ఆసీనులు కాగనే నీ పాదాల పూజింతు ॥బం॥
సరోజపుష్పాల ఊయలమర్చేను - సీతారాములు
కూర్చుండబెట్టి నే సేదదీర్చేను ॥స॥

407. పసుపు కుంకుమతో గడపను అలంకరించరే -
బంగరు పీఠముపై సీతమ్మను కూర్చుండ బెట్టరే ॥ప॥
పసుపు చీరకట్టి ఎర్రని రవిక తొడిగించి సీతమ్మ పాదాలకు
పసుపు పూసి పారాణి పెట్టరే ॥ప॥
నెన్నడుముకు కెంపుల వడ్డాణము పెట్టి -
కరముల బంగరు వంకీలు తొడిగించి
ముద్దుమోముకు పసుపు రాసి బొట్టు పెట్టరే ॥ప॥
సీతమ్మ తల్లికి కెంపు పచ్చల కిరీటముపెట్టి సరోజమాలలు వేసి
సాష్టాంగాలు చేసి - సౌభాగ్యాలు కోరరే ॥ప॥

408. రామ రామ శ్రీరామ రామ రామ సీతారామ ॥రా॥
రాముని కొలవండి - కోటిపూలతో-కోదండపాణిని కొలవండి ॥రా॥
పూజలు చేయండి బుట్టెడు పూలతో -
పట్టాభిరాముని పూజలు చేయండి ॥రా॥

రాముని తలవండి - తన్మయముతో దశరథ రాముని తలవండి ॥రా॥
భజనలు చేయండి భక్తితో భద్రాచల రాముని భజనలు చేయండి ॥రా॥
రాముని తలవండి సర్వవేళల సరోజక్షుని విడువక తలవండి ॥రా॥

409. రక్షించు రక్షించు రాజీవలోచన నీ పాదాలే పూజింతు ॥ర॥
క్షమియించు క్షమియించు - కౌసల్య తనయ -
కోటిపూల పూజింతు క్షమియించు ॥క్ష॥
మన్నించు మన్నించు మైథిలినాథా - మరువక
నిన్ను స్మరింతు మన్నించు ॥మ॥
కరుణించు కరుణించు కోదండపాణి -
ఎల్లవేళల నిన్ను కీర్తింతు కరుణించు ॥క॥
సంరక్షించు సంరక్షించు - సరోజాక్షా సదా -
నీకు సాష్టాంగాలు చేతు సంరక్షించు ॥సం॥

410. వెదకి వెదకి వదకగా లభించె శ్రీరామనామము నామదికి ॥వె॥
స్మరించి స్మరించి స్మరించగా దొరికె స్వర్గానందము నామదికి ॥స్మ॥
శ్రీరామనాము కీర్తించి భజించి స్మరించగా
కల్గు ఆనందమే మహానందము ॥శ్రీ॥
భజించి భజించి భజించగా కల్గు శ్రీరాముని పై భక్తి నామదికి ॥భ॥
కీర్తించి కీర్తించి కీర్తించగా నిలిచె సరోజాక్షుడు నామదిలో ॥కీ॥

411. రాముడయ్య రాముడు మా కోదండ రాముడు -
కోదండము పట్టి కోటి ఋషుల రక్షించిన రాముడు ॥రా॥
రాముడయ్య రాముడు ధర్మస్థాపనకై -
ధర్మము చేపట్టి దుష్టుల శిక్షించిన శ్రీరామచంద్రుడు ॥రా॥
రాముడయ్య రాముడు నా సత్యసంధుడు -
సత్యమే తన ధ్యేయమై సత్యపాలన చేసిన రాముడు ॥రా॥
పూజించరే శ్రీరామచంద్రుని -
సరోజపుష్పాల భక్తి పారవశ్యముతో ॥రా॥

412. రామ నామము మహిమగల నామము–మనమున నిల్చు నామము ||రా||
సీతా రామ నామము చిక్కులేని నామము –
మనకు చేజిక్కు నామము ||రా||
శ్రీరామ నామము పలుక పలుక పలుకరించు
నామము మనకు శాంతినిచ్చు నామము ||రా||
సరోజాక్షుని నామము సర్వావస్థల జపించు
నామము సర్వమంగళ నామము ||రా||

413. రామ శ్రీరామ జయరామ ఓజగదభిరామ ||రా||
ఎక్కడున్నావు–ఎంతపిలిచిన పలుకవేమి ఎక్కడున్నావు ||రా||
అమ్మ సీతమ్మ జానకిదేవి – ఓమైథిలిదేవి ||ఎ||
ఆంజనేయ హనుమంత వీర కపి ఓ పవనకుమార ||ఎ||
మిమ్ములి పిలిచి పిలిచి నోరారుచున్నది ||ఎ||
మీ పూజకై తెచ్చిన సరోజపుష్పాలు వాడుచున్నవి
కరణించరే స్వామి కోటి నమస్కారాలు ||ఎ||

414. అనాథ రక్షక ఆపద్బాంధవా అయోధ్యరామ
అభయ హస్తమిచ్చి ఆదరించరవయ్యా ||అ||
భద్రగిరివాస భద్రాద్రిరామ భక్తపరిపాల భద్రముగా
మమ్మేలుకో మమ్ముకన్న తండ్రి ||భ||
సర్వపాలక సరోజాక్షా – సర్వము తెలిసిన సూర్యవంశజ
సాష్టాంగాలు చేసేము సంరక్షించు ||స||అ||

415. రామ రామ శ్రీరామ రామరామ జానకిరామ
అని భజించి భక్తిమార్గము సాధించరే రా||
రామభక్తి సామ్రాజ్యమని త్యాగయ్య తెలిపిన
భక్తిమార్గము సాధించరే ||రా||

శాంతము మించిన సౌఖ్యము లేదని త్యాగరాజు నుడిపిన
శాంతిమార్గము సాధించరే ||రా||
రామ నీ సన్నిధి మించిన పెన్నిధి లేదని త్యాగరాజ స్వామి
సాధించిన మార్గము సాధించరే ||రా||
సరోజాక్షుని సన్నిధి మించిన శాంతిమార్గము లేదని
తెలిసికొనరే మనుజులారా ||రా||

416. మంగళాకారా - మైథిలినాథా - మంగళం శుభమంగళం ||మం||
జయ జయ రామ జానకిరామ మంగళం జయ మంగళం మం||
నీరజాక్షా నీలమేఘ మంగళం నిత్యమంగళం మం||
సరోజాక్షా సీతాపతి మంగళం సర్వమంగళం ||మం||
సూర్యప్రకాశ సర్వేశ్వర మంగళం సదా మంగళం ||మ||

417. శ్రీరాముని కాంచితి కలలో నా మదిలో
నిల్చెను రాముడు - ఆనందమొందెను నా మది ||శ్రీ||
శ్రీరామచంద్రుడు పవళించి ఉండగ -
సీతమ్మ తల్లి పాదాలు ఒత్తుచు
సీతారాములు నా మదిలో నిలిచిరి ||శ్రీ||
ఉప్పొంగి పోయెను నామది పరవశించే
నా మది పావనమూర్తుల పాదాలపై ఉంచితి నామది ||శ్రీ||
శేషపాన్పుపై శ్రీరామచంద్రుడు పాదాలచెంత
కమలముపై సరోజాక్షి ఈశోభను చూచి పరవశించితి ||శ్రీ||

418. తెల్లని మల్లెలు కోసి సత్యపాలుని శ్వేతవర్ణునిగా
అలంకరించితి ఆశతీర ||తె||
ఎర్ర కనకాంబరములు కోసి సూర్యవంశుని దివ్యతేజునిగా
అలంకరించితి ఆశతీర ||ఎ||

పచ్చని చామంతులు కోసి శాంతమూర్తిని వల్కలధారిగా
అలంకరించితి ఆశతీర ॥ప॥
తులసీదళాలు కోసి ధర్మపాలుని నీలవర్ణునిగా
అలంకరించితి ఆశతీర ॥తు॥
సరోజపుష్పాల పీఠ మమర్చి ఆసీనుని చేసి
సాష్టాంగాలు చేసితి నాఆశలుతీర ॥స॥

419. బిరబిర రావా పట్టాభిరామ భద్రముగా విన్ను కట్టేయవలెను
నా హృదయములో పట్టేయవలెను ॥బి॥
తల్లడిల్లుచున్నది నా మది తన్మయమునకై తాళలేను తాళలేను
దయామయా దాశరథీ ॥త॥
చకచక తెచ్చేను చక్కని పూలు సుగంధాల పూలు
రంగురంగుల పూలు పూజించి పునీత నగుదు ॥చ॥
సర్వము తెలిసిన సరోజాక్షా నాతపన తీర్చి.
ముక్తినొసగ రావారామా శ్రీరామ ॥స॥

420. నీ కాలి చిరుగజ్జలు ఘల్లుఘల్లుమనగ వినాలని ఉంది
పరుగున రావా శ్రీరామ నాతో ఆడను రావా ॥నీ॥
నీ మొలమీది ముత్యాలు తళతళ మెరయ చూడాలని ఉంది
పరుగున రావా శ్రీరామ నాతో ఆడను రావా ॥నీ॥
ముద్దులు మురిపించు చిన్ని రామా నీపై సరోజాలు చల్లి
సాష్టాంగాలు చేయాలని ఉంది పరుగున రావా
శ్రీరామా శ్రీరామా ॥ము॥

421. లాలి ఊచేను నేను నీలిమేఘునకు ముద్దు మోముచూచి
కౌసల్య మరియు లాలి ॥లా॥
తొట్టిలిలో బాలుని దశరథుడు చూచేను.

వీరాధివీరుడని గర్వపడేను లాలి ||లా||
అంగనలు వచ్చేరు అంగలార్చేరు ముద్దుల బాలుని
మురిపెపు నవ్వులను చూచి లాలి ||లాలి||
సరోజ పుష్పాల తొట్టిలో బాలుని కిలకిల నవ్వులే
మాకు దీవెనలు కాగా లాలి ||లా||

422. రావమ్మా మా ఇంటికి సౌభాగ్యరాశి శ్రీరామునితో ||రా||
పసుపు కుంకుమ పూలు పండ్లు భక్తితో ఉంచితి ||రా||
పంచభక్ష్య పరమాన్నాలు ఎంతో ఆశతోచేసి ఉంచితి ||రా||
ధూపదీప నైవేద్యాల సేవలు చేయ కాచి ఉన్నాను ||రా||
సంరక్షించు మమ్ము సౌభాగ్యరాశి
సరోజ పుష్పాల పూజలు చేతు ||సం||

423. శ్రీరామ రావా నా పూజలందుకోవా ||శ్రీ||
భక్తితో నీకై నా హృదయసీమలో పీఠమమర్చాను ||శ్రీ||
పీఠముపై సరోజాల ప్రీతితో ఆసనమమర్చాను ||
నా హృదయములో ఆసీనుడవుకావా ||శ్రీ||
మంటపమునకు మంచి మామిడాకులు కట్టాను ||శ్రీ||
రంగురంగుల పూలతో రమ్యముగా అలంకరించాను ||శ్రీ||
నిన్ను పూజించ రేయి పగలు వేచి ఉన్నాను ||శ్రీ||
భక్తి అంతా నిలిపి కాచుకొని ఉన్నాను ||శ్రీ||

424. భజించరే భద్రాద్రివాసుని భక్తితో భజించరే ||భ||
భక్తిలోనే మరి ముక్తి ఉన్నది – ముక్తేకదా మోక్షమార్గము ||భ||
రామ శ్రీరామ మారామా నీ చరణ దాసులము శ్రీరామ అని ||భ||
భక్తి మార్గమే ముక్తి మార్గము – సరోజాక్షుని సన్నిధి మార్గము ||భ||

425. ఎంత తీపి ఏమి తీపి ఎంత రుచి ఏమి రుచి
శ్రీరాముని పదములు వీడక పాడిన ॥ఎం॥
రోమ రోమము పులకించు నా రాముని పదముల వీడక పాడిన ॥ఎం॥
శాంతి కలుగు సత్యపాలుని పదముల వీడక పాడిన ॥ఎం॥
రామరామ అన ఎంత రుచి! సరోజాక్ష అన ఎంత తీపి!
నా రాముని పదముల వీడక పాడిన ॥ఎం॥

426. మైథిలిదేవి నీకు మంచిగంధము పూసేను -
మమ్ము మన్నించమని
మహీపతితో చెప్పవా ॥మై॥
వైదేహీ నీకు వింజామరలు వీచేను -
నా విన్నపము ఆలకించమని వీరాధివీరునితో చెప్పవా ॥మై॥
జానకీదేవి నీకు జడలల్లి కుచ్చులు వేసేను -
కుచ్చులు నీపిరుదులపై అల్లల్లాడ శ్రీరాముడు మెచ్చగ ॥జా॥
నా సేవలందుకొని నా తపన తీర్చ సరోజాక్షునితో చెప్పవా ॥నా॥

427. నమో శ్రీరామ నమో రాఘవ నమో రాజీవలోచన నమో నమో ॥న॥
నమో దాశరథీ నమో రఘువీర నమో కమలదళాక్షా నమో నమో ॥న॥
నమో కౌసల్య నందన నమో శాంత స్వరూప
నమో పద్మదళాక్షా నమో నమో ॥న॥
నమో సీతాపతీ నమో సత్యపాల నమో
సరోజాదళాక్షా నమో నమో ॥న॥
నమో సర్వేశ్వర నమో సర్వమంగళ నమో నమో
నాపాలిదైవమా! నమో నమో ॥న॥

428. కాలి మువ్వలు ఘల్లుఘల్లున వినపడె నా మదికి
బుజ్జి రామన్న వచ్చెనని తృళ్ళిపడితి ॥కా॥

ముక్కు బులాకి తళతళ మెరిసె -
నా కళ్లలో బుజ్జిరామన్న బులాకి మెరిసెనని భ్రమ చెందితి ॥ము॥
శిరముపై సరోజపుష్పము ఘుమఘుమలాడె నా నాసికకు
బుజ్జి రామన్న పరుగున వచ్చెనని పరవశించితి ॥శి॥
రామరామ శ్రీరామ నా ఆశ ఎప్పుడు తీరునోకదా! రామ రామ ॥రా॥

429. కాటుక కనుదోయి కట్టివేసె -
కౌసల్య తనయుని నందన వనమున ॥కో॥
కదల లేడాయె కనుదోయిని విడిచి ఎవరీమె ఏమి అనుభూతి అని ॥క॥
సీతమ్మ చెలికత్తెలు వచ్చిరి అమ్మను కదలించలేక తికమక పడిరి ॥సీ॥
సరోజాక్షి నిలిచె సూర్యవంశపు రాజు మదిలో -
దేవతలు మెచ్చిరి శుభమగునని ॥స॥

430. రామ రామ శ్రీరామ దయామయా శ్రీరామ ॥రా॥
నిన్ను నేనమ్మతి శ్రీరామ నన్ను పాలించవా ఓరామ ॥
నిన్ను భజింతు నేను శ్రీరామ నన్ను కరుణించవా ఓరామ ॥రా॥
నిన్ను కొలిచేను నేను శ్రీరామ నన్ను దరిచేర్చవా ఓరామ ॥రా॥
నీకు నేను సర్వమర్పించెద శ్రీరామ నన్ను సంరక్షించవా ఓరామ ॥రా॥

431. దేవి జానకిదేవి జాగేల చేసేవు -
మమ్ము కాపాడ కరుణామయి కౌసల్య కోడలా ॥దే॥
శరణార్థులము తల్లీ నీశరణార్థులము -
నీ చరణములే మాపెన్నిధి తల్లీ ॥దే॥
జనకరాజ తనయే - భూపుత్రీ - శ్రీరామపత్నీ -
కౌసల్య దశరథుల కోడలా
కాపాడు తల్లీ మమ్ము పాలించు తల్లీ ॥దే॥
సరోజపుష్పాలు నీ చరణాల ఉంచేను -
నన్ను నీలో చేర్చుకుని చల్లగా చూడు తల్లీ ॥దే॥

432. జనకరాజ పుత్రీ - శ్రీరామ పత్నీ -
మమ్మేల రావమ్మ మాతల్లి సీతమ్మ ॥జ॥
నిన్ను పూజించ పూలెన్నో కోశాను భూపుత్రీ -
మాపూజలందుకొన
ఘల్లుఘల్లున రావమ్మ రఘురాజపత్నీ ॥జ॥
రావమ్మ రావమ్మా - శ్రీరాముపత్నీ -
నీ చరణాలు పూజించి - సంతసించ - సతమతమౌతున్నాను ॥రా॥
మమ్మేల రావమ్మా మా సీతమ్మ తల్లీ -
సరోజ పుష్పాల ఆసన మమర్చి ఆశతో కాచుచున్నాను రావమ్మ ॥రా॥

433. మంగళహారతి పాడుదమా - మైథిలినాథుని -
భక్తితో మనమున నిలుపుకొని ॥మం॥
మంగళం - శుభమంగళం - జయమంగళం -
సీతారాములకు నిత్యమంగళం అని ॥మం॥
సరోజాక్షునకు నీరాజనము -
సీతారాములకు సరోజ పుష్పాలొసగి
సర్వమంగళులకు సర్వవేళల ॥మం॥

434. తప్పులెంచడు దయామయుడు - నా తప్పులెంచడు
కరుణించి కాపాడు - కరుణాపయోనిధి ॥త॥
పాదాలు పట్టిన - పాపాలు పోగొట్టి పాలించు -
నమస్కరించిన నన్ను ఏలుకొను నీరజాక్షుడు ॥త॥
సర్వమర్పించి - సాష్టాంగాలుచేయ - నన్నేలు -
సరోజాలర్పించ - స్వర్గానందమిచ్చి - నన్ను చేదుకొను ॥త॥

435. వారధి కట్టిరి వానరులంతా వీరుని పత్నిని వేగమే తేను ॥వా॥
రాళ్లుమోసిరి - ఇసుకచల్లిరి - ఉత్సాహముతో

కట్టిరి వారధి - వేగమే వైదేహిని తేను ॥వా॥
చిన్న ఉడుత తను ఇసుకలో పొర్లె -
శ్రీరామచంద్రునకు సాయము చేయ - సీతమ్మనుతేను ॥వా॥
శ్రీరాముడు మెచ్చె ఉడుత భక్తికి చేతితో నిమిరె -
వీపుపై గురుతులు తళతళ మెరయ ॥వా॥
భక్తపాలుని పూజింతము - సరోజపుష్పాల సదా
సాష్టాంగాలు చేతము సూర్య వంశజునికి ॥వా॥

436. భక్తుల పాలించుటే శ్రీరాముని ధ్యేయము -
రాముని కొలవండి ముక్తిని పొందండి ॥భ॥
సత్యపాలనే శ్రీరాముని ధ్యేయం- సత్యము పలకండి
శ్రీరాముని చేరండి - ధర్మస్థాపనే శ్రీరాముని ధ్యేయము ॥భ॥
ధర్మవర్తన తెలియండి శ్రీరాముని చేరండి ॥భ॥
సరోజాక్షుని తెలియండి -
సత్యధర్మపాలనచే శ్రీరాముని చేరండి ॥భ॥

437. జగమెల్ల ఏలు జగన్నాథా
నీకు జామపండు తీయగా నుండునా
నా మదికి ఏమి తోచకున్నది -
నేనేమి చేతురా రామా నేనేమిచేతు ॥జ॥
కమలదళాక్షా - కరుణానిధీ - నీకు -
కనకాంబరమాల - కళకళలాడునా
నా మదికి ఏమి తోచకున్నదే -
నేనేమి చేతురా రామా నేనేమిచేతు ॥క॥
సర్వమంగళా సరోజాక్షా
నీ పాదాలకు నేపాదుకలుగా నుండ
సంతృప్తి అగునా నామదికి ఏమి తోచకున్నదే
నేనేమి చేతు రామా నేనేమిచేతు ॥స॥

438. గుడిలో గంటలు మ్రోగెను గణగణమనుచు
నా మది నర్తన చేసెను శ్రీరామ స్మరణతో ॥గు॥
శ్రీరాముని భజనలు వింటిని విందుగ -
నా మది ఉప్పొంగి పోయెను శ్రీరాముని స్మరణతో ॥శ్రీ॥
మంగళహారతి కంటిని గుడిలో దివ్యతేజుని చూచి
జపించె నా మది శ్రీరాముని స్మరణతో ॥మం॥
సర్వమంగళకరుని చూచెనామది -
సరోజపుష్పాలర్పించి సంతసించితి శ్రీరాముని స్మరణతో ॥స॥

439. విన్నపము వినరావామా శ్రీరాముని పత్నీ -
చిన్న విన్నపమే మాది బంగారు తల్లీ ॥వి॥
కరుణతో చూడు మమ్ము కమలదళాక్షీ -
కౌసల్య కోడలా కరుణామయీ ॥వి॥
నీవు కాక మమ్ము ఎవరు కాతురమ్మా -
నిన్ను నమ్మిన మమ్ము విడువకు తల్లీ ॥వి॥
నీ పాదధూళినే మేము కోరేము -
నిన్ను పూజించేము సరోజపుష్పాలతో ॥వి॥

440 ఏమంటినయ్యా నిన్ను ఏమంటినయ్యా
శ్రీరామ రామ రామ అని స్మరించి స్మరించి ప్రార్థించితే కాని ॥ఏ॥
నామీద కోపమెందుకు కోటిపూల పూజిత
కరుణాకరా కమలదళాక్షా ॥ఏ॥
నిన్నేమి కోరలేదు నీ స్మరణే కాని -
దయ చూపు నాపైన దయాసింధూ దాశరధీ ॥ఏ॥
సరోజ పూజిత సర్వమంగళ - సర్వపాలక -
నాది తప్పు మన్నించు సూర్యవంశజ ॥ఏ॥

441. రాముడయ్య రాముడు – మమ్ము ఏలు రాముడు –
రామ రామ రామయన కరుణ చూపు రాముడు ॥రా॥
రాముడయ్య రాముడు – కరుణ చూపు రాముడు –
వేడివేడి అడుగగా ఆదరించు రాముడు ॥రా॥
రాముడయ్య రాముడు అదరించు రాముడు –
పాదముల పూజించ పరమపద మొసగు రాముడు ॥రా॥
రాముడయ్య రాముడు సర్వమంగళ రాముడు –
సదా మమ్ము దీవించు సరోజాక్ష రాముడు ॥రా॥

442. లాలమ్మ లాలి శ్రీరామలాలి ॥లా॥
సూర్యవంశరాజ రఘువంశపుత్ర రాజీవలోచన ॥లా॥
ధశరథ తనయ ధర్మపాల కౌసల్యానందన కరుణామూర్తి ॥లా॥
జానకీ వల్లభ – జగదోద్ధారా – సరోజాక్షా – సర్వమంగళం ॥లా॥

443. ఇక పైన పలుకవా ఇనకుల తిలక
నిన్ను కోరికోరికోరి కరిగిపోతున్నాను పలుకరా రామ పలుకవా ॥ఇ॥
కరుణాకరుడవే నీవు దయామయుడవే –
భక్తుల కోరికల తీర్చు కరుణాపయోనిధివే పలుకవా రామ పలుకవా ॥ఇ॥
ధర్మము తెలిసిన దాశరథీ – దయచూపి
మమ్మేలు దశకంఠుని దునుమార్చిన ధర్మపాల ॥ఇ॥
సర్వపాలకుడవు – సర్వజ్ఞుడవు –
నీవు సదా మమ్మేలు సీతాపతి సరోజాక్షా ॥ఇ॥

444. శృంగారముగా సింగారించుకొని –
సీతమ్మ వచ్చెను ఊయల లూగను ॥శృం॥
చిరునవ్వుతో శ్రీరాముడు వచ్చెను
వయ్యారి సీతకు ఊయల లూపను ॥శృం॥

కిలకిల నవ్వుచూ ఊయలలూగిరి -
చెట్టుమీది కోకిలలు కుహూ కుహూ అని పాడగ ॥శ్రీ॥
సీతారాముల ఆనందమే లోక కల్యాణము -
దేవతలు చల్లిరి - సరోజపుష్పాలు ॥శ్రీ॥

445. రామయ్య రామయ్య రావేమయ్యా
నా మదిలో నిలువను రావేమయ్యా ॥రా॥
నిన్ను నా మదిలో గట్టిగ కట్టను -
సరోజపుష్పాల మాలను గుచ్చి ఉంచానయ్యా ॥రా॥
నిన్ను నేభజించేను - కీర్తించేను కొలిచేను -
నా మదిలో గట్టిగ నిల్చి తరింప చేయవయ్యా ॥రా॥
నాపాలి దైవమా నిన్ను దీనతతో వేడేను -
నా మనవిని విని నన్ను మన్నించి నా ఆశ తీర్చవయ్యా ॥రా॥

446. ఇంకనే తాళలేను శ్రీరామ ఎంతపిలిచినా నీవు పలకకున్నావు ॥ఇం॥
సదా నిన్ను స్మరించేను నీవే
నా సర్వమనుకున్నాను సర్వము నీకే అర్పించాను ॥ఇం॥
శ్రీరామచంద్రా సీతాపతి నామొరవిని నాతో
పలుకవయ్యా నన్ను నీదరిచేర్చుకో ॥ఇం॥
శ్రీరామ శ్రీరామ శ్రీరామ సర్వమంగళ శ్రీరామ
సరోజాక్షా శ్రీరామ శ్రీరామ ॥ఇం॥

447. పావన గుణరాముడు పవనకుమారుడు పూజించువాడు
ఆ రాముని పాదముల పట్టి పునీతులు కారే ॥పా॥
భక్తపాలునకు రాముడు భరతుడు పూజించు పాడు
ఆ రాముని పాదముల పట్టి పునీతులు కారే ॥భ॥
అందరూ మెచ్చు రాముడు ఆదరించువాడు

ఆ రాముని పాదముల పట్టి పునీతులుకారే ||అం||
సర్వము తెలిసిన రాముడు సర్వజనులు పూజించువాడు
ఆ రాముని పూజించరే సరోజపుష్పాల ||స||

448. అయోధ్య రాముడు ఆనందరాముడు అర్ధాంగిని చేపట్టి
వచ్చుచున్నాడు అందరూ ఆనందముగ నాట్యమాడరే ||అ||
కమలదళాక్షుడు కల్యాణ రాముడుగా కోమలాంగిని చేపట్టి
కళకళలాడుచు వచ్చుచున్నాడు
కర్పూరహారతి పట్టికరముల జోడించరే ||క||
పుణ్యదంపతులు పట్టణానికి వచ్చుచున్నారు పండుగ చేసి
పూమాలల వారిని అలంకరించి పాదముల పట్టరే ||పు||
సరోజపుష్పాలు చల్లి స్వాగతము పాడి పరవశముతో
పండుగ చేయరే ||స||

449. రాజీవలోచన రఘువంశధామ
మమ్ము పాలించను రారా వేగమే రారా ||రా||
మమ్ము పాలించను సీతమ్మతోటి రారా వేగమే రారా ||రా||
తెచ్చాము మీకై సుగంధ పుష్పాలేన్నో పంచభక్ష్య పరమాన్నాలు
భక్తిమీర చేసి ఉంచాను రారా వేగమే రారా ||రా||
మీ పాదాలపై ఉంచ సరోజాలు తెచ్చాను భక్తితో సర్వము అర్పించ
సదా వేచి ఉన్నాము రారా వేగమే రారా ||రా||

450. మమ్ముబ్రోవను భారమా భూపతి జగన్నాధా శ్రీరామచంద్రా నీకు||మ||
సత్యన్యాయ ధర్మాలపాలించి – భూభారము చేకొన్న నీకు
మమ్ముబ్రోవ భారమా శ్రీరామచంద్రా నీకు ||మ||
జగమంతా నిన్నే కొనియాడిన జగన్నాధా జానకీపతి జాగేల
మమ్ముబ్రోవ నీకు భారమా మమ్ముబ్రోవ నీకు ||మ||
సర్వము నీవే నీకేమి భారము కరుణించి
మమ్ము బ్రోవుమయ్య సరోజాక్షా నీకు సాష్టాంగాలు ||

451. లాలిఊయరే కౌసల్య తనయునకు లాలి ఊయరే ॥లా॥
లావణ్యారామునకు లాలపోసినది అమ్మ
సాంబ్రాణి పొగవేసి – మంచిగంధము పూసి దిష్టిబొట్టు పెట్టి ॥లా॥
చిరునవ్వు లొలుకు శ్రీరామచంద్రునకు
చక్కని పట్టు చొక్కా తొడిగి
మొల నూలు గజ్జలు కట్టినది తల్లి ॥లా॥
సరోజపుష్పాల పాన్పుపై కిలకిల నవ్వుచూ
బజ్జున్నాడు కౌసల్య తనయుడు
అమ్మలారా లాలి ఊచి సౌభాగ్యము కోరరే ॥లా॥

452. నాట్యమాడెద గుహరాజ పూజితుని తలచుచూ నాట్య మాడెద
నిన్నేనే తలచుచూ నాట్యమాడెద ॥నా॥
జైజై రామ జానకి రామ జైజైరామ జైజై ॥జై॥
పాటపాడెద త్యాగరాజ పూజితుని తలచుచు
పాటపాడెద నిన్నేనే తలచుచు పాటపాడెద ॥పా॥
స్మరించెద హనుమంతుని హృదయములోని సరోజాక్షుని
స్మరించెద నిన్నే స్మరించెద సంరక్షించు ॥స్మ॥

453. పట్టేను శ్రీరాముని పదముల పట్టేను
పరుగు పరుగున వెదకి వెదకినే పట్టేను ॥ప॥
అంజనీ సుతుని అడిగి భక్తితో పూజించి ॥ప॥పట్టే॥
విడువక రాముని స్మరణలు చేసి భక్తితో ప్రార్థించి ॥ప॥పట్టే॥
గుహరాజును అడిగి సరోజాల పూజించి ॥ప॥పట్టే॥

454. నిద్రకొచ్చె నా రాముడు సఖులారా ॥లాలి పాడరే॥
నా ప్రభువుకు లాలిపాడరే ॥లా॥
నిద్రకొచ్చె నా రాముడు నిద్రపోడాయె –

భక్తుల విన్నపాలు వినుచు ||లా||
నీ పాదాలు ఒత్తేను -
వింజామరలు వీచేను -
సరోజపుష్పాల పాన్పుపై
సుఖముగ పవళింపు చేసేను -
నా ప్రభువుకు పాడరే లాలి ||లా||

455. రామ రామ రామా రామ అని అనగా అనగా ఆనందం ||రా||
రామ రామ రామా అని తలవగ తలవగ సంతోషం ||రా||
రామ రామ రామా రామా అని
పలుకగ పలుకగ పలుకగ పరమానందం ||రా||
రామ రామ రామా రామా అని తలవగ తలవగ తన్మయం ||రా||
సీతారాముల సరోజపుష్పాల పూజించ పూజించ స్వర్గానందం ||రా||

456. సీతమ్మ ఓయమ్మ రావమ్మ శ్రీరామచంద్రుడు
సరోజపుష్పాల పాన్పుపై పవళించినాడు రావమ్మ ||సీ||
నీ వయ్యారి నడకతో నీ జడ కుచ్చులు పిరుదులపై నాట్యమాడ
చూప నీ విభుడు కాచిఉన్నాడు రావమ్మ ||సీ||
నీ కాలి అందెలు ఘల్లుఘల్లుమన - నీ చేతి గాజులు గలగలమన
నీ జడ పూలు ఘుమాళించ నీ పతి కాచి ఉన్నాడు రావమ్మ ||సీ||

457. ఎంతవేడినాను వినవేమి రామ విన్నపాలు చేసిచేసి
నేను అలసి పోతినయ్యా రామ ||
కమలదళాక్షా కనికరించి నాపై కరుణచూపు స్వామి ||క||
ధర్మనందనా నీ దయ కొరకు నేను వేడి వేడి ఎంతో
అలసినాను స్వామి ||ఎం||
సర్వమేలు రామా సరోజదళాల సదా సదా నిన్ను పూజచేసి
నా మొర విన్నవింతు రామ ||ఎం||

458. సుగంధాల పూలెన్నో కోసుకువచ్చా -
శ్రీరామచంద్రునకు చక్కని పల్లకి కట్ట ॥సు॥
పసుపు కుంకుమ పదిలముగ తెచ్చా సీతమ్మ తల్లిని
చక్కగ సింగారించ ॥ప॥
సరోజపుష్పాల మాలలు తెచ్చా -
సీతారాముల అలంకరించి పల్లకిలో కూర్చుండ బెట్టగ ॥స॥
జయజయ రామ శ్రీరామ,
జయజయ రామ జానకిరామ అని భజనలు చేయండి ॥జ॥

459. రామ నవమి పండుగ చేతాము -
శ్రీరామ నవమి పండుగ చేతాము ॥రా॥
భక్తితో భజనలు చేసి శక్తికొలది పూజలు చేసి
సీతారాములని ముక్తి కోరెదను ॥రా॥
సరోజపుష్పాల పీఠము చేసి సుగంధపూలతో పూజలుచేసి
మంచి కర్పూరముతో హారతిపట్టి ॥రా॥


460. రామ రామ శ్రీరామ రఘుకుల నందన శ్రీరామ ॥రా॥
భద్రాద్రివాస శ్రీరామ భక్తపరిపాల శ్రీరామా ॥రా॥
పురాణపురుష శ్రీరామ పావనమూర్తి శ్రీరామ ॥రా॥
కౌసల్యపుత్ర శ్రీరామ కారుణ్యవాల శ్రీరామ ॥రా॥
కోదండపాణి శ్రీరామ - మా కల్పతరువు శ్రీరామ ॥రా॥
దయామయ శ్రీరామ దీనదయాళూ శ్రీరామ ॥రా॥
ధర్మ సంస్థాపక శ్రీరామ - తత్త్వవేత్త శ్రీరామ ॥రా॥
సీతానాయక శ్రీరామ శ్రితపరిపాలక శ్రీరామ ॥రా॥
సర్వపాలక శ్రీరామ సరోజపూజిత శ్రీరామ ॥రా॥

**461.** కుప్పిగంతులు వేసె కపివీరుడు -
సీతమ్మను అశోక వనమున చూచి వచ్చి ॥కు॥
మధువనమున కపివరులందరూ చేరి -
మధువు గ్రోలి నాట్యమాడిరి సీతమ్మను చూచిన ఆనందముతో
రామకార్యమును సాధించిన వెలలేని ఆనందముతో పరుగున వచి
శ్రీరామునికి చూడామణి నిచ్చె కపివీరుడు ॥క॥
సరోజాక్షుని ఆలింగనము పొందెకదా -
శ్రీరాముని హృదయములో
దాచుకొనెకదా భాగ్యవంతుడు హనుమంతుడు ॥కు॥

**462.** దశరథకుమార దయామయ -
దండాలయ్యా శ్రీరామా వేయి దండాలు ॥ద॥
కౌసల్య తనయ కృపానిధీ -
నమస్కారాలయ్యా శ్రీరామా కోటినమస్కారాలు ॥కౌ॥
సీతాపతి సత్యపాల సాష్టాంగాలయ్యా శ్రీరామా సకల సాష్టాంగాలు ॥సీ॥
భక్తపరిపాల సరోజాక్షా సర్వమంగళం -
శ్రీరామ సదాసదా సర్వమంగళం ॥భ॥

**463.** ఒక్కసారి అన్నా రామరామ అని ఇంకా ఇంకా అనాలని అనిపించె
ఇంకా ఇంకా అన్నా విడువలేకపోతి ఏమిఆనందం,
ఏమిఅనుభూతి నీనామస్మరణతో ॥ఏ॥
స్మరించి స్మరించ శ్రీరాముని నాలో నిలుపుకొంటి ॥ఏ॥
నన్ను మరువడు నారాముడు -
నా సరోజాల పూలచే కొని నన్నాదరించు ॥ఏ॥

**464.** ఎక్కడున్నాడో నా రామచంద్రుడెక్కడున్నాడో ॥ఎ॥
శబరి చేయు పాదపూజ అందుకొనుచున్నాడో లేక
అవ్వ ఇచ్చు పండ్లు తినుచున్నాడో ॥ఎ॥



గుహరాజు చేయు సేవలందుకొనుచున్నాడో ॥ఏ॥
గుహరాజును ఆలింగనము చేయుచున్నాడో ॥ఏ॥
చూడామణిని ఆంజనేయుడు ఇవ్వ స్వీకరించుచున్నాడో లేక
సరోజాక్షుడు హనుమంతుని హృదయములో దాగి ఉన్నాడో ॥ఏ॥

465. లాలి లాలి లాలమ్మ లాలి ॥లా॥
కౌసల్య తనయునకు శ్రీరామ చంద్రునకు
వైదేహి ప్రియునకు వజ్ర మకుటునకు ॥లా॥
జో జో జో జో జో అమ్మ జో జో ॥జో॥
లావణ్య రామునకు – నీల మేఘ శ్యామునకు
చంద్ర వదనునకు సరోజాక్షునకు ॥లా॥జో॥లా॥

466. లాలి లాలి లాలి లాలి ॥లా॥
ముద్దుల రామునకు కౌసల్యలాలి, వీరాధివీరునకు దశరధలాలి ॥లా॥
భక్తపాలునకు అహల్యలాలి – శృంగార రామునకు సీతమ్మ లాలి ॥లా॥
శిష్టరక్షకునకు – ఋషులంతా లాలి –
ధర్మపాలునకు అయోధ్యలాలి ॥లా॥
అభయహస్తునకు హనుమంతులాలి –
సరోజాక్షునకు నేపాడుదులాలి ॥లా॥

467. మందారపూల మందిరమున నిల్పుకొంటి
నా మదిలోని శ్రీరామచంద్రుని ॥మం॥
మందిరమున చుట్టు మంచి మంచి ముగ్గులు
ముదముతో దిద్దితి శ్రీరాముని ఆనందపరచ ॥మం॥
రంగురంగుల సుగంధ కుసుమాలతో మందిరము అలంకరించి
సీతమ్మతో శ్రీరామచంద్రుని కూర్చుండ బెట్టితి ॥మం॥
నా మదిలో దిట్టముగా ఉండమని కోరికోరి సంతోషముతో
సీతారాముల పాదాల సరోజాలర్పించితి ॥మం॥

468. అదిగో నారాముని సింహాసనము -
సరోజకుసుమాల సుందర ఆసనము ||అ||
సీతమ్మతో కూడి ఉన్న సింహాసనము ||అ||
రండిరండి పరుగున రండి - కానుకలు చేకొని -
సీతారాముల సేవలు చేయును పరుగున రండి ||అ||
సీతారాములు దీవెనలిత్తురు పరుగున రండి ||అ||

469. మధుపర్కముల ధరించి సీతారాములు పెండ్లిపీటలపై ఆసీనులైరి ||మ||
ఆనందంతో భక్తులంతా సీతారాములకు ప్రణమిల్లిరి ||ఆ||
శ్రీరాముడు చూచె సీతాదేవిని ఓరకంట -
సీతమ్మ తలవంచె సిగ్గుతో ||శ్రీ||
దోసిలినిండా తలంబ్రాలు రాముడు చల్లె - సీతమ్మపై -
జానకీదేవి చల్లె ఇంకాఎక్కువ ||దో||
ఆనందపడిరి దేవతలు చల్లిరి సరోజాలు నవదంపతులపై ||ఆ||

470. సీతారాముల కల్యాణం ముచ్చట అగును కదా మగువలకు ||సీ||
సుగంధసుమాలు కోసేరు - భక్తితో మాలలు కట్టేరు అందముగ ||సీ||
పందిరినిండా ముగ్గులు పెట్టి - పూలసరాలు కట్టి ఆనందపడేరు ||సీ||
మంచి గంధము పూసేరు - రాములవారికి -
పసుపు పూసేరు తల్లిసీతమ్మకు ||సీ||
సరోజపుష్పాల పూజలుచేసి -
సౌభాగ్యము కోరేరు మగువలందరూ ||సీ||

471. అనాథల ఆదరించేను మా రాముడు అభయహస్తుడు ||అ||
దీనులపై దయచూపేను మా రాముడు దీనరక్షకుడు ||దీ||
భక్తులపాలన చేసేను మా రాముడు భక్తపాలుడు ||భ||
శిష్టుల రక్షించేను మా రాముడు శిష్టరక్షకుడు ||శి||
సర్వజనుల చల్లగ చూచేను మా రాముడు సరోజాక్షుడు ||స||

472. నా కంటిలో పాపవై కాంతి నివ్వవయ్యా శ్రీరామచంద్ర
కరుణామయ కమలదళాక్షా ॥నా॥
నా చెలిలో నీనామమే ధ్వనిగా వినిపించవా శ్రీరామచంద్రా
దయామయా ధర్మరక్షకా ॥నా॥
నాచే నీ నామమే విడువక పలికించవా శ్రీరామచంద్రా
భక్తపరిపాలకా పాపరక్షకా ॥నా॥
నా మదిలో నీస్మరణ స్థిరముగ నిలుపవా శ్రీరామచంద్రా
సర్వపాలకా సరోజాక్షా ॥నా॥

473. పరవశించిరి భక్తులంతా సీతారాముల భజించి కీర్తించి ॥ప॥
శబరమ్మ పరవశించె నీకు తీయని పండ్లనొసగి ॥శ॥
ఏమి ఘనుడవు ఎంత దయామయుడవు నీవు శ్రీరామ ॥ఏ॥
నీకు సరోజ పుష్పాలొసగెద నన్ను సౌభాగ్యముగ దీవించు శ్రీరామ॥నీ॥

474. శ్రీరాముడు వచ్చునంట నే పూజచేతునంట
నా పంట పండునంట ॥శ్రీ॥
ఇదుగో వచ్చునంట అదిగో వచ్చునంట -
నే చూతునంట -నాపంట పండునంట ॥శ్రీ॥
తీయని పండ్లు కోతునంట -
భక్తితో తినిపింతునంట - నాపంట పండునంట ॥శ్రీ॥
శ్రీరాముడు మెచ్చి దీవించునంట -
నే సరోజపుష్పాలు పాదాల ఉంతునంట నాపంట పండునంట ॥శ్రీ॥

475. శ్రీరాముని మ్రొక్కి కరములు జోడించిన కోరికలు తీరు
దశరథరాముని పదములు పట్టిన పాపాలు తీరు ॥శ్రీ॥
శ్రీరామచంద్రునికి సాష్టాంగాలు చేసిన స్వర్గానందమౌను
కౌసల్య రాముని కాళ్ళు కళ్ళద్ద కైవల్యమే కలుగు ॥శ్రీ॥
శ్రీరాముని తలచి తలచి భజనలు చేయ భక్తి కుదిరి
మనస్సున నిల్పు సరోజాక్షుని సదాసదా స్మరించ జన్మతరించు ॥శ్రీ॥
రామ రామ శ్రీరామ జైజై జైజై శ్రీరామ ॥శ్రీ॥

476. పదములే పట్టాలి సీతమ్మ ఒత్తేటి
రాముని పదములే పట్టాలి
అంజనీ సుతుడు కొలిచేటి
శ్రీరామచంద్రుని పదములే పట్టాలి ॥ప॥
పావనమూర్తి పదములే పట్టాలి -
పాపాలు పోగొట్టమనాలి
పరమపదము కోరాలి ॥ప॥
సుగంధపూల పూజించాలి -
సరోజపుష్పాల మాలలు వేయాలి -
స్వర్గానందము పొందాలి ॥ప॥

477. సీతారాముల కల్యాణం చూడను వేడుక కదా ॥సీ॥
ధగధగమెరిసే పందిరి క్రింద రతనాలు చెక్కిన బంగరుపీటల మీద
సీతారాములు కూర్చుని ఉండ ॥చూ॥
కళకళలాడు సీతమ్మ తల్లి -
చిరునవ్వు లొలుకు శ్రీరాముని ప్రక్కన కూర్చుని ఉండ ॥చూ॥సీ॥
కిలకిలనవ్వుచు ఓరచూపులు చూచు సీతమ్మ మెడలో సరోజ
పుష్పాలమాల వేయుచుండగ ॥చూ॥సీ॥

478. చెట్టుచాటు నుంచి సీతమ్మనుచూచె-
శృంగార రాముడు నందనవనమున ॥చె॥
ఉప్పొంగిపోయే సీతమ్మ -
సుందర వదనము చూచి శ్రీరామచంద్రుడు ॥ఉ॥
ఓరకంట చూచె సీతమ్మ - శ్రీరామచంద్రుని -
గౌరమ్మ పూజకు పూలు కోయుచు ॥ఓ॥
పరుగు దీసె తన ఆశ తీరెనని పూలన్ని -
గౌరమ్మ పాదాల ఉంచి ఉప్పొంగి పోయె ॥ప॥

దేవతలంతా సంతసించిరి – సరోజమాలలు –
సీతారాములు మార్చుకొనెదరని ॥దే॥
సీతారామ కల్యాణం ఇదే మన లోక కల్యాణం
ఇదే మన లోక కల్యాణం ॥సీ॥

**479.** నీరజాక్షా నిన్ను నిత్యము పూజించ
నిత్యమల్లెలు కావాలి కనికరించవా ॥నీ॥
కరుణామయ నీ కాళ్లు కడిగి పూజించ
కనకాంబరాలు కావాలి కనికరించవా ॥క॥
దయామయ నీకు దండాలు పెట్టి పూజించ
తులసీదళాలు కావాలి కనకరించవా ॥ద॥
పద్మనాభా నీ పాదాలు పూజించ
పొన్న పూలుకావాలి కనికరించవా ॥ప॥
సరోజాక్షా సదా సదా నిన్ను పూజించ
సరోజాలే కావాలి కనికరించవా ॥స॥
రామ రామ శ్రీరామ నీ సన్నిధే చాలు శ్రీరామ ॥రా॥
మంగళం కోసలాధీ కౌసల్య తనయ కరుణామయా
మంగళం శుభ మంగళం ॥మం॥
మంగళం జగదోద్ధారా జగన్నాధా జానకీపతీ
మంగళం శుభ మంగళం ॥మం॥
మంగళం భక్త పరిపాల హనుమత్సేవిత అభయహస్త
మంగళం శుభమంగళం ॥మం॥
మంగళం సర్వపాలక సరోజపూజిత
సర్వమంగళం శుభమంగళం ॥మం॥

**480.** ఏమయ్యా రామయ్యా దయరాదు నీకు నా పైన ॥ఏ॥
దయామయుడవంట కదా భక్తపాలుడవంట కదా ॥ఏ॥

రక్షించు పాహిమాం - క్షమించు పాహిమాం ||ఏ||

భక్తుల పూజలు అందుకొంటివంటకదా -

నా సరోజ పూజలందుకొని - సంరక్షించు స్వామి ||ఏ||

481. కనికరించవా నన్ను కమలదళాక్షా ||క||

నిన్ను కనుగొన వెదకి వెదకి నాకు చేతకాకున్నది ||క||

దయామయ దీనబంధు భక్త పరిపాల శ్రీరామ ||క||

నన్ను సంరక్షించు సదా సదా నిన్ను సరోజాల పూజింతు ||క||

482. మెట్లు ఎక్కలేక నేను దొర్లిపోతున్నాను -

నీ దరి చేర నాకు దారి ఏమిటో ||మె||

శ్రీరామ శ్రీరామ అన చింత తీరునా -

నీ దరి చేరునిదే నా చింత తీరునే ||శ్రీ||

చక్కని దారి నాకు చూపవయ్యా -

సరోజాక్షా - నీపాదాలు వీడను

శ్రీరామ నిను వీడను వీడను ||చ||

483. శ్రీరాముని నామ స్మరణ మనకందరికి మంచి స్మరణ ||శ్రీ||

శాంతమూర్తి నామ స్మరణ - మరవలేని మంచి స్మరణ ||శ్రీ||

సత్యపాలుని దివ్యస్మరణ - సదా జపించు నామ స్మరణ ||శ్రీ||

సరోజపూజితుని నామ స్మరణ-స్వర్గానందమిచ్చు నామ స్మరణ ||శ్రీ||

484. గజ్జలు కట్టి ఘల్లుఘల్లుమనచు శ్రీరాముని

పదములు నర్తన చేసేనా ||గ||

చిటికలు వేస్తూ భక్తితో శ్రీరాముని పదములు భజనలు చేసేనా ||గ||

తన్మయముతో పారవశ్యమున

శ్రీ సరోజాక్షుని పదములు కీర్తించనా ||గ||

సదా శ్రీరాముడు నాచెంతనే ఉండ పాడేను భజించేను కీర్తించేను ||గ||

485. సరోజదళనేత్రి జనకరాజపుత్రీ జగన్మాతా మమ్ము(బోవ రావమ్మా ||స||
నీ పాదాలు పూజించ ఆశాయనమ్మా దారి చూపమ్మా
దిగిరావమ్మా దారి చూప దివ్యసుందరి ||స||
పద్మాలు కోసి వుంచా పద్మదళాక్షీ (నీకిష్టమని)
సరోజాలు కోసుంచా సరోజాక్షీ ||స||
నిన్ను నమ్మినానమ్మ నీ దయ చూపమ్మ
నన్ను నీదరి చేర్చి కాపాడ రావమ్మ ||స||

486. రామ రామ శ్రీరామ నాఆరాధనలందుకో సీతారామ ||రా||
బంగరు పీఠము భద్రాచల రామునకు
పగడాల పీఠము పట్టపురాణికి
ఆసీనులైనారు ఆది దంపతులు
ఆరాధించేము పరమానందముగ ||రా||
దీపారాధన దాశరధికి – సీతాఫలాలు సీతాదేవమ్మకు ||రా||
మంగళహారతి మంగళ కరుణకు –
కర్పూరహారతి కోమలాంగికి ||రా||
సర్వమర్పించేము సర్వపాలునకు –
సరోజాలర్పించేము – సీతాదేవమ్మకు ||రా||

487. నిన్ను పట్టాలని జపించి తపించుచున్నాను –
అందకున్నావే అయోధ్యాపతి ||ని||
తపించి తపించి తపనతో తల్లడిల్లినా
దయరాదా దాశరధీ – దయరాదా ||ని||
కన్నతండ్రి పక్కనే కన్నతల్లి ఉన్నదే ఆమె
అయిన చెప్పదా – కరుణామయా ||ని||
వాడి వాడి ఎండి పోతున్నది నాచేతి
సరోజపుష్పము – స్వీకరించు సత్యపాల ||ని||

488. మేళతాళ సొగసుతోటి భజన చేతమా
భద్రాద్రి రాముని భక్తితోటి కొలిచి చూతమా ॥మే॥
రాగతాళము మేళవించి పాటపాడుదమా
భక్తితోటి భద్రాది రాముని పూజ చేతమా ॥రా॥
సుగంధపూ ఘుమఘుమలతోఅలంకరించుదమా
సరోజాక్షునికి సాష్టాంగము చేసి దీవెనలు పొందుదమా ॥సు॥

489. శ్రీరామచంద్రునకు శ్రీగంధము పూజ
సీతా దేవమ్మకు సరోజపూజలు చేయండి ॥శ్రీ॥
పూజలు చేసి పాదాలు కడగండి పుణ్యమును కోరండి ॥శ్రీ॥
పుణ్య పురుషునకు పూలాడి సేవ
పుణ్యవతికి పసుపు కుంకుమ సేవలు చేయండి ॥శ్రీ॥
సీతారాముల సేవలలోనే సర్గానందమున్నది
తెలియండి సేవలు చేయండి ॥శ్రీ॥

490. భద్రాద్రి రాముని భక్తితో భజించి బ్రహ్మానందమొందండి ॥భ॥
రామ రామ శ్రీరామ అను మంత్రము విడువక భజించండి ॥రా॥
జపించి భజించి కీర్తించి శ్రీరాముని దగ్గర చేరండి ॥భ॥
సర్గానంద మొసగు సరోజాక్షుని
నామ మంత్రము సర్వదా జపించండి ॥భ॥

491. ఎలుగెత్తి పిలిచాను నన్నేలుకోమని
పలుకవైతివేమి పట్టాభిరామ ॥ఎ॥
పలుమారు పిలిచిన వేసారుతావేమోనని
పిలువలేకనే పలుచబడుతున్నాను ॥ఎ॥
అంజనీప్రియ అయోధ్యరామ – ఏమని స్తోత్రింతు
ఎంతని కాచుందు ॥ఎ॥

సర్వము తెలిసిన సరోజాక్షా
నన్ను మనమున నిల్పుకొని ఆదరించవయ్యా ॥ఎ॥

492. రఘునందన రఘునందన లేరా మేల్కొనరా ॥ర॥
తెల్లవారేను తొలికోడి కూసేనులేరా - మేల్కొనరా ॥ర॥
భక్తులందరు భజించ కాచి ఉన్నారు - లేరా మేల్కొనరా ॥ర॥
సరోజాలెన్నో తెచ్చి ఉన్నారు - పూజచేయనులేరా - మేల్కొనరా ॥ర॥
స్వాగతము పాడేరు సాష్టాంగాలు చేసేరు లేరా మేల్కొనరా ॥ర॥
మమ్ము దీవించి మమ్ము కాపాడలేరా - మేల్కొనరా ॥ర॥
తెల్లవారేను తొలి కోడి కూసేను లేరా - మేల్కొనరా ॥ర॥

493. శ్రీరాముడు అలిగెను సీతమ్మ కొరకు
అలకతీర్చను రారే అంగన లారా ॥శ్రీ॥
చందనము చల్లే మా చల్లనైన రాముడు
అంగనలు రారే అలకతీర్చను ॥శ్రీ॥
సుగంధ పూలిచ్చే సీతమ్మకు ముడువను-
గోరింటాకు ఇచ్చేమా గోళ్ళకు పెట్టను-
అంగనలారా రారే అలక తీర్చను ॥శ్రీ॥
ప్రార్థనలు చేసేమా పక పక నవ్వమని
సరోజమాల ఇచ్చేమా - సీతమ్మ తల అలంకరించను ॥శ్రీ॥

494. స్మరించు స్మరించు శ్రీరామ నామము -
స్మరించు మనుజా స్మరించు ॥స్మ॥
రామ నామము శాంతిమార్గమని
తెలుసుకో మనుజా - తెలుసుకో ॥స్మ॥
తన్మయమొంది శ్రీరాముని
కనుగొను మనుజా - కనుగొను ॥స్మ॥

స్మరించి తెలిసికొని తన్మయమొంది
సరోజాక్షుని కలుసుకో మనుజా కలుసుకో ॥స్మ॥

495. రామ రామ అనరే సీతారామ రామ అనరే ॥రా॥
దశరధ రాజ తనయా అనరే – కౌసల్యదేవిపుత్రా అనరే ॥రా॥
జనకరాజ పుత్రీ అనరే –
భూదేవి ముద్దుల తనయా అనరే
రఘువంశధీరా అనరే ॥రా॥
సూర్యవంశరాజ అనరే రఘువంశధీరా అనరే ॥రా॥
రఘువంశరాజ అనరే కౌసల్య ముద్దుల కోడలా అనరే ॥రా॥
భక్తుల పాలిట రాజ అనరే – సరోజ పుష్పాల పూజిత అనరే ॥రా॥

496. మల్లెపూలలో మా రాముడు మామంచి వాడు
కనకాంబరాలలో మా రాముడు కరుణామయుడు
రామ రామ శ్రీరామ రామ రామ శ్రీరామ ॥రా॥
చామంతి పూలలో మా రాముడు చాల మంచివాడు
చెండు మల్లెపూలలో మా రాముడు చంగల్వరాముడు ॥రా॥
పారిజాతాలలో మా రాముడు పరమ పావనుడు
నీలాంబరాలలో మా రాముడు నీలమేఘుడు ॥రా॥
కలువపూలలో మా రాముడు కమల దళాక్షుడు
సన్నజాజులలో నా రాముడు సత్యపాలుడు ॥రా॥
సంపెంగపూలలో మా రాముడు సర్వమంగళకరుడు ॥రా॥
సరోజాలలో మా రాముడు సర్వపాలుడు ॥రా॥

497. అందుకో శ్రీరామ అందుకోవయ్యా –
నీ అభయహస్తము చాచి ఆదరించవయ్య ॥అం॥
కరుణామూర్తివి కాదా దయామయుడవుకాదా

పావనమూర్తివి కాదా పాపహరుడవు కాదా ||అం||
వేనోళ్ళ వేడేము దీనతతో వేడేము జాలిపడి
నామీద అభయ హస్తముంచు ||అం||
సర్వము తెలిసిన వాడవుకాదా – సరోజాక్షుడవు కాదా
సర్వపాలకుడవు కాదా –అభయహస్తుడవు కాదా ||అం||

498. రామరామ అని అనరాదా రాముని పాదాలు పట్టగ రాదా ||రా||
కరుణాకరుడవని అనరాదా – కమలనాభుని కనరాదా ||రా||
భక్తపాలుడవని అనరాదా – పావనమూర్తిని పొందరాధా ||రా||
ధర్మప్రభుడవని అనరాదా – శాపస్థ రక్షకుని కనరాదా ||రా||
సర్వపాలకుడవని అనరాదా – సరోజాల పూలను వేయరాదా ||రా||
రామ రామ అని అనరాదా రఘుకుల రాముని పొందరాదా ||రా||

499. రావా రావా రామయ్య చప్పున దిగి రావయ్యా ||రా||
నా పూజలే నీకు హంస తల్పమేను పవళించి
సేదదీర రావయ్య – చప్పున రావయ్య ||రా||
నా పాటలే నీకు లాలిపాట లౌను –
వీనులవిందుగా విన సేదదీర రావయ్యా ||రా||
నా విన్నపాలే నీకు తీయని కలలౌను భక్తపాలుడవై
సేదదీర రావయ్య చప్పున రావయ్య ||రా||
సరోజాక్ష రావా – సర్వమంగళ రావా
శ్రీరామ రావా సీతాపతి రావా చప్పున రావా ||రా||

500. పట్టాభిరామునికి – పగడాలహారతి – శుభమంగళ హారతి ||ప||
కౌసల్యరామునికి కెంపుల హారతి – నిత్యమంగళహారతి ||ప||
రఘునందనునికి రత్నాల హారతి – జయమంగళ హారతి ||ర||
వైదేహి రామునకు – వైడూర్యహారతి – శుభమంగళ హారతి ||వై||
సరోజాక్షునికి సర్వాభరణ హారతి – సర్వమంగళ హారతి ||స||

501. కంటినోయమ్మ - నా రాముని కంటి ॥కం॥
నా కనులార కంటి కమలదళాక్షుని కంటి ॥నా॥
నాథుని కంటి మల్లెల ఘుమ ఘుమలో ॥కం॥
సన్నజాజులు కోయబోతి -
సీతాపతిని కంటి సన్నని నడుముకల సీతమ్మతో ॥కం।
కనకాంబరాలు కోయబోతి -
కిలకిల లాడుతూ కోమలాంగితో కంటి కోసలాధిపతిని
స్వర్గానంద మొందితి సరోజాక్షుని కంటి -
కంటి కంటి మైమరచి సర్వ మర్పించ ॥కం॥



# తప్పొప్పుల పట్టిక

| పేజి నెం. | పద్యము నెం. | పంక్తి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|---|
| 1 | 3 | 6 | ఘమ ఘమ | ఘుమ ఘుమ |
| 2 | 4 | 1 | ఊరి | ఊచి |
| 2 | 6 | 5 | పలకిరి | పలికిరి |
| 3 | 8 | 6 | చూచుతు | చూచుచు |
| 3 | 8 | 10 | సీతమ్మణి చూడామణిని | నీ ముద్దు టుంగరమును |
| 4 | 11 | 7 | పూమాల | సుమమా |
| 7 | 19 | 5 | కళ్ళద్ది | హద్దుకొని |
| 9 | 24 | 6 | కదా నమసా | కదా మనసా |
| 9 | 27 | 5 | పార్థించి | ప్రార్థించి |
| 9 | 27 | 5 | వట్టిరి | పట్టిరి |
| 11 | 30 | 4 | శతృఘ్నులు | శత్రుఘ్నులు |
| 11 | 31 | 12 | నా సీతాపతి | నా సీతాపతీ! |
| 13 | 36 | 8 | శతృఘ్నులే | శత్రుఘ్నులే |
| 13 | 36 | 9 | శ్రీరామచందునికి | శ్రీరామచంద్రునికి |
| 15 | 40 | 12 | దయామయ | దయామయా! |
| 16 | 44 | 2 | నే వేసెను | నే వేసేను |
| 17 | 47 | 8 | సరజ | సరోజ |
| 19 | 51 | 1 | గొబ్మె | గొబ్బి |
| 21 | 59 | 3 | తినిపంచ | తినిపించ |
| 24 | 68 | 4 | మందు కుటాడు | మందు కుంటాడు |
| 30 | 87 | 5 | వొంకసేపు | కొంతసేపు |
| 31 | 92 | 1 | చేచేను | చూచేను |
| 32 | 96 | 5 | ధన్యుడను | ధన్యురాల |
| 34 | 101 | 9 | బ్రోవమని | బ్రోవుమని |
| 34 | 102 | 6 | పాదమ | పాదము |
| 35 | 106 | 2 | మురళలో | మురళిలో |
| 35 | 106 | 3 | కనకాబర | కనకాంబర |
| 36 | 109 | 16 | అహో అహో | ఆహో ఆహో |
| 37 | 110 | 4 | ఘమ ఘమ | ఘుమ ఘుమ |

| పేజి నెం. | పద్యము నెం. | పంక్తి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|---|
| 41 | 123 | 3 | దశరధ [illegible] | దశరథుని కోడలా |
| 41 | 124 | 4 | కూర్చుం[illegible] | కూర్చుండబెట్టి |
| 44 | 137 | 3 | సుగంధ పూ[illegible] | సుగంధపుష్పాలు |
| 47 | 147 | 3 | కొంటెరాముడుని | కొంటెరాముడు |
| 47 | 148 | 2 | శతృఘ్నులతో | శత్రుఘ్నులతో |
| 51 | 162 | 3 | పొందచీవే | పొందవే |
| 55 | 173 | 6 | దునుమార్తిన | దునుమాడిన |
| 55 | 173 | 8 | నేకలలో | నే కలలో |
| 64 | 196 | 4 | ముఖానపసుపు | ముఖాన పసుపు |
| 64 | 196 | 5 | వడ్రాణము | వడ్డాణము |
| 64 | 196 | 8 | పుష్పాలి | పుష్పాల |
| 65 | 198 | 14 | ఖర్మ | కర్మ |
| 65 | 199 | 4 | అహల్యదేవి | అహల్యాదేవి |
| 66 | 201 | 7 | ఘమ ఘమ | ఘుమ ఘుమ |
| 66 | 201 | 12 | అలకరించి | అలంకరించి |
| 66 | 202 | 1 | రఘకుల | రఘుకుల |
| 67 | 204 | 6 | సుగంధపూల | సుగంధ పుష్పాల |
| 70 | 216 | 5 | అంలంకరించుకో | అలంకరించుకో |
| 70 | 216 | 8 | ఘమ ఘమ | ఘుమ ఘుమ |
| 78 | 242 | 2 | లావణ్యా | లావణ్య |
| 79 | 247 | 3 | కప్పుకొనవయ్యా | కప్పుకొని వయ్యారముగా |
| 86 | 269 | 3 | రూపరాజరామ్ | రూప రాజా రామ్ |
| 86 | 270 | 5 | జనకరాగపుత్రీ | జనకరాజ పుత్రీ |
| 86 | 271 | 2 | నా పారాబ్దమేమి | నా ప్రారబ్దమేమి |
| 87 | 273 | 1 | సూర్యదయమాయే | సూర్యోదయమాయే |
| 91 | 288 | 1 | లావి | లాలి |
| 105 | 340 | 2 | గోరుముద్దుల | గోరుముద్దల |
| 128 | 415 | 1 | నుడిపిన | నుడివిన |
| 143 | 465 | 6 | చంద్రవదనునని | చంద్రవదనునకు |
| 145 | 472 | 3 | చెలిలో | చెవిలో |
| 150 | 488 | 5 | ఘమ ఘమ | ఘుమ ఘుమ |